WWW.nindam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, నవంబర్ 22, 2024 | సంపుటి - 21 | సంచిక 64 | వెల - 7 | పేజీలు -12 + 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## పాక్‌లో ఉగ్రవాదుల బీభత్సం

### 40 మంది మృతి, 25 మందికి గాయాలు

**లోయర్ కుర్రం :**

పాకిస్తాన్‌లోని లోయర్ కుర్రంలో ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారు. ప్రయాణికులతో ఉన్న వాహనంపై ఉగ్రవాదుల విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 40 మంది చనిపోయారు. 25 మంది గాయపడ్డారు. ఇందులో పలువురు మహిళలతో పాటు ఓ పోలీసు అధికారి కూడా ఉన్నారు.

2లో..



## వరి, పత్తి కట్టెలతో ఎంతో ప్రయోజనం

### •పంట వ్యర్థాలు కాల్చితే భూమికి ముప్పే

- నేల పర్యావరణంపై తీవ్ర ప్రభావం
- అగ్గి వేడికి భూసారం దెబ్బతినే అవకాశం
- వ్యర్థాలను దుక్కిలో కలియ దున్నడమే మేలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**

ఆరుగాలం కష్టపడి పంటలు సాగుచేసే అన్నదాతలు కొన్ని పద్ధతులు పాటించకపోవడం పర్యావరణానికే ముప్పు తెచ్చిపెడుతున్నాయి. అవగాహన లోపం, ఆనవాయితీగా వస్తున్న పద్ధతులతో పంటలు సాగు చేస్తూ దిగుబడి ప్రయోజనాలను పొందలేక పోతున్నారు. పంటల సాగుకు అధిక రసాయనాలు, ఎరువులు వాడుతూ పెట్టుబడుల భారం మోస్తున్నారే కానీ పద్ధతులు మార్పిడిపై మాత్రం శ్రద్ధ చూపడం లేదు. పంట కాలం పూర్తయిన తర్వాత పంట అవశేషాలు, వ్యర్థాలను మరో పంట సాగు చేసే సమయానికి కాల్చివేస్తూ పర్యావరణానికి విఘాతం కల్గిస్తున్నారు. ప్రతి ఏటా వరి, పత్తి, కంది, మొక్కజొన్నలాంటి పంటను సాగు చేస్తూ వాటి వ్యర్థాలను కాల్చి వేస్తున్నారు. దీంతో నేల సారం దెబ్బతినడంతో పాటు పర్యావరణానికి హాని కల్గుతుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే ఈ విషయంలో వ్యవసాయ శాఖ సరైన రీతిలో అవగాహన కల్పిస్తే అన్నదాతకు మరింత మేలు కలుగుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

వివరాలు 4లో..

## మూసీ పునరుజ్జీవం నుంచి

# వెనక్కి తగ్గం

### ఎన్ని శక్తులు అడ్డుపడినా పూర్తి చేస్తాం

■ హైదరాబాద్‌ను ప్రపంచస్థాయికి తీసుకు వెళతాం ■ ఎక్స్ వేదికగా స్పష్టం చేసిన సిఎం రేవంత్

**మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఎన్ని శక్తులు అడ్డుపడినా పక్రియ పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి..నదులను కబళిస్తే.. మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ప్రజా ఆరోగ్యం పటిష్ఠ ఆర్థికం పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. కానీ, శాపంగా మిగిలిపోకూడదు.**

**హైదరాబాద్,నవంబర్21(నినాదం):**

మూసీ ప్రక్షాళన చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పం. ఈ తరానికే కాదు.. తరతరాలకు మేలు చేసే నిర్ణయం. ఈ నిర్ణయానికి అండగా నిలవాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఎక్స్‌లో సీఎం రేవంత్ ఓ పోస్ట్ చేశారు. కాగా.. మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి.. హైదరాబాదీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి, పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

02





#### రఘువంశీ ఏరోస్పేస్ భారీ విస్తరణతో

## 1200 కొత్త ఉద్యోగాలు

### సంస్థ కర్మాగారం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,నవంబర్21(నినాదం):**

విమాన ఇంజన్ల కీలక విడిభాగాలు, రక్షణరంగ ఉత్పత్తుల తయారీలో గణనీయ వృద్ధిని సాధించిన రఘువంశీ ఏరోస్పేస్ భారీ విస్తరణపనులకు శ్రీకారం చుట్టింది. గురువారం శంషాబాద్ ఏరోస్పేస్ పార్క్ లో ఈ సంస్థ కొత్త కర్మాగారం నిర్మాణానికి ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన చేసారు.

2

#### వచ్చే నెల తొలివారంలో టీజీపీఎస్సీ గ్రూప్ 2

## హాల్ టికెట్లు విడుదల

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇప్పటికే టీజీపీఎస్సీ విడుదల చేసిన సంగతి తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 15, 16 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు జరగనున్నాయి.

2లో..

## పంచాయతీ సర్పంచ్‌లకు గుడ్ న్యూస్ !

### పెండింగ్ బిల్లుల చెల్లింపునకు ప్రభుత్వం సుముఖం!

**హైదరాబాద్, నినాదం:**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీ సర్పంచ్ లకు గుడ్ న్యూస్ చెప్పనున్నారు. త్వరలోనే పంచాయతీలకు చెల్లించాల్సిన పెండిరగ్ బిల్లులను క్లియర్ చేయాలని నిర్ణయించారు. ఇప్పటి వరకూ పంచాయతీలకు సంబంధించి 750 కోట్ల రూపాయల బిల్లులను ప్రభుత్వం క్లియర్ చేసింది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం బకాయి పెట్టిన 1,200 కోట్లకు పైగా పంచాయతీ బిల్లులు పెండిరగ్ లో ఉన్నాయి. ఇటీవల కాలంలో బిల్లులు చెల్లించాలంటూ సర్పంచ్ లు ఆందోళనకు దిగిన సంగతి తెలిసిందే. పలు చోట్ల ధర్నాలు చేసిన నేపథ్యంలో రేవంత్ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. పంచాయతీలకు పెండింగ్ లో ఉన్న బిల్లులను దశల వారీగా క్లియర్ చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమయింది. నిధులతో జరిగిన పనులపై ఆరా తీసే పనిలో సరకార్ పడింది.

▸▸తరువాయి2లో



## మరో వివాదంలో అదానీ గ్రూపు

- •లంచం ఇవ్వచూపారని అమెరికాలో కేసు
- •ఆరోపణలను తోసిపుచ్చిన అదానీ గ్రూపు
- •భారీగా పడిపోయిన అదానీ గ్రూప్ షేర్లు

**న్యూయార్క్:**

అదానీ గ్రూపు మరో వివాదంలో ఇరుక్కుంది. అదికూడా లంచం కేసు కావడం విశేషం. భారత బిలియనీర్, అదానీ గ్రూప్ సంస్థ ఛైర్మన్ గౌతమ్ అదానీపై లంచం కేసు నమోద య్యింది. ఈ మేరకు అమెరికాలో అభియోగాలు నమోద య్యాయి. ఈ కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడమే గాక.. దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి వారి నుంచి నిధుల సేకరణకు పాల్పడినట్లు న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. దీంతో గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

4

#### అదానీని తక్షణమే

## అరెస్ట్ చేయాలి

### సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలి

### ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్



**న్యూఢిల్లీ, నినాదం:**

లంచం ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైన అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలన్నారు. ఈ మేరకు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు.

#### ఆడబిడ్డకో న్యాయం..

## అదానీకో న్యాయమా

### మోడీని విమర్శిస్తూ...ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్

**హైదరాబాద్, నినాదం:**



అదానీ వ్యవహారంపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్ చేశారు. బీజేపీ, ప్రధాని మోదీపై కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. జైలు నుంచి విడుదల అయ్యాక తొలిసారి కవిత రాజకీయ వ్యాఖ్యలు చేశారు. ఎన్నిసార్లు ఎన్ని ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా..? అని కవిత ప్రశ్నించారు.అఖండ భారతంలో అదానికో న్యాయం.. ఆడబిడ్డకో న్యాయమా అని ప్రశ్నించారు. ఆధారాలు లేకున్నా ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేయడం ఈజీ. ఆధారాలు ఉన్నా అదానీని అరెస్ట్ చేయడం మాత్రం కష్టమా అని కవిత ప్రధానిని ప్రశ్నించారు. ఎన్నిసార్లు ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా అని సూటిగా ప్రశ్నించారు కవిత.

## నాగార్జునపై కేసు

### కౌంటర్ దాఖలుచేసిన మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, నినాదం:** సినీనటుడు నాగార్జున వేసిన పరువు నష్టం దావాపై నాంపల్లి కోర్టులో వాదనలు జరిగాయి. మంత్రి కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలపై నాగార్జున దావా వేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన కౌంటర్‌ను కొండా సురేఖ తరఫు న్యాయవాది గురుప్రీత్ సింగ్ దాఖలు చేశారు.

▸▸తరువాయి2లో

## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..

### స్వాగతం పలికిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు

**హైదరాబాద్, నినాదం:**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్ కు చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి బేగంపేట విమానాశ్రయానికి వస్తున్న సందర్భంగా ముందుగానే.. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి సీతక్క పలువురు విమానాశ్రయానికి చేరుకున్నారు.

2లో..



## మూడో ఆర్థిక వ్యవస్థగా ఎదిగేలా ముందుకెళ్తున్నం

### ఆకాంక్షాత్మక జిల్లాల అభివృద్ధే కేంద్ర సంకల్పం

### ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యం

### కేంద్ర మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిముబెన్ జయంతి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో(నినాదం):**

భారతదేశ ఆర్థిక వ్యవస్థ నేడు ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని, దేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి ముందుకు వెళ్తున్నామని, ప్రతి అభివృద్ధి ప్రయోజనాలను ప్రతి భారతీయుడు పొందేలా చూస్తున్నారని కేంద్ర వినియోగదారులు, ఆహారం, ప్రజా పంపిణీ. మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిముబెన్ జయంతి బాయ్ బంబానియా తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి ములుగు జిల్లాల్లో పర్యటించారు. గణపురం మండలం, చెల్పూర్ గ్రామంలో మిల్లెట్ యూనిట్ పరిశ్రమను ఆమె పరిశీలించారు.

3లో..

## డిసెంబర్ 9 నుంచి శాసనసభ సమావేశాలు

### పలు బిల్లుల ఆమోదం కోసం ప్రభుత్వం కసరత్తు



**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. డిసెంబర్ 9వ తేదీ నుంచి శాసన సభ సమావేశాలు ప్రారంభం కానున్నాయని ప్రభుత్వం వెల్లడిరచింది సమావేశాల్లో పలు కీలక చట్టాల ఆమోదానికి రేవంత్ సర్కారు సన్నద్ధం చేస్తోంది. ఆర్ఓఆర్ చట్టాన్ని ఆమోదించాలని చూస్తోంది. రైతు, కులగణన సర్వేపై కూడా సమావేశాల్లో చర్చించే అవకాశం కనిపిస్తోంది. అసెంబ్లీ సమావేశాలతో పాటు మంత్రివర్గ విస్తరణ మీద కూడా ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని తెలుస్తోంది. డిసెంబర్ 7వ తేదీతో రేవంత్ సర్కార్ ఏడాది కాలం పూర్తి చేసుకోనుంది. దీంతో మంత్రివర్గ విస్తరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిసింది.

▸▸తరువాయి2లో

## 25న బిఆర్ఎస్ గిరిజన రైతు ధర్నా

### అనుమతించిన రాష్ట్ర హైకోర్టు

**హైదరాబాద్, నినాదం:**

మానుకోటలో నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ గిరిజన రైతు ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 25వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ధర్నా చేసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మంది రైతులతో ధర్నాకు అనుమతి లభించింది. అయితే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన రైతు ధర్నా వాస్తవానికి గురువారం చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. కానీ పోలీసులు అనుమతించలేదు. దీంతో గిరిజన రైతు ధర్నాకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది.

2లో..

## నటుడు నాగార్జునపై వ్యాఖ్యల కేసు

నాగార్జున తరఫు న్యాయవాది అశోక్ రెడ్డి వాదనలు వినిపించారు. ఇప్పటికే నాగార్జున, ఆయన కుటుంబ సభ్యుల వాంగ్మూలాన్ని కోర్టు నమోదు చేసింది. వాదనల సందర్భంగా నాగార్జున తరఫు న్యాయవాది అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. నాగార్జునపై కొండా సురేఖ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్నారు. ఆ తర్వాత 'ఎక్స్'లో క్షమాపణ కోరుతూ పోస్ట్ పెట్టారన్నారు. ఎక్స్‌లో మంత్రి కొండా సురేఖ పెట్టిన పోస్టును ఆయన కోర్టు ముందు చదివి వినిపించారు. బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని అశోక్‌రెడ్డి అన్నారు. కచ్చితంగా కొండా సురేఖ క్రిమినల్ చర్యలకు అర్హురాలు అని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల వల్ల నాగార్జున కుటుంబం మానసికంగా ఎంతో కుంగిపోయిందని చెప్పారు. తాజాగా ఈ పిటిషన్ కి మంత్రి కొండా సురేఖ కౌంటర్ వేసింది. కౌంటర్ ఇస్తూ కొండా మంత్రి సురేఖ నాంపల్లి స్పెషల్ కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. దీంతో ఈరోజు కోర్టు ఆమె లాయర్ గురుమిత్ సింగ్ వాదనలు విననున్నారు. ఈ వ్యాజ్యంపై కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తిగా మారింది. గాంధీ జయంతి సందర్భంగా బాపు ఘాట్‌లో నివాళులు అర్పించి కొండా సురేఖ మీడియాతో కేటీఆర్ గురించి ప్రస్తావిస్తూ.. 'ఎన్ కన్వెన్షన్ హాల్ కూల్చకుండా ఉండాలంటే సమంత నా దగ్గరకు రావాలని కేటీఆర్ కండిషన్ పెట్టాడు. నాగార్జున, నాగ చైతన్య మాట్లాడి సమంతను కేటీఆర్ దగ్గరికి వెళ్లాలని ఒత్తిడి చేశారు. కేటీఆర్ దగ్గరికి వెళ్ళడానికి సమంత ఒప్పుకోలేదు. కేటీఆర్ దగ్గరకి వెళ్ళకపోతే మా ఇంట్లో ఉంటే ఉండు.. లేకపోతే వెళ్ళిపో అన్నారు. అది భరించలేకనే సమంత విడాకులు తీసుకుంది' అంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

## పాక్‌లో ఉగ్రవాదుల బీభత్సం..

పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు బీభత్సం సృష్టించారు. లోయర్ కుర్రంలో ప్రయాణికుల వెళ్తున్న వాహనంపై ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారు. విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 40 మంది చనిపోయారు. 25 మందికి పైగా గాయపడ్డారు. ఇందులో పలువురు మహిళలతో పాటు ఓ పోలీసు అధికారి కూడా ఉన్నారు. వాహనం పరాచినార్ నుంచి పెషావర్‌కు వెళ్తున్నట్లు సమాచారం. ఉచాట్ ప్రాంతంలో ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారు. క్షతగాత్రుల్లో 8 మంది మండోరి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ దాడికి సంబంధించి పాక్ మంత్రి మొహ్సిన్ నఖ్వీ ఓ ప్రకటన చేశారు. ఈ దాడి చాలా బాధాకరమని అన్నారు. ఉగ్రదాడిలో ప్రాణ, ఆస్తి నష్టం జరగడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు పిరికిపంద చర్యకు పాల్పడ్డారు. ఈ దాడికి పాల్పడిన వారిని ప్రభుత్వం విడిచిపెట్టదని అన్నారు.దిగువ కుర్రం ఉగ్రదాడిపై ప్రత్యక్ష సాక్షులు కొందరు మాట్లాడుతూ ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారని.. విచక్షణారహితంగా కాల్పులు జరిపారని.. హృదయ విదారక సంఘటన గురించి చెప్పారు. హత్తుగా దాడి చేయడంతో వాహనంలోని వ్యక్తులకు అసలు ఏమి జరుగుతుందో తెలుసుకునే అవకాశం కూడా లేకపోయింది.. ఏమీ అర్థం చేసుకోక ముందే.. మృత్యు ఘోష అప్పటికే మొదలైంది.. మృతదేహాల కుప్పలుగా పడడం మొదలైందని చెప్పారు.వాహనంలో ఎక్కువ మంది షియా ముస్లింలు ఉన్నట్లు సమాచారం. ఈ దాడి జరిగిన కుర్రం జిల్లాలో ఇటీవలి కాలంలో మెజారిటీ సున్నీ, మైనారిటీ షియా ముస్లింల మధ్య అనేక ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో పదుల సంఖ్యలో ప్రజలు చనిపోయారు. ఖైబర్ పఖ్తుంఖ్వా రాజధాని పెషావర్‌కు అనేక వాహనాలు ప్రయాణికులను ఎక్కించుకుని వెళ్తున్నాయని ఓ పోలీసు అధికారి తెలిపారు. ఈ సమయంలోనే ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు.

## మూసీ పునరుజ్జీవం నుంచి వెనక్కి తగ్గం

బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యం వల్ల ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అణుబాంబుతో కలిగే ప్రమాదం కంటే ఎక్కువ దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరంగా ఉండాల్సిన మూసీ.. శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పునరుజ్జీవంతోనే వారికి ఆ సమస్య నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గంగా, సబర్మతి నదులను రూ.40 వేల కోట్లతో సుందరీకరణ చేసుకుంటే, తాను తెలంగాణ ముఖ్యమంత్రిగా మూసీ పునరుజ్జీవం చేయొద్దా? అని ప్రశ్నించారు. ప్రధాని చేసిన పనిని మెచ్చుకుంటూ.. మూసీ ప్రక్షాళనపై నకిలీ బీజేపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కమీషన్ల కోసమే మూసీ ప్రాజెక్టు చేపట్టానని బీఆర్ఎస్ అంటోందని, ఈ మూసీ ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగ అని భావోద్వేగానికి లోనయ్యారు. 'రూ.1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన చేపట్టి.. రూ.25 వేల కోట్లు దోచుకునే ప్రయత్నం చేస్తున్నామంటున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.




## రఘువంశీ ఏరోస్పేస్ భారీ విస్తరణతో 1200 కొత్త ఉద్యోగాలు

రూ.300 కోట్ల వ్యయంతో 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మితమయ్యే ఈ పరిశ్రమ రానున్న మూడేళ్లలో 1200 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తుందని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వెల్లడించారు. రఘువంశీ ఏరోస్పేస్ చేతిలో ఉన్న రూ.2 వేల కోట్ల ఆర్డర్లకు సంబంధించిన పరికరాలు ఈ నూతన సదుపాయంలో ఉత్పత్తి అవుతాయని ఆయన తెలిపారు. ఎయిర్ బస్ ఏ320, బోయింగ్ 737 మ్యాక్స్ విమానాల ఇంజన్లకు, జిఇ ఏరోస్పేస్, రోల్స్ రాయిస్, ప్రాట్ అండ్ విట్నీ, సఫ్రన్, హనీవెల్ విమాన ఇంజన్లను తయారు చేసే సంస్థలకు రఘువంశీ కీలకమైన విడిభాగాలను సరఫరా చేస్తుందని శ్రీధర్ బాబు వెల్లడించారు. 2002లో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమగా ప్రారంభమైన రఘువంశీ ప్రస్థానం ప్రపంచ ప్రఖ్యాత విమాన తయారీ సంస్థలకు ఫ్యూయల్ పంపులు, ల్యాండింగ్ గేర్ల లాంటి ముఖ్య పరికరాలను ఉత్పత్తి చేసే స్థాయికి చేరి ఏరోస్పేస్ రంగంలో రాష్ట్ర ప్రతిష్టను ఇనుమడింప చేసిందని శ్రీధర్ బాబు ప్రసంసించారు. డిఆర్ డిఓ, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ , భారత్ డైనమిక్స్ లిమిటెడ్ లాంటి ప్రభుత్వరంగ సంస్థలకు పరికరాలు, విడిభాగాలను అందజేస్తోందని ఆయన వివరించారు. ముడి చమురు, సహజ వాయువును వెలికితీసే పరిశ్రమలకు, ఆరోగ్య రంగంలో వినియోగించే పరికరాలను తయారు చేస్తోందని వెల్లడించారు. హైదరాబాద్ ఏరోస్పేస్ ఎస్ ఇ జెడ్ లో టాటా, భారత్ ఫోర్జ్, ఆదానీ లాంటి ప్రఖ్యాత కంపెనీలు కూడీ వైమానిక, రక్షణ, అంతరిక్ష వాహనాల ఉత్పత్తులను తయారు చేస్తున్నాయని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ ఏరోస్పేస్ సంస్థలకు రకరకాల విడిభాగాలను అందించే 1500 సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఎంఎస్ ఎమ్ఇ పాలసీ ప్రకారం ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లో ఏర్పాటు చేసే పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తామని శ్రీధర్ బాబు వెల్లడించారు. కార్యక్రమంలో రఘువంశీ ఏరోస్పేస్ డైరెక్టర్ వంశీ వికాస్, డిఆర్ డిఓ క్షిపణి, వ్యూహాత్మక వ్యవస్థల డైరెక్టర్ రాజబాబు, సిఐఐ ఛైర్మన్ డా.సాయి ప్రసాద్, టిజిఐఐసి ఎండీ డా. ఇ. విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర ఏరోస్పేస్, డిఫెన్స్ విభాగం డైరెక్టర్ పిఏ ప్రవీణ్, టిజిఐఐసి సిఒఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ సర్పంచ్‌లకు గుడ్ న్యూస్ !

ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. పెండిరగ్ లో ఉన్న బిల్లుల వివరాలను ఇవ్వాలని కోరింది. పంచాయతీల వారీగా పనులు ఎప్పుడు ప్రారంభమయ్యాయి? ఎప్పుడు పూర్తయ్యాయి? వంటి వివరాలను అందించాలని పంచాయతీరాజ్ శాఖ కలెక్టర్లను కోరింది. అయితే ఇప్పటి వరకూ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల్లో చేపట్టిన పనుల్లో 588 కోట్ల బిల్లులు పెండిరగ్ లో ఉన్నాయని ప్రాథమికంగా తేలింది. పంచాయతీ బిల్లులు చెల్లించకపోవడంతో సర్పంచ్ లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలు కూడా దగ్గరపడుతుండటంతో రేవంత్ ప్రభుత్వం ఈ బిల్లులను క్లియర్ చేయాలని నిర్ణయించింది. కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్ లకు అనుకూలంగా ఉంటుందన్న సంకేతాలను బలంగా పంపేందుకు ఈ బిల్లులను క్లియర్ చేయాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. అదే జరిగితే సర్పంచ్ లు అందరూ హ్యాపీగా ఉంటారని అభిప్రాయం వ్యక్తం అయింది. ఈ నిధుల విడుదలతో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఉపయోగపడుతుందని భావిస్తుంది.

# అదానీతో అనుబంధం దేశానికే అవమానం



**అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు**

**భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడు**

**అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం**

**తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులు**

**అందులో మీ భడే భాయ్ వాటాఎంత ?**

**మీ అదానీ భాయ్ వాటా ఎంత?**

**మీ హైకమాండ్ వాటా ఎంత?.. రేవంత్ రెడ్డి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు**

**హైదరాబాద్, నినాదం:**

అదానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు.దానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆసక్తికర ట్వీట్ చేశారు. అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు.. భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడని విమర్శించారు. అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం, అరిష్టమన్నారు. రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఎంత ఇవ్వజూపిండో, మూసీలో అదానీ వాటా ఎంతో అంటూ ప్రశ్నించారు. ఇలాంటి మోసగాడికి.. దగాకోరుకా.. తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు ఎలా ఇచ్చారంటూ మండిపడ్డారు. తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలని.. అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలు అన్నీ బయట పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులలో మీ భడే భాయ్ వాటాఎంత ? మీ అదానీ భాయ్ వాటా ఎంత? మీ హైకమాండ్ వాటా ఎంత? అంటూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా నిలదీశారు.గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్‌తో పాటు మరో ఏడుగురిపై అభియోగాలు నమోదయ్యాయి. అదానీ, అనుబంధ సంస్థలు 20 సంవత్సరాల్లో రెండు బిలియన్ డాలర్ల లాభం పొం సోలార్ పవర్ ప్లాంట్ ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు 265 మిలియన్ డాలర్ల లంచాలు ఇవ్వ జూపినట్లుగా ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అమెరికాతో పాటు ఇంటర్‌నేషనల్ ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధులను సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించారని అభియోగాలు మోపారు.అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా కంపెనీ మూడు బిలియన్ డాలర్లకుపైగా రుణాలు, బాండ్లను సేకరించినట్లుగా న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ మరో సివిల్ కేసు నమోదు చేసింది. యూఎస్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించి అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా ఇన్వెస్టర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకుపైగా సేకరించినట్లుగా ఆరోపించింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపి జరిమానాతో పాటు కంపెనీపై ఆంక్షలు విధించాలని రెగ్యులేటర్ కోరింది. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించలేని రేవంత్.. మహిళలను కోటీశ్వరులను చేస్తాడట అంటూ మండిపడ్డారు. రోజుకో గురుకుల పాఠశాలలో ఆహారం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నడూ లేనిది గురుకుల పాఠశాల్లో ఇప్పటి వరకు 40 మందికి పైగా విద్యార్థులు మరణించారని చెప్పారు. పిల్లలు పిట్టల్లా రాలుతుంటే దిద్దుబాటు చర్యలు తీసుకోకుండా వేదికల మీదికెక్కి పిట్టలదొర మాటలు చెబుతున్నాడని విమర్శించారు. తల్లికి బువ్వ పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయించాడట అని ఎద్దేవా చేశారు. దవాఖానల్లో విద్యార్థులు, చెరసాలలో రైతన్నలు, ఆందోళనలో నిరుద్యోగులు.. జాగో తెలంగాణ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

**ఇది మీ ప్రభుత్వం..**

**గత ప్రభుత్వానిది ఎప్పుడూ గడీల పాలన**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్ :

ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందుకోసమే ముఖాముఖీ కార్యక్రమం కి వచ్చామని తెలిపారు. ప్రజావాణితో పాటు.. పార్టీ భావజాలం నమ్మి.. ఓటేసిన ప్రజల అభిప్రాయాలను, ఇబ్బందులను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం ఎప్పుడూ గడీల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని అన్నారు. విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తోందని చెప్పారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు 40 శాతం పెంచి అందిస్తున్నామని వెల్లడిరచారు. అనేక పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం రాగానే %ుG్రూజ% ప్రక్షాళన చేసి 50వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు సరిగ్గా నిర్వహించాలేక గాలికి వదిలేశారని విమర్శించారు. %దీR్రూ% కుటిల ప్రయత్నాలను తట్టుకొని ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ.. ఆ వడ్డీని ప్రభుత్వం కట్టనుందని చెప్పారు. మహిళా సంఘాలతో వెయ్యి



మెగా ఓల్ట్ ల విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని స్పష్టం చేశారు. 60 %I్I% లను అడ్వాన్స్డ్ టెక్నాలజీ తో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని చెప్పారు. ఇది పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని, కుల గణన చారిత్రాత్మక విజయమని అన్నారు. దేశానికి తెలంగాణ మోడల్ గా కుల గణన నడుస్తుందని తెలిపారు. కుల గణనను అడ్డుకోవాలని దోపిడీ దారులు ప్రయత్నం చేస్తున్నారని, వనరులు ప్రజలకు సమానం చేస్తామని హామీ ఇచ్చారు.

## మాజీ ఎమ్మెల్యేతో నాకు ప్రాణహాని..

**బీఆర్ఎస్ నేతపై ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఆరోపణ**

హైదరాబాద్ :

తమ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, తమ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యేతో ప్రాణహాని ఉందంటూ.. ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాంతో.. మాజీ ఎమ్మెల్యే పై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వరంగల్ జిల్లా మానుకోటలోని సుబేదారి పోలీస్ స్టేషన్ లో మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పై భూ ఆక్రమణ కేసు నమోద కావడం.. జిల్లాలో సంచలనంగా మారింది. అధికారాన్ని అడ్డంపెట్టుకుని నాయకులు చేసిన దందాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇప్పటికే.. తెలంగాణ వ్యాప్తంగా అనేక నగరాలు, పట్టణాల్లో గత ప్రభుత్వంలో పలుకుబడి ఉన్న నాయకుల అక్రమాలు, కబ్జాలు వెలుగు చూస్తున్నాయి. ఆ కోవలోనే మానుకోట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే శంకర నాయక్ పై భూ ఆక్రమ కేసు నమోదైంది. కష్టపడి సంపాదించుకున్న ఆస్తుల్ని శంకర్ నాయక్ బలవంతంగా లాక్కోవాలని చూస్తున్నాడంటూ ఓ బాధితుడు పోలీసులకు విన్నవించుకోగా, అతనితో తన కుటుంబానికి ప్రాణహాని ఉందని భయపడిపోతున్నాడు. పైడిపల్లిలోని ప్రశాంతి నగర్ కు చెందిన ప్రభుత్వం ఉపాధ్యాయురాలు రుద్రోజు పద్మావతి అనే మహిళకు న్యూ శాయంపేటలోని, దుర్గాదేవీ కాలనీలో 497 గజాల స్థలం ఉంది. ఈ స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించుకున్నారు. ఆ స్థలంలోనే కంటైనర్ ను ఏర్పాటు చేసుకుని అందులో కొన్ని సామాన్లు సైతం ఉంచుకున్నారు. ఆ స్థలంపై కన్నేసిన మాజీ ఎమ్మెల్యే.. అక్కడికి తన మనుషుల్ని పంపించి.. స్థలాన్ని కబ్జా చేశాడు. తన స్థలం చుట్టూ ప్రహరీ గోడను కూల్చి మరీ వేరే వాళ్లు ప్రవేశించడంతో.. అదేమని అడిగిన పద్మావతిపై తన అనుచరులతో దాడి చేశాడని.. బాధితురాలు పోలీసుల వద్ద వాపోయింది. తనకు పెళ్లి కానుకగా తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తిని.. ఇలా ఓ మాజీ ఎమ్మెల్యే కబ్జా చేయడంతో ఆ కుటుంబం లబోదిబోమంటోంది. ఈ స్థలాన్ని ఎలాగైనా తమనుంచి లాక్కోవాలని చూస్తున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గతేడాది సైతం తన మనుషుల్ని పంపించి.. తమపై దౌర్జన్యం చేయించాడని బాధితురాలు చెబుతోంది. అప్పట్లో సైతం స్థానిక పోలీస్ స్టేషన్ లో క్రైమ్.నంబర్ 789/2023 న కేసు నమోదైందని, అయినా.. ఇప్పుడు మళ్లీ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని విలపిస్తున్నారు.శంకర్ నాయక్, అతని అనుచరుల నుంచి తమకు ప్రాణహాని ఉందని భయపడుతున్న బాధితురాలు పద్మావతి.. ప్రభుత్వం స్పందించి తన భూమిని తనకు ఇప్పించాలని ప్రాధేయపడుతోంది. ఈ మేరకు సుబేదారి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వగా%్రా% కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.గతంలోనూ ఈ బీఆర్ఎస్ నేతపై అనేక ఆరోపణలున్నాయి. ఓసారి బహిరంగ వేదికపై నుంచి జర్నలిస్టులకు వార్నింగ్ ఇచ్చిన శంకర్ నాయక్.. ఇష్టంవచ్చినట్లు వార్తలు రాస్తే ఊరుకునేది లేదని వ్యాఖ్యానించారు. తన గురించి ఏం రాయాలన్నా తనను అడిగి రాయాలని హుకుం జారీ చేశారు.

## వచ్చే నెల తొలివారంలో టీజీపీఎస్సీ గ్రూప్ 2 హాల్ టికెట్లు విడుదల

ఆయా రోజుల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ 1, 3 పరీక్షలు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పేపర్ 2, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. ఇక గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను డిసెంబర్ 9 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని టీజీపీఎస్సీ తెలిపింది. ఈ మేరకు తాజాగా ప్రకటన జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 783 గ్రూప్ 2 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ ఉద్యోగాలకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే.మొత్తం 18 విభాగాల్లో 783 పోస్టులను టీజీపీఎస్సీ భర్తీకి గత ఏడాది గ్రూప్ 2 ఉద్యోగ ప్రకటన జారీచేసిన సంగతి తెలిసిందే. 2023 జనవరి 18 నుంచి ఫిబ్రవరి 16 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు కూడా స్వీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5,51,943 మంది అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే మూడు సార్లు వివిధ కారణాలతో గ్రూప్ 2 పరీక్ష వాయిదా పడిరది. మరోవైపు గ్రూప్ 2 పోస్టుల సంఖ్య పెంచాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఇప్పటి వరకు స్పదించని రేవంత్ సర్కార్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసుకుంటుంది. గత డీఎస్సీలో కూడా ప్రభుత్వం ఇలాంటి వైఖరే అనుసరించింది. డీఎస్సీ పరీక్షలను నెల రోజుల పాటు వాయిదా వేయాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు నిరసనలు చేపట్టినా.. కనీసం పట్టించుకోకుండా మొండి వైఖరితో పరీక్షలు నిర్వహించింది. కనీసం గ్రూప్ 2 పోస్టుల పెంపు విషయంలో అయినా సర్కార్ కరుణిస్తుందేమోనని నిరుద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్నారు. కానీ ప్రభుత్వ తీరు ఇందుకు భిన్నంగా ఉండటం గమనార్హం. ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే..

## డిసెంబర్ 9వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు

అయితే మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని వినిపిస్తోంది. కానీ ఆలోపే మంత్రివర్గాన్ని విస్తరించేందుకు కసరత్తు జరుగుతోందని కూడా సమాచారం అందుతోంది. మరోవైపు పంచాయతీ ఎన్నికలపై కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. త్వరలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. పంచాయతీ ఎన్నికలకు ముందే ఆసరా పెన్షన్, రైతు భరోసా పథకం కింద ఇచ్చే మొత్తాన్ని పెంచేందుకు రేవంత్ సర్కారు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఎలక్షన్స్‌కు ముందు పెన్షన్, రైతు భరోసాను పెంచితే ప్రభుత్వానికి మంచి పేరుతో పాటు పార్టీకి మైలేజీ వస్తుందని భావిస్తున్నారట. అసెంబ్లీ సమావేశాలు, పంచాయతీ ఎన్నికల మీద ఫోకస్ పెట్టిన సీఎం రేవంత్.. అందుకు అనుగుణంగా కులగణను చేపట్టారు. మరోవైపు కొండపోచమ్మ సాగర్ దగ్గరలోని మాజీ మంత్రి హరీష్ రావు ఫామ్‌హౌస్‌పై విచారణ జరిపించాలని నిర్ణయించారు. గత పదేళ్లలో కెసిఆర్ ప్రభుత్వం చేసిన అవినీతికి సంబంధించి అసెంబ్లీలో వాడీవేడీ చర్చకు ప్రభుత్వం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

## 25న బిఆర్ఎస్ గిరిజన రైతు ధర్నా

ధర్నాకు అనుమతి ఇవ్వకపోగా.. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో అన్ని వీధుల్లో జిల్లా ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ ఆధ్వర్యంలో పోలీసుల బలగాలు కవాతు నిర్వహించాయి. ప్రజా పాలనలో కనీసం ధర్నా చేయడానికి కూడా అనుమతించని ప్రభుత్వ తీరుపై బిఆర్ఎస్ భగ్గుమన్నది. ఇలాంటి ధోరణులు ప్రజాస్వామ్యానికి మంచివి కాదని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో ధర్నా కోసం హైకోర్టును బిఆర్ఎస్ ఆశ్రయించింది.

## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి రాగానే.. గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి పుష్పగుచ్ఛాన్ని అందించి, పలువురు అధికారులు కూడా స్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే కోటి దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రపతి కాన్వాయ్ బయలుదేరి వెళ్ళింది. రాష్ట్రపతి కాన్వాయ్ ప్రయాణించే మార్గాల్లో, పోలీసులు అడుగడుగునా నిఘా ఉంచారు. రెండు రోజుల పాటు రాష్ట్రపతి పర్యటన సాగుతున్న సందర్భంగా, హైదరాబాద్ పోలీసులు పలు ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.శుక్రవారం మాదాపూర్ శిల్పకళా వేదికగా నిర్వహించే లోక్ మంతన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో సుమారు 120 దేశాలకు చెందిన 1500 మంది ప్రతినిధులు పాల్గొంటారని సమాచారం. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్యటన సందర్భంగా పోలీసులు హైదరాబాద్ లో భారీ బందోబస్తు చేపట్టారు.

## అప్పుల బాధతో కుటుంబం ఆత్మహత్య

**ఉరేసుకుని భార్యాభర్తలు మృతి**

అనంతపురం :

అప్పుల బాధలు ఓ కుటుంబాన్ని బలి తీసుకున్నాయి. అప్పుల బాధ భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. అనంతపురం జిల్లా నార్పల మండల కేంద్రంలో దారుణం చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం... కృష్ణ కిషోర్ (45), భార్య శిరీష (35) తమ ఐదు నెలల చిన్నారితో కలిసి పోలీస్‌స్టేషన్ సమీపంలోని సంతబజారులో నివాసం ఉంటున్నారు. ఐదు రోజుల నుంచి వారెవరూ బయటకు రాలేదు. ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండటంతో అనుమానం వచ్చిన కొందరు పక్క ఇంటి మిªదదెపై నుంచి ఇంట్లోకి చూశారు. తీవ్రమైన దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకొని తలుపులు బద్దలుకొట్టి చూడగా.. భార్యాభర్తలిద్దరూ ఉరివేసుకొని ఉన్నారు. ఉయ్యాలలో చిన్నారి విగతజీవిగా పడి ఉన్నాడు. ఆర్థిక సమస్యల వల్లే ఉత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు భావిస్తున్నారు. కిషోర్ మెడికల్ స్టోర్ నిర్వహించేవాడని ఈ క్రమంలో అప్పులు ఎక్కువయ్యాని అంటున్నారు. ఆత్మహత్య చేసుకొని నాలుగైదు రోజులు కావడంతో మృతదేహాలు కుళ్లిపోయే దశకు చేరుకున్నాయి. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎగ్జిట్ పోల్స్ ఫలితాల పట్ల ప్రజల్లో

# పెరుగుతోన్న అనాసక్తత

సంపాదకీయం

దేశంలోనే కాదు ఎక్కడ ఎన్నికలు జరిగినా సర్వే సంస్థల ద్వారా ప్రజాభిప్రాయంపై ముందే ఒక అంచనా వస్తుంది. అయితే గత కొన్నేళ్లుగా ఈ సర్వే అంచనాలు తలకిందులవుతున్నాయి. వాటిలో ఖచ్చతత్వం లోపించింది. దాంతో ప్రజలు సర్వే ఫలితాల పట్ల ఆసక్తిని కోల్పోతున్నారు. ఇటీవల ముగిసిన అమెరికా అధ్యక్ష ఎన్నికలతో పాటు .. మన దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలు.. ఇటీవలి హర్యానా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు అందుకు తాజా ఉదాహరణలు. అమెరికా అధ్యక్ష ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్, డెమాక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హ్యారిస్ మధ్య హోరా హోరీ తప్పదని దాదపు అన్ని సర్వేలు చెప్పాయి. కానీ ఫలితం అందుకు భిన్నంగా వచ్చిం ది. ట్రంప్ బంపర్ మెజార్టీతో గెలిచారు. అలాగే, ఈ ఏడాది జరిగిన మన దేశ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ గెలుపు నల్లేరు మీద నడక అన్నారు. గత రెండు ఎన్నికల్లో కంటే ఈ సారి ఇంకా ఎక్కువ సీట్లు వస్తాయని దాదాపు అన్ని సర్వేలు, ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. చివరకు ఏమి జరిగిందో తెలుసు. ఏపీ ఎన్నికల్లో కూడా అన్ని అంచనాలు తప్పి టీడీపీ దాని మిత్రపక్షాలు కనివిని ఎరుగని గెలుపును సొంతం చేసుకున్నాయి. అలాగే అత్యంత తాజాగా హర్యానా అసెంబ్లీ ఎన్నికలలో కాం గ్రెస్ విజయం తథ్యమని దాదాపు అన్ని సర్వే సంస్థలు ముక్తకంఠంతో ఘోషించాయి. చివరకు ఏమి జరిగింది? బీజేపీ అఖండ విజయం సాధించింది. సాధారణ సర్వేలు లెక్కతప్పితే అనుకోవచ్చు ..కానీ ఎన్నికలు ముగిసిన వెంటనే జరిపే ఎగ్జిట్ పోల్స్ లెక్కలు కూడా ఘోరంగా తప్పుతున్నాయి. అందువల్ల ప్రజలు మునపటిలా ఇప్పుడు ఎగ్జిట్ పోల్ ఫలితాల పట్ల ఆసక్తి ప్రదర్శించటం లేదు. తాజగా వెల్లడైన మహారాష్ట్ర, రa◌ార్ఖండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ పట్లను ఎవరూ పెద్దగా పట్టించుకోవట్లేదు. ఇటు రాజకీయ నేతలు, అటు ప్రజల్లో కూడా దీనిపై పెద్ద చర్చ లేదు. చర్చలు కేవలం మీడియా సంస్థలకే పరిమితమయ్యాయి. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ ఎగ్జిట్ పోల్స్ పై టీవీ డిబేట్లకు దూరంగా ఉంది. కాగా, మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశముందని ఎక్కువ సర్వేలు అంచనా వేశాయి. 288 స్థానాలు కలిగిన మహారాష్ట్ర అసెంబ్లీలో కనీస మెజార్టీ సాధించాలంటే 145 సీట్లు గెలవాలి. బీజేపీ నేతృత్వంలోని కూటమి 150 నుంచి 170 స్థానాలు గెలుచుకునే అవకాశముందని మాట్రిజ్ సర్వే అంచనా వేసింది. కాంగ్రెస్ కూటమి 110 నుంచి130 స్థానాలు సాధించవచ్చని అంచనా వేసింది. ఇతరులు 8 ` 10 సీట్లు గెలుచుకోవచ్చని తెలిపింది. పీపుల్స్ పల్స్ అంచనా ప్రకారం, మహాయుతి 182 స్థానాల్లోనూ, మహా వికాస్ అఘాడీ 97 స్థానాల్లోనూ గెలిచే అవకాశముంది. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి 152 ` 160 స్థానాలను సాధించే అవకాశముందని, కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ 130 ` 138 స్థానాల్లో గెలిచే అవకాశముందని చాణక్య స్ట్రాటజీస్ అంచనా వేసింది. మహాయుతి 137` 157 సీట్లు, మహా వికాస్ అఘాడీ 126`146 స్థానాలు గెలుచుకునే అవకాశముందని పీ? మార్క్ సర్వే పేర్కొంది. లోక్‌షాహి`మరాఠీ`రుద్ర సర్వే అంచనాల ప్రకారం, మహాయుతి 128 ` 142 స్థానాల్లో, ఎంవీఏ 125 ? 140 సీట్లలో గెలుపొందే అవకాశముంది. టైమ్స్ నౌ`జేవీసీ అంచనా ప్రకారం, మహాయుతి 150`167 సీట్లు, ఎంవీఏ 107` 125 స్థానాలు, ఇతరులు 13 నుంచి 14 సీట్లు గెలుచుకునే అవకాశముంది. ఇక, రa◌ార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో పోలింగ్ జరిగింది. రa◌ార్ఖండ్‌లో దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్ సర్వేలూ.. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందన్న అంచనాలను వెలువరించాయి. ఎన్డీఏకు 42`47 సీట్లు రావొచ్చని మాట్రిజ్ సర్వే అంచనా వేసింది. జేఎంఎం నేతృత్వంలోని ఆల్ ఇండియా కూటమికి 25`0 సీట్లు, ఇతరులకు 1`4సీట్లు వచ్చే అవకాశం ఉందని చెప్పింది. పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్స్ అంచనా ప్రకారం, ఎన్డీఏకు 42`48 సీట్లు, ఇండియా కూటమికి 16`23 సీట్లు వచ్చే అవకాశం ఉంది. , ఖటికి భిన్నంగా రa◌ార్ఖండ్‌లో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉందని యాక్సిస్ మై ఇండియా అంచనా వేసింది. ఇండియా కూటమి 53 స్థానాలు, ఎన్డీఏ 25 స్థానాలు గెలుచుకోవచ్చని ఈ సర్వే తెలిపింది. రa◌ార్ఖండ్‌లో ఎన్డీఏ 45 నుంచి 50 సీట్లు సాధించే అవకాశం ఉందని చాణక్య స్ట్రాటజీస్ అంచనా వేసింది. ఇండియా కూటమి 35`38 సీట్లు, ఇతరలు 3`5 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది. టైమ్స్ నౌ`జేవీసీ సర్వే, ఎన్డీఏ 40`44 స్థానాలతో ముందంజలో ఉంటుందని, ఇండియా కూట మి 30`40 స్థానాలు గెలుచుకునే అవకాశముందని, ఇతరులు ఒక చోట గెలుపొందుతారని అంచనావేసింది. ఈ నెల 23న ఎన్నికల ఫలితాలు వెల్లడవుతాయి. ఈసారైనా ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజమవుతాయో లేదో చూడాల్సివుంది.

## మరో వివాదంలో

# ఆదానీ గ్రూపు

న్యూయార్క్ :



ఆదానీ గ్రూపు మరో వివాదంలో ఇరుక్కుంది. అదికూడా లంచం కేసు కావడం విశేషం. భారత బిలియనీర్, అదానీ గ్రూప్ సంస్థ ఛైర్మన్ గౌతమ్ అదానీపై లంచం కేసు నమోద య్యింది. ఈ మేరకు అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయి. ఈ కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడమే గాక.. దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి వారి నుంచి నిధుల సేకరణకు పాల్పడినట్లు న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. దీంతో గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.అదానీ, దాని అనుబంధ సంస్థలు 20 ఏళ్లలో 2 బిలియన్ డాలర్ల లాభం పొందగల సౌరశక్తి సరఫరా ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు సుమారు 265 మిలియన్ డాలర్లు లంచాలు ఆఫర్ చేసినట్లు ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అనంతరం అమెరికా, అంతర్జాతీయ మదుపర్లకు తప్పుడు సమాచారం తెలియజేసి నిధులు సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించినట్లు పేర్కొంది. అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా.. ఆ కంపెనీ రుణ దాతలు, పెట్టుబడి దారుల నుంచి 3 బిలియన్ డాలర్లకు పైగా రుణాలు, బాండ్లను సేకరించిందని ఆరోపిస్తూ న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు అభియోగాలు మోపారు. ఇదే సమయంలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ కమిషన్ మరో సివిల్ కేసు నమోదు చేసింది. యూఎస్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించి అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా ఇన్వెస్టర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకు పైగా సమీకరించిందని అందులో ఆరోపించింది. దీనిపై దర్యాప్తు జరిపి జరిమానాతో పాటు కంపెనీపై ఆంక్షలు విధించాలని రెగ్యులేటర్ కోరింది. అయితే తమపై వచ్చిన ఆరోపణలపై అదానీ గ్రూప్ స్పందించింది. సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి లంచం ఇవ్వజూపారంటూ వచ్చిన అభియోగాలను తోసిపుచ్చింది. అదానీ గ్రూపుపై అమెరికా ప్రాసిక్యూటర్లు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని కొట్టి పారేసింది. చట్టాలకు లోబడి తమ గ్రూపు నడుచుకుంటోందని వివరణ ఇచ్చింది. న్యాయపరంగా ముందుకెళ్లే అంశాన్ని పరిశీలిస్తున్నా మని పేర్కొంది. సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడంలో భాగంగా అదానీ గ్రూపు రూ.2,100 కోట్లు భారత అధికారులకు లంచం ఇవ్వజూపిందన్న ఆరోపణలతో పాటు, దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చారంటూ అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయి. గౌతమ్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదైనట్లు అక్కడి అధికారులు పేర్కొన్నారు. ఈనేపథ్యంలో అదానీ గ్రూపు స్టాక్స్ భారీగా పడ్డాయి. ఈ వ్యవహారం రాజకీయంగానూ దుమారం రేపింది. దీంతో కాంగ్రెస్, భాజపాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. అదానీ గ్రూపుపై పెద్దఎత్తున ఆరోపణలు రావడంపై ఆ గ్రూపు స్పందించింది. అవి కేవలం నేరారోపణలు మాత్రమేనని అదానీ గ్రూపు ప్రతినిధి పేర్కొన్నారు. దోషులుగా రుజువయ్యే వరకు నిందితులను నిర్దోషులుగానే భావించాల్సి ఉంటుందన్నారు. పాలనా వ్యవహారాల్లో, పారదర్శకత విషయంలో అదానీ గ్రూపు ఎప్పుడూ అత్యున్నత ప్రమాణాలు పాటిస్తుందన్నారు. తాము కార్యకలాపాలు నిర్వహించే ప్రతిచోటా వీటిని పాటిస్తూ వస్తున్నామన్నారు. చట్టాలను గౌరవిస్తూ, వాటికి లోబడి నడుచుకుంటున్నందున వాటాదారులు, భాగస్వాములు, ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదానీ గ్రూపు ఓ ప్రకటనలో పేర్కొంది.

## ఆదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి

**సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలి**

**ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్**

న్యూఢిల్లీ:
లంచం ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైన అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలన్నారు. ఈ మేరకు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా ప్రధాని మోదీపై మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. అమెరికా, భారత చట్టాలను అదానీ ఉల్లంఘించారనే విషయంపై ఇప్పుడు స్పష్టత వచ్చిందని రాహుల్ గాంధీ అన్నారు. మోదీ, అదానీల బంధం భారత్‌లో ఉన్నంత వరకే సురక్షితమన్నారు. తాజా ఆరోపణలపై తక్షణమే జేపీసీతో విచారణ జరిపించాలన్నారు. శీతకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్నారు. తన అవినీతి ద్వారా దేశ ఆస్తులన్నీ అదానీ కొల్లగొట్టారని ఆరోపించారు. ఆయనను వెంటనే అరెస్ట్ చేసి విచారిస్తే విషయాలన్నీ బయట పడతాయని అన్నారు. ఆయనను రక్షిస్తున్న సెబీ చీఫ్‌ను ఆ పదవి నుంచి తొలగించి ఆమె పైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లంచం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంబంధం లేకుండా విచారణ జరిపించాలని రాహుల్ గాంధీ కోరారు.

## వరి పత్తి కట్టెలతో

# ఎంతో ప్రయోజనం

**పంట వ్యర్థాలు కాల్చితే భూమికి ముప్పే...**

**నేల పర్యావరణంపై తీవ్ర ప్రభావం**

**అగ్గి వేడికి భూసారం దెబ్బతినే అవకాశం**

**వ్యర్థాలను దుక్కిలో కలియ దున్నడమే మేలు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**

రైతులు పంట సాగు చేసే ముందు తమ పొలాలు, చేన్లలోని గత పంట అవశేషాలు, వ్యర్థాలను కాల్చివేస్తుంటారు. పంట అవశేషాలు, వ్యర్థాలు కాలి బూడిదవుతాయి. అయితే ఈ సమయంలో నేలతో పాటు పర్యావరణంపై తీవ్ర ప్రభావం ఉంటుంది. పంట వ్యర్థాలను కాల్చితే కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ ఆక్సైడ్, నైట్రోజన్ డై ఆక్సైడ్, సల్ఫర్ డై ఆక్సైడ్, అమ్మోనియం వంటి విషవాయువులు గాలితో కలిసి పర్యావరణానికి హాని కల్గిస్తాయి. సాధారణంగా ఒక పంట వ్యర్థాలను కాల్చితే 60కిలోల కార్బన్ మోనాక్సైడ్, 1,400కిలోల కార్బన్ డై ఆక్సైడ్ 30 కిలోల సూక్ష్మధూళి కణాలు, బూడిద, సల్ఫర్ డై ఆక్సైడ్లు గాలితో కలిసిపోతాయి. వీటి ద్వారా ఆ భూమిలోని సేంద్రీయ కర్బనం, పోషకాలన్నీ క్షీణించి సారం దెబ్బతింటుంది. వేల ఎకరాలో ఇలా చేయడం వల్ల పర్యావరణంపై తీవ్ర ప్రభావమే ఉంటుంది.

**ఏటా 293.5లక్షల టన్నుల వ్యర్థాల ఉత్పత్తి...**

తెలంగాణ రాష్ట్రంలో సాగు చేసే ప్రధాన పంటల ద్వారా ఏటా సుమారుగా 293.5లక్షల టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. వరి, పత్తి, మొక్క జొన్న పంటల్లో 91.6శాతం వ్యర్థాలు ఏర్పడుతాయి. వరిలో 30-–40 శాతం, పత్తిలో 90–95శాతం వ్యర్థాలను ప్రతి ఏటా రైతులు కాల్చి బూడిద చేస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

వరి, పత్తి పంటలు సాగు చేసే ముందు ఆ పంటల వ్యర్థాలను సరిగ్గా వినియోగించుకుంటే అనేక ప్రయోజనాలు ఉంటాయి. వరి పంట కోత తర్వాత గడ్డిని పొలంలో వదిలేసి సింగిల్ సూపర్ పాస్పేట్ లేదా వేస్ట్ డికంపోజర్ లేదా పూసా డి కంపోజర్ ను చల్లితే 15–20 రోజుల్లో కుళ్లిపోతుంది. ఆ తర్వాత ఎలాంటి దుక్కి దున్నకుండానే ఆరుతడి పద్ధతిలో విత్తనాలు విత్తుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. ఇక పత్తి కట్టెను రోటావేటర్, స్టాపర్ లేక మల్టీ క్రాప్ షెడ్డర్‌తో కలియ దున్నితే 12–4-–20 కిలోల నత్రజని, 1.6కిలోల ఫాస్పరస్, పటాస్, 12.2–13.6కిలోలు ఒక హెక్టార్‌కు అందుతుంది. ఇలా చేయడం ద్వారా ఎరువుల వాడకం కూడా తగ్గి భూమి సారవంతంగా ఉండి పంట దిగుబడికి దోహపడుతుంది.

**దుక్కిలో కలియ దున్నడమే మేలు..**

పంటకాలం ముగిసి మరో పంట సాగు చేసే సమయానికి ముందు పంట భూమిలో ఉన్న వ్యర్థాలు, పంట అవశేషాలను కాల్చకుండా కలియదున్నడమే ఎంతో మేలని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పంట వ్యర్థ్యాలను కలియ దున్నడం ద్వారా భూమిలో కార్బన్ శాతం పెరిగి భూమి సారవంతం అవుతుంది. పత్తి కట్టే, వరి కర్ర, మొక్కజొన్న కొయ్య, కంది కట్టెలాంటి వివిధ రకాల పంట వ్యర్థాలను కాల్చకుండా దుక్కిలోనే దున్ని వ్యర్థాల ద్వారా అనేక పోషకాలు భూమిలోకి చేరి పంటకు ఎంతో ఉపయోగపడుతాయి.

**కాల్చడం వల్ల కలిగే నష్టాలు..**

వరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతుంది. విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గి, దిగుబడి తగ్గిపో తుంది. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి. మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోయి పొలాల్లో తిరిగే పాములు ముంగిసలు, ఉడుములు, తొండలు ఇలా అనేక రకాల జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉంది. దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతిని పంట దిగుబడులు తగ్గిపోతాయి. ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు కల్లాల దగ్గరే ఉంటే ధాన్యం కాలిపోయే ప్రమాదం ఉంది. వరి కోతలకు హార్వెస్టర్లను వినియోగిస్తుండడంతో గడ్డి వినియోగం తగ్గిపోతుంది. పశుసంపద ఉన్నవారికి గడ్డిదొరకని పరిస్థితి ఏర్పడింది.

**పొలంలో కలియ దున్నితే ఎంతో ప్రయోజనం..**

**- విజయ భాస్కర్, జిల్లా వ్యవసాయ అధికారి జయశంకర్ భూపాలపల్లి**



పత్తికట్టే, వరి కర్ర, మొక్కజొన్న కొయ్యలను కాల్చి వేయడం అనేక అనర్థాలు కల్గుతాయి. ముఖ్యంగా భూమిలో సేంద్రీయ కర్బనం, పోషకాలు క్షీణిస్తాయి. నేల భూసారం, సూక్ష్మ జీవులు, కీటకాలు నశించి పోయి భూమి దెబ్బతింటుంది. అలాగే పర్యావరణానికి కూడా ముప్పు వాటిల్లుతుంది. నత్రజని, గంధకం, భాస్వరం, పొటాషియం అధిక మొత్తంలో గాలిలో ఆవిరైపోతుంది. రైతులు తమ పొలాల్లో వరిగడ్డి, వరిమోడ్లని తగలబెట్టకుండా సాధ్యమైనంత వరకు భూమిలో కలియదున్నడం అవసరం ఉంది. కలియ దున్నేముందు నీరు పెట్టి దుక్కి చేయడం వల్ల పొలంలోని వ్యర్థాలు త్వరగా కుళ్ళిపోయి భూమి సారవంతం అవుతుంది. రైతులకు ఎరువుల ఖర్చు తగ్గుతుంది. వినియోగించాల్సిన నత్రజని భాస్వరం పొటాష్ లాంటి ఎరువులపై ఖర్చు కూడా తగ్గుతుంది

# అంతర్జాతీయ ప్రభావం.. ఆదానీపై కేసు వ్యవహారం




**భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు**

**ముంబయి, నినాదం:**

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నేలచూపులు చూశాయి. భారీ నష్టాల్లో ముగిశాయి. వరుస నష్టాలకు బ్రేక్ వేస్తూ గత ట్రేడిరగ్ సెషన్‌లో లాభాలు చవిచూసిన సూచీలు.. మరోసారి తన నష్టాల పరంపరను కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, అదానీ గ్రూప్ ఛైర్మన్‌పై అమెరికాలో అభియోగాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతో సూచీలు ఒత్తిడికి లోనయ్యాయి. దీంతో బీఎస్‌ఈ దాదాపు రూ.6 లక్షల కోట్లు క్షీణించి నష్టాలను మూటగట్టుకుంది. సెన్సెక్స్ ఉదయం 77,711.11 పాయింట్ల (క్రితం ముగింపు 77,578.38) వద్ద లాభాల్లో ప్రారంభమయ్యాయి. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 76,802.73 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 422 పాయింట్ల నష్టంతో 77,155.79 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 168.60 పాయింట్ల నష్టంతో 23,349.90 వద్ద స్థిరపడిరది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 7 పైసలు క్షీణించి జీవనకాల కనిష్ఠమైన 84.49కు చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐటీసీ, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, టీసీఎస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73 డాలర్లకు చేరగా.. బంగారం ఔన్సు 2671 వద్ద ట్రేడవుతోంది.
సోలార్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం అదానీ గ్రూపు భారత్‌లో లంచాలు ఇవ్వజూపిందన్న ఆరోపణలపై గౌతమ్ అదానీ సహా పలువురిపై అమెరికాలో కేసు నమోదైంది. దీని ప్రభావంతో అదానీ గ్రూపు స్టాక్స్ అన్నీ నష్టపోయాయి. దీని ప్రభావం సూచీలపై పడిరది. రష్యా–ఉక్రెయిన్ మధ్య యుద్ధం తీవ్ర రూపం దాలుస్తుండడం కూడా మదుపర్ల భయాలకు కారణమైంది. దీర్ఘ శ్రేణి క్షిపణులను రష్యా భూభాగంపైకి ప్రయోగించేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో పుతిన్ తమ అణువిధానాలను సవరించడం యుద్ధ భయాలను పెంచింది. మరోవైపు దేశీయ మార్కెట్‌లో విదేశీ మదుపర్ల అమ్మకాలు, బలహీన త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్ వరుస నష్టాలకు కారణంగా నిలుస్తున్నాయి.

మన్ కీ బాత్ తరహాలోనే

# ఏపీలో వినూత్న కార్యక్రమం

- ప్రజలతో నేరుగా మాట్లాడనున్న ముఖ్యమంత్రి
- సంక్రాంతి నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమయ్యే అవకాశం



అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహిస్తున్న మన్ కీ బాత్ తరహాలోనే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ప్రజలతో నేరుగా మాట్లాడనున్నారు. సంక్రాంతి నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం దీనిపై చర్చలు జరుగుతున్నాయి. ఆయన హయాంలోనే 1995 నుంచి 2004 మధ్య డయల్ యువర్ సీఎం నిర్వహించారు. ఇప్పుడు మన్ కీ బాత్, డయల్ యువర్ సీఎం కార్యక్రమాల కలయిక ద్వారా ప్రజలతో మమేకం అయ్యేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. త్వరలోనే ప్రజలతో ముఖా ముఖి సమావేశాలు నిర్వహించనున్నట్లు అసెంబ్లీ వేదికగా సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆడియో గానీ వీడియో విధానంలో గానీ ఈ కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉంది.

## తిరుమల శ్రీవారికి కెనరా బ్యాంక్ భారీ విరాళం




**అమరావతి:** తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు విరాళం ఇచ్చేందుకు తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో కియోస్క్ మెషిన్ ను టీటీడీ ఏర్పాటు చేసింది. ఈ మిషన్ను టీటీడీ అడిషనల్ ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి బుధవారం దాన్ని ప్రారంభించారు. ఈ మెషిన్ను కెనరా బ్యాంకు టీటీడీకి విరాళంగా అందజేసింది. ఈ మిషన్ల ద్వారా భక్తులు ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు సులభతరంగా విరాళం అందించవచ్చని టీటీడీ పేర్కొంది. రూ. 1 నుంచి రూ. 99,999 వరకు తమ తోచినంత మొత్తాన్ని భక్తులు కియోస్క్ మెషన్ లో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి యూపిఐ ద్వారా విరాళంగా ఇవ్వవచ్చు. టీటీడీని పూర్తిగా డిజటలైజేషన్ చేయడంలో భాగంగా ఈ మిషన్ ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కియోస్క్ మిషన్లను ఏర్పాటు చేస్తామన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు లోకనాథం, రాజేంద్ర, కెనరా బ్యాంకు డీజీఎం రవీంద్ర అగర్వాల్, ఏజీఎం నాగరాజు రావు, తిరుమల బ్రాంచ్ మేనేజర్ రాఘవన్ పాల్గొన్నారు. ఇక తిరుమలలో బుధవారం ఉదయం శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ రామచంద్ర మూర్తి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 2021లో శ్రీరాములు వారి విగ్రహానికి సంబంధించిన ఎడమ చేయి మధ్య వేలి భాగంలో చిన్నపాటి భిన్నం ఏర్పడినట్లు గుర్తించారు. అప్పట్లో ఈ వేలుకు బంగారు కవచాన్ని తొడిగి ఏర్పడిన భిన్నాన్ని సవరించారు. ఇలాంటి చిన్నపాటి భిన్నాలు ఉత్సవమూర్తులకు ఏర్పడినప్పుడు 12ఏళ్లకు ఓసారి నిర్వహించే మహా సంప్రోక్షణ కార్యక్రమంలో సవరించడం పరిపాటి. అయితే మహా సంప్రోక్షణ కార్యక్రమం 2018లో టీటీడీ నిర్వహించింది. తర్వాత మహా సంప్రోక్షణ కార్యక్రమం 2030లో జరగనుంది. దీనికి ఐదేళ్లకు పైగా సమయం ఉన్న కారణంగా జీయర్ స్వాములు ఆగమ సలహాదారులు, అర్చకులత కూడిన కమిటీ ఇటీవల బ్రహ్మోత్సవ సమయంలో ప్రస్తుత అధికారుల దృష్టికి తీసుకురాగా..సదరు సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులు కోరారు. ఈ కమిటీ నిర్ణయించిన మేరకు చిన్నపాటి భిన్నాలను ఆగమోక్తంగా సవరించేందుకు మంగళ, బుధవారాల్లో శ్రీరాములవారి ఎడమ చేయి అంగులీ సంధాన సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రస్తుత టీటీడీ యాజమాన్యం అంగీకరించింది. ఈ కార్యక్రమం ద్వారా ఉత్సవ విగ్రహాలకు ఎలాంటి దోషం ఉండదని కమిటీ తెలిపింది.

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు

# తెలుగులోనూ రాసుకోవచ్చు

### కీలక నిర్ణయం తీసుకున్న ఏపీ విద్యాశాఖ

**అమరావతి:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యాశాఖ తీపికబురు చెప్పింది. వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వారి సౌలభ్యాన్ని అనుసరించి తెలుగు లేదా ఆంగ్ల మాధ్యమాల్లో పరీక్షలు రాసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఈ మేరకు తెలియజేస్తూ విద్యాశాఖ ప్రకటన జారీ చేసింది. టెన్త్ పబ్లిక్ పరీక్షలకు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసే సమయంలో విద్యార్థులు మాధ్యమాన్ని ఎంపిక చేసుకోవచ్చని, ఇప్పటికే దరఖాస్తులు సమర్పించిన వారు కావాలంటే ఐచ్ఛికాన్ని మార్చుకోవచ్చని సూచించింది. గత ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1 నుంచి 6 తరగతుల విద్యార్థులను ఒకేసారి ఆంగ్ల మాధ్యమంలోకి మార్చుతూ 2020-21లో ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆంగ్ల మాధ్యమం అమలుపై సుప్రీంకోర్టులో కేసు దాఖలైనందున 'ఇంగ్లిష్ మీడియం' అని వాడకుండా 'ఒకే మాధ్యమం' ఉండాలని కోర్టు ఆదేశించారు. అనధికారికంగా ఆంగ్ల మాధ్యమమే అన్నట్లు వ్యవహరించారు. దీంతో ఒక్కో తరగతి ఆంగ్ల మాధ్యమంలోకి మార్చుతున్నట్లు ప్రకటిస్తూ, పదో తరగతిలోకి వచ్చిన విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలోనే పరీక్షలు రాయాలనే నిబంధన పెట్టారు. ఒకే మాధ్యమం అమలు చేయాలని చెప్పడం మినహా ఏ మాధ్యమం అనేది కోర్టు స్పష్టంగా చెప్పకపోవడంతో గందరగోళం నెలకొంది. దీంతో చాలా పాఠశాలల్లో తెలుగు, ఆంగ్ల మాధ్యమాలను కొనసాగించారు. ఇలా తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థులు తెలుగులో పరీక్షలు రాసేందుకు అవకాశం ఇవ్వాలంటూ ప్రధానోపాధ్యాయులు కోరడంతో కూటమి సర్కార్ ఈ ఒక్క ఏడాదికి అనుమతివ్వాలని నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత విద్యా సంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా పదోతరగతి చదువుతున్న విద్యార్థులు 6.20 లక్షల మంది ఉన్నారు. ఇప్పటి వరకు ఆన్‌లైన్ నామినల్ రోల్స్‌లో 4.94 లక్షల మంది విద్యార్థుల వివరాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు నమోదు చేశారు. ఇందులో 39 వేలకుపైగా విద్యార్థులు తెలుగు మాధ్యమంలో పరీక్షలు రాస్తారని తెలిపారు. గత ప్రభుత్వం అన్ని పాఠశాలల్లోనూ ఆంగ్ల మాధ్యమం అమలవుతున్నట్లు రికార్డుల్లో నమోదు చేసింది. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి వేరేగా ఉంది. విద్యార్థులకు ద్విభాష పాఠ్యపుస్తకాలు ఇస్తున్నందున చాలాచోట్ల తెలుగులోనే పాఠాలు చెబుతున్నారు. ఇక విద్యార్థులు కూడా మాతృభాషలోనే చదువుతున్నారు. ఒకేసారి తెలుగు మాధ్యమం నుంచి ఆంగ్ల మాధ్యమంలోకి మార్పు చేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక పదో తరగతికి వచ్చిన తెలుగు మీడియం పిల్లలు ఇంగ్లిష్ మీడియంలో పరీక్షలు రాయాలంటే ఇబ్బంది పడుతున్నారు. దీనిని గుర్తించిన విద్యాశాఖ ఈ ఏడాదికి తెలుగు మీడియంలో పబ్లిక్ పరీక్షలు రాసేందుకు అవకాశం ఇచ్చింది. పబ్లిక్ పరీక్షల ఫీజును నంబరు 26 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా చెల్లించేందుకు అవకాశం ఉంది.

గత ఏపీ సర్కార్‌కు చుట్టుకుంటోన్న

# అదాని వ్యవహారం

- సోలార్ విద్యుత్ కొనుగోలుకు భారీ డీల్‌కు యత్నం!!
- ప్రభుత్వ అధికారులకు పెద్ద మొత్తంలో లంచం ఇచ్చేందుకు ప్రయత్నం
- అమెరికా విచారణ సంస్థ ఎఫ్ బీఐ వెల్లడి



**అమరావతి:** దేశంలోని ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీకి సంబంధించిన ఓ వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం రేపుతోంది. సోలార్ విద్యుత్ కొనుగోలుకు సంబంధించిన ఓ భారీ డీల్ కుదుర్చుకునేందుకు.. ప్రభుత్వ అధికారులకు పెద్ద మొత్తంలో లంచం ఇచ్చేందుకు ప్రయత్నించా రంటూ ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. ఈ వ్యవహారంపై అమెరికాకు చెందిన ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్- ఎఫ్‌బీఐ విచారణ చేపట్టింది. ఈ వివాదాస్పద వ్యవహారం క్రమంగా.. ఆంధ్రప్రదేశ్ గత సర్కార్ కు చుట్టుకుంటోంది. 2019- 2024 మధ్య అధికారంలోని ప్రభుత్వంతో గౌతమ్ అదానీ.. ఈ చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు నడిపినట్లు అమెరికా విచారణ సంస్థ ఎఫ్‌బీఐ పరిశోధనలో వెల్లడైంది. ఇందుకోసం.. దాదాపు రూ. 1,750 కోట్లు చేతులు మారినట్లు అమెరికా విచారణ సంస్థ.. ఆ దేశ కోర్టుకు సమర్పించిన ఫైలింగ్ లో వెల్లడించింది. లాభదాయకమైన సౌరశక్తి సరఫరా ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు రూ. 2.029 కోట్లు లంచం ఇచ్చినందుకు అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ, అతని మేనల్లుడు సాగర్ అదానీ, మరో ఆరుగురు వ్యక్తుల ప్రయత్నించినట్లు ఎఫ్‌బీఐ ఆరోపించింది. ఈ వ్యవహారంలో మరింతలోతైన దర్యాప్తు చేపడతామని ప్రకటించిన అమెరికా విచారణ సంస్థ.. ప్రాథమిక నివేదికను కోర్టుకు అందించింది. ఈ కుట్రలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని కీలక వ్యక్తి సహకారం ఎక్కువగా ఉందన్న ఎఫ్‌బీఐ.. తేదీలతో సహా వారి మధ్య భేటీలను వెల్లడించి, ఆశ్చర్యపరిచింది. భారత్ లో అతిపెద్ద సోలార్ ఎనర్జీ ప్రాజెక్టును దక్కించుకునేందుకు గౌతమ్ అదానీ, అతని మేనల్లుడు సహా మరో ఆరుగురు.. ప్రభుత్వ అధికారులకు లంచాలు ఇవ్వజూశారని అమెరికాకు చెందిన ఎఫ్‌బీఐ ఆరోపిస్తోంది. అయితే.. ఈ ఒప్పందాలను చూపించి బ్యాంకులు, ఇన్వెస్టర్లను తప్పుడు సమాచారంతో మోసం చేసి నిధులు సమీకరించేందుకు ప్రయత్నించారనేది ప్రధాన ఆరోపణ. ఇందులో ఆమెరికా ఇన్వెస్టరు సైతం ఉండడంతో.. తమ దేశ పెట్టుబడిదారుల్ని మోసం చేస్తున్నారన్న కారణంతో ఆమెరికా దర్యాప్తు ప్రారంభించింది. ఈ దర్యాప్తునకు సంబంధించిన అంశాలను తెలుపుతూ.. కోర్టులో ఎఫ్‌బీఐ ఫైలింగ్ చేసింది. రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు.. అదానీ గ్రీన్ ఎనర్జీ గ్రూప్ నుంచి విద్యుత్ కొనుగోలు చేసేలా ఒప్పందాలు చేసుకోవాలి. ఇందుకోసం ప్రభుత్వంలోని కీలక వ్యక్తుల సహకారం కోరిన అదానీ, ఇతర నిందితులు.. ప్రతిగా భారీగా లంచాలు ఆఫర్ చేసినట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా.. భారత ప్రభుత్వంలోని వ్యక్తులకు రూ. 2,029 కోట్లు లంచంగా ఇచ్చేందుకు ప్రయత్నించారని ఎఫ్‌బీఐ నివేదికలో పేర్కొంది. విద్యుత్ పంపిణీ సంస్థలు కుదుర్చుకునే ఒప్పందాలతో అదానీ గ్రీన్ ఎనర్జీ, దాని అనుబంధ సంస్థలకు పెద్ద మొత్తంలో లాభం చేకూరుతుందని పేర్కొంది. అలాగే.. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థల మధ్య విద్యుత్ విక్రయ ఒప్పందం ( కుదుర్చేందుకు అదానీ స్వయంగా ప్రయత్నించారు. ఇందుకోసం.. అతను ఆంధ్రప్రదేశ్ లోని అత్యున్నత స్థాయి కార్యనిర్వహాక వ్యక్తిని కలిశారు అని అమెరికా విచారణ సంస్థ ఎఫ్ బీఐ స్పష్టంగా వెల్లడించింది. ఇక్కడే అసలు విషయం పూర్తిగా వెల్లడైంది. ఆమెరికా విచారణ సంస్థ తేదీలతో సహా తెలిపినట్లుగా.. 2021లో గౌతమ్ అదానీ వ్యక్తిగతంగా నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. నాడు విద్యుత్ సరఫరా ఒప్పందాలపై చర్చలు జరిగినట్లు ప్రభుత్వం తెలపగా.. దాదాపు ఏడు మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలుకు ముఖ్యమంత్రి జగన్ అంగీకారం తెలుపారు. ఇది.. భారత్ లోని మరే ఇతర రాష్ట్రాలు చేసుకోలేనంత భారీ ఒప్పందంగా.. అమెరికా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ వెల్లడించింది.

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923KL2010PlC039179
యూనిట్ 301 - 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093,
సంప్రదించు నెం.: 022-68194000/022-66211000.

డిమాండ్ నోటీసు

ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల శాఖ, న్యూ ఢిల్లీ, భారత ప్రభుత్వంచే జారీ చేయబడిన నోటిఫికేషన్ నెం. ఎస్.ఓ. 3466(ఇ) తేది: 18 డిసెంబర్, 2015తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట చట్టముగా రెఫర్ చేయబడును)లోని సెక్షన్ 2 యొక్క సబ్-సెక్షన్ (1)లోని క్లాజ్ (ఎం) యొక్క సబ్-క్లాజ్ (4) క్రింద ఆర్థిక సంస్థ మరియు కంపెనీల చట్టము, 1956 క్రింద నమోదైన కంపెనీగా నమోదిత కార్యాలయం: IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ- 680567 మరియు భారత దేశంలోని వివిధ ప్రదేశాల వద్ద బ్రాంచ్‌లు (ఇకమీదట "MAHOFIN"గా వ్యవహరించబడును) కలిగిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి నివాస యూనిట్ల యొక్క నిర్మాణం మరియు/లేదా కొనుగోలు కొరకు అడ్వాన్సింగ్ లోన్స్ వ్యాపారం చేపట్టినారు. దిగువ తెలిపిన చార్ట్‌లోని కాలమ్ 2లో తెలిపిన రుణగ్రహీత/సహా-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణమును పొందియున్నారు మరియు SARFAESI చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన MAHOFIN వారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 2తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ నోటీస్ తేది నుండి 60 రోజులలోగా నోటీస్‌లలో తెలిపిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీతో తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీస్‌ను జారీ చేసినారు. కాని కొన్ని కారణాల వలన కొన్ని నోటీస్‌లు అందజేయబడలేదు. అందుకు అదనముగా దిగువ పేర్కొనబడిన సదరు రుణగ్రహీతల సమాచార ప్రయోజనార్థం ఈ బహిరంగ నోటీస్ రూపములో సదరు రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత/సహా-రుణగ్రహీత పేరు/ ఎల్ఏఎన్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ | ఎన్‌పిఏ తేది | పంపిన నోటీస్ తేది & రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | చల్లా నాగలక్ష్మీ, చల్లా వెంకట రామయ్య/ MHL00310002691/ విజయవాడ | ఆంధ్ర ప్రదేశ్, పిన్: 521227, కృష్ణా జిల్లా, పి.ఓ. రామచంద్రాపురం, పాలకేంద్రం, ఎ కొండూరు మండలం, చీమలపాడు గ్రామం, రామచంద్రాపురం గ్రామ పంచాయతీ ఏరియా, 121.2 చ.గ.ల విస్తీర్ణము గల ఆర్.ఎస్.నెం. 1015/2, అస్సెస్మెంట్ నెం. 278, డోర్ నెం. 2/78. తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: చల్లా మద్ది రామయ్య ఆస్తి, దక్షిణం: చల్లా శ్రీనివాస రావు ఆస్తి, ఉత్తరం: గాదె బోసు రెడ్డి ఆస్తి. | 14-10-2024 | 18-10-2024 & Rs.605487/- |

ఈ నోటీస్ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత రుణగ్రహీత/సహా-రుణగ్రహీత పై, పైన చూపించిన విధముగా రావల్సిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా వారిని కోరుతూ పైన తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు ఈ నోటీస్ ద్వారా తెలియజేయడమైనది. రావల్సిన పూర్తి బకాయి మొత్తం మరియు తదుపరి వడ్డీతో సంబంధిత రుణగ్రహీత/సహా-రుణగ్రహీత చెల్లించుటలో విఫలమైనచో, MAHOFIN వారు పైన తెలిపిన విధముగా ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ యొక్క ఎన్‌ఫోర్స్‌మెంట్ కొరకు సెక్షన్ 13(4) క్రింద ముందుకు సాగెదరు. చట్టము మరియు అందులో ఏర్పడిన రూల్స్ క్రింద పేర్కొనబడిన విధముగా ఇతర పద్ధతులలో నోటీసుల యొక్క సర్వీస్ కొరకు చర్యలు కూడా తీసుకొనబడినవి. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8)లో వివరించిన విధముగా అమ్మకం రూపములో బదిలీ కొరకు బహిరంగ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం కొరకు నోటీస్ ప్రచురణ తేదికి ముందుగా ఏ సమయంలోనైనా పూర్తి బకాయి మొత్తము మరియు వ్యయాలు, చార్జీలు మరియు MAHOFIN వారిచే వెచ్చించిన ఖర్చులతో తిరిగి చెల్లించినచో సదరు తనఖాను విడిపించుకొనగలరని మీరు గమనించగలరు. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(13) నిబంధనల ప్రకారం అమ్మకం, లీజు లేదా ఇతర పద్ధతుల రూపములో సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయుట మరియు/లేదా వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.
తేది: 22/11/2024, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923KL2010PLC039179
యూనిట్ 301 - 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093,
సంప్రదించు నెం. 022-68194000/022-66211000. బ్రాంచ్: విశాఖపట్నం

అమ్మకం సహిత వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 క్రింద క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు మేము ఈ అమ్మకపు నోటీసును జారీ చేస్తున్నాము, ఈ తేదీ నుండి 30 రోజులలోపు క్రింద పేర్కొనబడినట్లుగా వారి రుణ బాధ్యతను క్లియర్ చేయమని సలహా ఇస్తున్నాము. విఫలమైనచో బకాయిలను వసూలు చేసుకొనుటకు దిగువ తెలిపిన తేదీన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002లోని రూల్ 8లోని సబ్ రూల్ 6లోని సెక్షన్ 13(4) యొక్క నిబంధనల ప్రకారం ఈ క్రింద తెలపబడిన సెక్యూర్డ్ ఆస్తిని బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును. విక్రయించబడుతుంది. క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు సదరు చట్టము క్రింద వేలం నోటీసుగా కూడా ఇవ్వబడుతున్నది.

| క్ర. సం. | రుణ ఖాతా నెంబర్ | రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/ల & హామీదారు/ల పేరు | స్థిరాస్తి వివరణ | స్వాధీనత తేది | రావల్సిన బకాయి మొత్తం రూ.లలో | రిజర్వు ధర మరియు బయానా మొత్తం రూ.లలో | ఆస్తి తనిఖీ తేది | వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | NLAP0027 001394 | సాలపు విశ్వేశ్వర రావు, సాలపు సత్తిమ్మ & తమ్మిన చిరంజీవి | సర్వే నెం.311-2, డి.నెం. 5-64, కొట్టంపేట గ్రామం, రావికమతం, వినయ టెంపుల్ సమీపాన, రావికమతం, పిఓ దొండపూడి, విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్, పిన్: 531114 | 16-10-2024 | Rs. 1038366/- | Rs. 1626900/- & Rs. 406725/- | 27-11-2024 | 23-12-2024న మ.3.00 గం.ల వరకు |

వేలం ప్రదేశం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్. డోర్ నెం: 50-92-35/5, 1వ అంతస్తు, కర్నాటక బ్యాంక్ ఎదురుగా, శంకరమఠం రోడ్, శాంతిపురం, విశాఖపట్నం జిల్లా, పిన్ - 530016
నియమ నిబంధనలు: (1) వేలంలో పాల్గొనేందుకు, కాగోరు బిడ్డర్లు "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిడి ద్వారా బయానా నగదును డిపాజిట్ చేయాలి. (2) విజయవంతమైన బిడ్డర్ డిపాజిట్ చేసిన బయానాను మినహాయించి అతని/ఆమె పేరున నిర్ణయించబడిన అమ్మకము పై వెంటనే బిడ్ మొత్తంలో 25% చెల్లించాలి, మిగిలిన అమ్మకంపు ధరను అమ్మకం తెలియజేసిన తేదీ నుండి 15 రోజులలోపు చెల్లించాలి. (3) విజయవంతమైన బిడ్డరు చెల్లింపులను అమలు చేయడంలో విఫలమైనట్లయితే లేదా ఏదైనా పద్ధతిలో అమ్మకపు నిబంధనలకు కట్టుబడి ఉండటంలో విఫలమైతే, ఇంతకముందు డిపాజిట్ చేసిన మొత్తం జప్తు చేయబడుతుంది మరియు అతను/ఆమె సదరు జప్తు చేసిన మొత్తంపై ఎటువంటి క్లెయిమును కలిగి ఉండరు. (4) ఏదైనా కారణం చేత, బహిరంగ వేలం రోజున, రిజర్వు ధర కార్యరూపం దాల్చకపోతే, అప్పుడు ఆ తర్వాత అనుకూలమైన తేదీన సంబంధిత ఆస్తితో లావాదేవీ చేయుటకు రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు, హామీదారు/లు మరియు సాధారణ ప్రజలకు ఎటువంటి తదుపరి నోటీసు ఇవ్వకుండా టెండర్/ప్రైవేట్ ఒప్పందాన్ని పిలిచే హక్కు అధీకృత అధికారికి ఉంటుంది. (5) అమ్మకం "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన ఉంటుంది, ఆసక్తి గల వ్యక్తులు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి యొక్క టైటిల్ మరియు ప్రభుత్వం/ సెమీ ప్రభుత్వం నుండి క్లెయిమ్‌లు/బకాయిల ఏవైనా ఉంటే వాటి గురించి వారి స్వంత స్వతంత్ర విచారణలు జరుపుకోవాలి. ఈ ఆస్తులపై చెల్లించాల్సిన మరియు బకాయి ఉన్న ఏవైనా చట్టబద్ధమైన లేదా ఇతర బకాయిలను కొనుగోలుదారులు/బిడ్డర్లు మాత్రమే భరించాలి. ఆస్తిని బదిలీ చేయడానికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ రుసుము మొదలైన వాటితో కలుపుకొని అన్ని రకాల ఖర్చులు కొనుగోలుదారు మాత్రమే భరించాలి మరియు కంపెనీ ఏ విధంగానూ బాధ్యత వహించదు. (6) అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు ఎటువంటి నోటీసు లేకుండా ఈ ప్రకటన / అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను జోడించడం లేదా తొలగించడం వంటి వాటికి ఎలాంటి కారణం లేకుండా అన్ని లేదా ఏవైనా బిడ్‌లను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా వేలాన్ని వాయిదా వేయడానికి / రద్దు చేయడానికి హక్కును కలిగి ఉన్నారు. (7) బయానా మొత్తాన్ని చెల్లించడానికి కాగోరు బిడ్డరు వేలం తేది కంటే ముందుగా కార్యాలయ వేళలల్లో కంపెనీచే నిర్వహించబడిన ఆస్తి పత్రాల కాపీలను ధృవీకరించవచ్చును. (8) ఇది పైన తెలిపిన ఆస్తిని విక్రయించే ఆఫర్ కాదని గమనించగలరు. కానీ వేలం/బిడ్డింగ్‌లో పాల్గొనడం ద్వారా కొనుగోలు చేయడానికి ఆఫర్ చేయడానికి సాధారణ ప్రజలకు ఆహ్వానం మాత్రమే.
తేది: 22/11/2024, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

# జగన్ రెడ్డీ.. నోరు అదుపులో పెట్టుకో..


- నీలా కుసంస్కారంతో నేను మాట్లాడను
- తెర వెనుక భాగోతాలు నడపను
- రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ ఏబీ వెంకటేశ్వరరావు విమర్శలు



**అమరావతి:** ఏపీకి చెందిన రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ ఏబీ వెంకటేశ్వరరావు అంటే తెలియని వారే ఉండరు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తన ఉద్యోగంకై న్యాయస్థానాల్లో పోరాటం చేసి, చివరగా రిటైర్డ్ అయ్యే రోజు బాధ్యతలు చేపట్టి, సాయంత్రం పదవీ విరమణ పొందిన అధికారిగా ఏబీ వెంకటేశ్వరరావు సంచలనం సృష్టించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, తనను కక్షపూరితంగా వేధించిందన్నది ఏబీ వెంకటేశ్వరరావు ఆరోపణ. అయితే నాటి వైసీపీ ప్రభుత్వం పైనే ధిక్కార స్వరం వినిపించి, చివరకు న్యాయస్థానం ద్వారా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి, అదే రోజు ఏబి వెంకటేశ్వరరావు పదవీ విరమణ పొందారు. తాజాగా రిటైర్డ్ పోలీస్ అధికారి ఏబి వెంకటేశ్వరరావును ఉద్దేశించి మాజీ సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు కక్షపూరితంగా వ్యవహరిస్తూ.. వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులను అరెస్టు చేసేలా పోలీస్ శాఖను ప్రయోగిస్తున్నారన్నారు. ఈ అరెస్టులపై సీఎం చంద్రబాబుకు సలహాలు ఇచ్చేందుకు ముగ్గురు రిటైర్డ్ ఐపీఎస్ అధికారులు, నిరంతరం సీఎం సచివాలయంలో తిష్ట వేసి ఉంటున్నారని ఆరోపించారు. అలాగే ఏబీ వెంకటేశ్వరరావు, ఆర్పీ ఠాకూర్, యోగానంద్ పేర్లను ఉచ్చరించి ఏక వచనంతో జగన్ సంభోదించారు. ఈ ముగ్గురు రిటైర్డ్ అధికారులు అన్ని జిల్లాలలో, వైసీపీ నేతల చిట్టాను ఇంటెలిజెన్స్ విభాగం ద్వారా తెప్పించుకుని పక్కా ప్రణాళికతో అరెస్టుల పర్వం సాగిస్తున్నట్లు ఆరోపించారు. జగన్ చేసిన ఆరోపణలపై రిటైర్డ్ పోలీస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు స్పందించారు. తన ట్విట్టర్ ఖాతా ద్వారా.. మిస్టర్ జగన్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో.. మాట సరి చేసుకో.. భాష సరిచూసుకో అంటూ కౌంటర్ ఇచ్చారు. ఒకసారి ప్రజలు విశ్వాసం కోల్పోయినా.. ఒకసారి నోరు జారినా.. తిరిగి వాటిని ఎన్నటికీ పొందలేరని, నీలా కుసంస్కారంతో నేను మాట్లాడను అంటూ.. అలాగే తెర వెనుక భాగోతాలు నడపను అంటూ రిప్లై ఇచ్చారు. అలాగే నేనేంటో.. తలవంచని నా నైజం ఏమిటో గడిచిన ఐదేళ్లలో నువ్వే చూశావ్.. బి కేర్ ఫుల్ అంటూ ఆయన హెచ్చరించారు. ఏబీ వెంకటేశ్వరరావు ఇచ్చిన హెచ్చరికలపై మాజీ సీఎం జగన్ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

# ఏపీపై అల్పపీడన ప్రభావం..

### పలు జిల్లాల్లో భారీ వర్షాలు



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి భారీ వర్షాలు కురుస్తాయని చెబుతోంది వాతావరణశాఖ. అండమాన్ సముద్రంలో నేడు ఉపరితల ఆవర్తనం ఏర్పడనున్నట్లు చెప్పింది. ఈ ప్రభావంతో ఈనెల 23న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని అంచనా వేస్తున్నారు. ఆ తర్వాత రెండు రోజుల్లో ఈ అల్పపీడనం వాయుగుండంగా మారుతుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈనెల 24వ తేదీ నుంచి అల్పపీడన ప్రభావంత తమిళనాడు, కేరళలో విస్తారంగా, దక్షిణ కోస్తా, రాయలసీమలో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరశాఖ తెలిపింది. కాగా రైతులను ఇప్పటి నుంచే వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేడు, శుక్రవారం, శనివారం ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో వర్షాలు పడవని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. మరోవైపు రాష్ట్రంలో చలి తీవ్రత మరింత పెరిగింది. అలాగే రాత్రి ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యాయి. రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఉదయం 10గంటల వరకు కూడా చాలా ప్రాంతాల్లో పొగ మంచు కమ్ముకుంటోంది. పగటి సమయంలో ఉష్ణోగ్రతలు కూడా క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో చలి తీవ్రత తీవ్రంగా పెరిగింది. ఉమ్మడి విశాఖ మన్యంలో జనాన్ని చలి వణికిస్తోంది. మంగళవారం దుంబ్రిగుడలో 8.2, జి. మాడుగులలో 8.4, అరకులోయలో 8.5, పాడేరులో 10.9, ముంచంగిపుట్టులో 10.9, చింతపల్లిలో 11.3, గూడెంకొత్తవీధిలో 11.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. ఇక తెలంగాణలో కూడా చలి తీవ్రత భారీగా పెరిగింది. హైదరాబాద్ సహా అన్ని జిల్లాల్లో చలి తీవ్రత పెరిగింది. హైదరాబాద్ తోపాటు నగర శివార్లలో ఉష్ణోగ్రతలు 12 డిగ్రీలకు పడిపోయాయి. చలి తీవ్రతతో నగర వాసులు వణుకుతున్నారు. ఉదయం స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు, ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 10 అయినా జనాలకు బయటకు రాలేపోతున్నారు. తెలంగాణలోని ఏజెన్సీ మండలాల్లో చలి పెరిగింది. గ్రామాల్లో తెల్లవారుజామున కురుస్తున్న మంచుతో బయటకు వెళ్లేందుకు జనాలు భయపడుతున్నారు.

# రాజకీయాలకు పోసాని గుడ్ బై..

### చచ్చే వరకు ఎవ్వరి గురించి మాట్లాడనని వ్యాఖ్యలు

**అమరావతి:** సినీ నటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణ మురళి సంచలన ప్రకటన చేశారు. ఇకపై తాను రాజకీయాల గురించి మాట్లాడనని చెప్పారు. తన జీవితాంతం రాజకీయాల జోలికి వెళ్లనని అన్నారు. ఇన్నేళ్ల జీవితంలో తాను ఎవరికీ తల వంచలేదని ఆడవాళ్లనే ఇష్టం వచ్చినట్టు తిడుతున్నారు నన్ను తిట్టరా అని ఆవేదన వ్యక్తం చేశారు. అవేవీ తాను పట్టించుకోనని చెప్పారు. తనను అందరికంటే ఎక్కువగా పొగిడింది చంద్రబాబే అని అన్నారు. చంద్రబాబును ఎంతో గౌరవించానని అన్నారు. ఆయన చేసేవి చాలా మంచి పనులు అని ఓ లిస్టు కూడా రాసుకున్నానని తెలిపారు. ఆయన పొరపాట్లు చేసినప్పుడు విమర్శలు చేశానని అన్నారు. ఇన్ని సంవత్సరాల పాటు తనను ఆదరించారని కానీ ఈ రోజు నుండి తాను చనిపోయేవరకు తన కుటుంబం కోసమే మాట్లాడతానని స్పష్టం చేశారు. ఏ రాజకీయ నాయకుని గురించి మాట్లాడనని చెప్పారు. తనకు మోడీ అంటే చాలా ఇష్టమని అవసరమైతే ఆయనను పొగుడుతానని అన్నారు. వైఎస్ జగన్ అంటే తనకు చచ్చేంత అభిమానం అని ఆయన తనకు ఎంతో గౌరవం ఇచ్చారని అన్నారు. అయినప్పటికీ ఇకపై జగన్ గురించి కానీ చంద్రబాబు గురించి కూడా మాట్లాడనని తెలిపారు. తాను ఎప్పుడూ డబ్బులు తీసుకుని రాజకీయ పార్టీలకు సపోర్ట్ చేయలేదని అన్నారు.

# ఏపీలో బిచ్చగాళ్ల మాఫియా..?!

**బెగ్గింగ్ ముఠాల్లో పిల్లలే సమిధలు - నారా లోకేష్ ఆదేశాలతో గుట్టు రట్టు**

**అమరావతి:** ఏపీలో పిల్లలను భిక్షాటన చేయిస్తున్న మాఫియా ఆట కట్టించేందుకు అధికారులు రంగంలోకి దిగారు. వ్యవస్థీకృత మాఫియా ఉన్నట్లుగా పోలీసులు భావిస్తున్నారు. చిన్న పిల్లలను కిడ్నాప్ చేసి వారితో బిచ్చమెత్తించి ఆ డబ్బులు తాము వాడుకునే రాక్షసుల గురించి సినిమాల్లోనే చూసి ఉంటాం. కానీ నిజంగానే అలాంటి మాఫియా ఉంది. ఏపీలో ఇలాంటి మాఫియాను గుర్తించారు. వారిని పట్టుకునేందుకు అధికారులు రంగంలోకి దిగారు. చిన్న పిల్లవాడు ఒంటి నిండా రంగు పూసుకుని గాంధీ అవతారంలో రోడ్డుపై కునికి పాట్లు పడుతున్న వీడియోను ఓ వ్యక్తి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఆ వీడియో చూసి నారా లోకేష్ చలించిపోయారు. వెంటనే ఎవరో ఏంటో తెలుసుకోవాలని.. ఎందుకు అలా భిక్షాటన చేయాల్సి వస్తుందో గుర్తించాలని ఆదేశించారు. కర్నూలులో ఆ పిల్లవాడి కోసం వెదుకుతున్న పోలీసులకు అలాంటి వారు చాలా చోట్ల కనిపించారు. శరీరానికి రంగు పూసుకుని భిక్షాటన చేస్తున్న మరి కొందరు చిన్నారులను గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని, వివరాలు సేకరించారు. అంతా వ్యవస్థీకృతంగా జరుగుతున్న మాఫియాగా గుర్తించారు. ఆ పిల్లల తల్లిదండ్రులను గుర్తించి వారికి అప్పగించారు. అయితే ఈ బిచ్చగాళ్ల మాఫియా వెనుక ఉన్నది ఎవరో బయటకు లాగేందుకు ఆపరేషన్ ప్రారంభించారు. నిజానికి ఒక్క కర్నూలులోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి బిచ్చగాళ్ల మాఫియాలు ఉంటాయి. అన్ని రకాల వయసుల వాళ్లు ఇందులో ఉంటారు. చంటి బిడ్డలను వేసుకుని కొంత మంది మహిళలు రోడ్డు మీదకు వస్తారు. నిండు గర్భిణి వేషంతో మరికొంత మంది వస్తారు. రూపాయి చేయని పెన్నును పది రూపాయలు పెట్టి కొనాలని దీనంగా అడిగేవారూ ఉంటారు. ఇదంతా ఓ బెగ్గింగ్ మాఫియా అని చాలా మందికి తెలుసు. అయినా కొంత మంది డబ్బులు ఇస్తూంటారు. పోలీసులు పట్టించుకోరు. ఈ మాఫియాను నడిపే వ్యక్తులు లక్షలు వెనకేసుకుంటూ ఉంటారు. పిల్లల్ని పావులుగా పెట్టుకుంటూ ఉంటారు. బెగ్గర్లు లక్షాధికారులుగా ఉన్నారని అనేక చోట్ల నుంచి వార్తలు వస్తున్నాయి. ముంబైలో ఒక్కో బెగ్గర్ లక్షలు సంపాదిస్తారు. లక్నోలో బెగ్గర్లకు ఐ ఫోన్లు కూడ ఆంటాయి. అక్కడ ఓ మాఫియాలాగా వ్యవస్థీకృతంగా ఉందో లేదో ఏపీలో మాత్రం పిల్లల జీవితాలను నాశనం చేస్తూ.. ఏమీ తెలియని వయసులో కూడా వారి ఒంటికి రంగులేసి భిక్షాటనకు పంపుతున్నారు. ఈ మాఫియాపై ఉక్కుపాదం మోపేందుకు రాష్ట్ర వ్యాప్తంగా దాడులు చేసే అవకాశాలు ఉన్నాయి.

# మణుగూరులో పోలీస్ అధికారులకు వైద్య పరీక్షలు





**మణుగూరు, నవంబర్ 21( నినాదం న్యూస్):** మణుగూరు సబ్‌డివిజన్ పరిధిలో మణుగూరు అశ్వాపురం ఏడూళ్ల బయ్యా రం కరకగూడెం పోలీస్‌స్టేషన్లో సిబ్బందికి,అధికారులకు గురువారం మణుగూరులో డివిజన్ ఫంక్షన్ హాల్‌లో వైద్య పరీక్షలు నిర్వహించారు. మణుగూరు డీఎస్పి రవీంద్రారెడ్డి పర్యవేక్షణలో స్థానిక డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. హెల్త్‌క్యాంప్‌లో ఎస్పిలు సిఐలు డిఎస్‌పి మరిఇతర సిబ్బంది హెల్త్‌చెకప్‌లు చేయించుకున్నారు. మణుగూరు పట్టణంలో ప్రముఖులుగా పేరున్న డాక్టర్ల బృందం పోలీసు లకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. క్యాంపులో బీపీ షుగర్ వ్యాధులకు, గుండె కిడ్నీ సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. హెల్త్‌చెకప్‌లో వ్యాధులు నిర్ధారణమైన సిబ్బందిని ఖమ్మం కొత్తగూడెం లాంటి హాస్పిటల్‌కి పంపిస్తున్నారు. పోలీస్‌శాఖలో ఏడాదికి ఒకసారి నిర్వహించే హెల్త్ క్యాంపులో పోలీసులు వారి కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించుకుంటారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి ఆధ్వర్యంలో వైద్య శిబిరం విజయవం తమైనది. పోలీసులు వాళ్ళ కుటుంబ సభ్యులు పిల్లలు హెల్త్ క్యాంప్‌లో పాల్గొని వైద్య సేవలు పొందారు. మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది పోలీస్ సిబ్బంది అందరికీ హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ వైద్య పరీక్షలు చేయించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పోలీస్ ఉద్యోగంలో సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే శాంతి భద్రతలు పరిరక్షిం చడంలో సిబ్బంది వేగవంతంగా పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. అన్నిటికంటే ముఖ్యమైనది ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూత్రాన్ని పోలీస్ శాఖ తూచా తప్పకుండా పాటిస్తుందని ఆయన పేర్కొన్నారు. హెల్త్ చెకప్‌లో వ్యాధులు నిర్ధారణ అయినవారిని ఖమ్మం హైదరాబాదు లాంటి కార్పొరేట్ హాస్పిటల్లో వైద్య సేవలు అందించడం జరుగుతుందని డిఎస్పి తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి ఏడూళ్ల బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు కరక గూడెం పోలీస్ సిబ్బంది మణుగూరు అశ్వాపురం పోలీస్ స్టేషన్లను చెందిన సిబ్బంది మొత్తం వైద్య పరీక్షలు నిర్వహించుకోవడం జరిగింది.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, రీయంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి



**ఖమ్మం,నవంబర్ 21(నినాదం న్యూస్):** స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రైవేట్ డిగ్రీ విద్యార్థులకు న్యాయం చేయాలని ఖమ్మం కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. PDSU జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి మస్తాన్ మాట్లాడుతూ స్కాలర్షిప్‌ను విడుదల చేయాలని, హాస్టల్లో నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లాలో జనరల్ యూని వర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. శిథిలావ్యవస్థలో ఉన్న కళాశాలను పాఠశాలలను గుర్తించి నూతన భవనా లను నిర్మించాలని అనుమతులు లేకుండా నడిపిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై పెం డింగ్‌లో ఉన్న ఉపాధ్యాయులు, లెక్చరల్ పోస్టులు భర్తీచేయాలి. అద్దె భవనాలులో నడిపిస్తున్న హాస్టల్స్, గురుకులాలు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని వారు అన్నారు. ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు స్కాలర్షిప్ విడుదల చేయ కుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదు స్కాలర్షిప్..ఫీజు రీయిం బర్స్ విడుదల చేయకుండా ఉండటంవల్ల ప్రభుత్వ డిగ్రీ,ప్రైవేట్ కళాశాలని విద్యార్థు లు చదువులకు దూరం అవుతున్న పరిస్థితి తెలంగాణలో కనపడతావు తక్షణమే ఈస మస్యను పరిష్కరించాలని విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్స్ ఫీజురీయింబర్స్ తక్ష ణమే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో PDSU ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వా న్ని హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు భాను గాంధీఅభి వెంకటేష్ రవికుమార్ గోపి పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై సింగరేణి విద్యార్థులకు సెమినార్




**మణుగూరు,నవంబర్ 21 (నినాదం న్యూస్):** మణుగూరు సింగరేణి కాలనీ సంస్థలో కొనసాగుతున్న విద్యాసం స్థల్లో విద్యార్థులకు వైజ్ఞానిక యాత్రలో భాగంగా పాత మణుగూరుప్రాంతంలో, సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సోలార్ ప్లాంట్‌ను గురువారం సందర్శించి విద్యార్థులతో సెమినార్ నిర్వహించారు. సింగరేణి విద్యాలయం ఆధ్వర్యంలో 9 10 తరగ తిలో విద్యార్థులకు సోలార్ ప్లాంట్ ఆవశ్య కత ను సంస్థలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ విభాగానికి చెందిన వాళ్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సోలార్ ప్లాంట్ గురించి వివరాలను తెలియజేశారు. సింగరేణి సంస్థ విద్యుత్ ఆదా కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 30 ఎండబ్ల్యూ సోలార్ పవర్‌ప్లాంట్‌ను వివరాలను సెమినార్లో విద్యార్థులకు వివరించారు. సింగరేణి సంస్థలు పొదుపు చర్యలు భాగంగా సొంత ఖర్చులతో సింగరేణి విద్యుత్ ఉత్పత్తి చేసి కోట్ల రూపాయలు విద్యుత్ బిల్లులను ఆదాచేస్తున్నట్లు విద్యార్థులకు వివరించారు. మునుముందు సింగరేణి సంస్థ పురోగతిని దృష్టిలో ఉంచుకొని పొదుపు చర్యల్లో భాగంగా ఇటువంటి చర్యలు చేపట్టడం జరుగుతుందని సింగరేణి సంస్థకి చెందిన టెక్నికల్ నిపుణులు శ్రీనివాస్ తెలిపారు. సోలార్ ప్లాంట్ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఆవిష్కరణలు చేసుకునేందుకు సృజనాత్మక శక్తిని అభివృద్ధి చేసుకునే భాగంగా విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. సోలార్ ప్లాంట్ ఇన్చార్జ్ విజయపాల్ 30 ఎండబ్ల్యూ ఉత్పత్తి పవర్ ప్లాంట్ ప్రక్రియ విద్యుత్ సరఫరా లాంటి విషయాలను ప్రాక్టికల్గా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాసరావు ప్రధానోపాధ్యా యురాలు కళ్యాణి సైట్ ఇంజనీర్ ఫిరోజ్ ఉపాధ్యాయుల కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మహా పడిపూజకు రూ.1.50 లక్షల వితరణ



**ఖమ్మం,నవంబర్ 21 (నినాదం న్యూస్):** అయ్యప్ప మహా పడిపూజకు రూ. 1.50 వేలును వితరణగా అందజేశారు. ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాథ పాలెం మండలం జీకే బంజర గ్రామ మాజీ సర్పంచ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ అయినా పిన్ని కోటేశ్వరరావు అందజేశారు. జీకే బంజారా గ్రామమ అయ్యప్ప స్వామి కమిటీ ఆధ్వర్యంలో జరగబోయే మహా పడిపూజ హెూమగుండం కు అధిక సంఖ్యలో అయ్యప్పలతో పాటు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలని పిన్ని కోటేశ్వరావు కోరారు.

## ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం,నవంబర్ 21(నినాదం న్యూస్ ):** ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం తనిఖీ చేశారు.నెలవారి తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూలి, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, తాళం వేసి ఉన్న గోడౌన్ రూమ్ సీల్ ను పరిశీలించి డబుల్ లాక్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీ సమయాన్ని అడిగి తెలుసుకొని హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. భవనం ఆవరణలో చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఫైర్ ఎక్విప్మెంట్ కండిషన్ పరిశీలించాలని సూచించారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్టు విజేతలకు బహుమతులు




**కారేపల్లి, నవంబర్ 21 నినాదం న్యూస్:** జన విజ్ఞాన వేదిక సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిం చారు. 8,9,10 తరగతులకు చెందిన 13 పాఠశాలల విద్యార్థులు టాలెంట్ టెస్టుకు హాజరైనారు.ప్రభుత్వం పాఠశాలల ఇంగ్లీష్ మీడియం విభాగంలో మొదటి స్థానంలో కారేపల్లి హైస్కూల్ రెండోవ స్థానంలో గేటుకారేపల్లి హైస్కూల్ విద్యార్థులు విజయం సాధించారు.తెలుగు మీడియం విభాగంలో మొదటి బహుమతి బాజుమల్లా యిగూడెం హైస్కూల్, రెసిడెన్షియల్ పాఠశాలల విభాగం మొదటి బహుమతి మైనార్టీ గురుకులం, రెండో బహుమతి తెలంగాణ మోడల్ స్కూల్ కారేపల్లి సాధించాయి. ప్రైవేటు పాఠశాలల కేటగిరీలు మొదటి స్థానంలో జెడిఏవి మాదారం నిలిచింది. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజే శారు.కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ బాలిన వెంకటరెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ స్థానంలో నిలిచిన కెపిఆర్ గౌతం విద్యార్థులు

### అభినందించిన యాజమాన్యం



**సత్తుపల్లి నవంబర్ 21 (నినాదం న్యూస్)** జన విజ్ఞానక వేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలలో సత్తుపల్లి మండలం నందు కేపిఆర్ గౌతం పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి కి ఎంపికైయ్యారు. అర్హత సాధించిన విద్యార్థులు హనీష్ కుమార్, శ్రావణ్, సాత్విక్ లను కె.పి.ఆర్ గౌతమ్ పాఠశాల యాజమాన్యం ఎం.ప్రభాకర్ రెడ్డి ,కే.ప్రసాద్ రెడ్డి, ప్రిన్సిపల్ కిరణ్ కుమార్, అధ్యాపక బృందం అభినందించారు.

## అభ్యర్థులకు ఉచిత ఆఫ్‌లైన్ మాక్ టెస్ట్‌లు

### జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సత్యనారాయణ



**ఖమ్మం, నవంబర్ 21( నినాదం న్యూస్):** గ్రూప్-2 పరీక్షల్లో పాల్గొనే మైనారిటీ (ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన్, పార్శి, బౌద్ధులు) అభ్యర్థులకు డిసెంబర్ 2, 3, 9, 10 తేదీల్లో ఉదయం, మధ్యాహ్నం సమయాల్లో తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ ఆద్వర్యంలో రెండు ఉచిత ఆఫ్ లైన్ మాక్ టెస్ట్‌లను ఖమ్మంలో నిర్వహిం చనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కె. సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు తమ దరఖాస్తు లను నవంబర్ 29 లోగా కలెక్టరేట్‌లోని రెండవ అంతస్తు ఎస్-29లో గల మైనారిటీ కార్యాలయంలో సమర్పించాలని, వివరాలకు సెల్ నెంబర్ 9704003002 నందు సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## హాస్పిటల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

**ఖమ్మం నవంబర్ 21(నినాదం న్యూస్):** టిఆర్ఆర్ ఆర్తో అండ్ యాక్సిడెంట్ కేస్ యూనిట్ హాస్పిటల్లో సందర్శిం చి డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్‌ను భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్‌రావు ఆశ్వీరదించారు. గురువారం టిఆర్ఆర్ ఆర్తో అండ్ ఆక్సిడెంట్ యూనిట్ హాస్పిటల్‌కు వచ్చి డాక్టర్ను ఆశీర్వదించి సన్మానిం చిన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి పేరు ప్రఖ్యాతను సంపాదించుకో వాలని డాక్టర్ పదవికి వెన్ని తెచ్చే విధంగా ఉండాలని అదే విధంగా పేద ప్రజలకు ఉచితంగా వైద్య సదుపా యం కల్పించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శీలంశెట్టి వీరభద్రం పాల్గొన్నారు.

## నేడు కారేపల్లిలో పర్యటించనున్న రేణక చౌదరి



**కారేపల్లి, నవంబర్21 నినాదం న్యూస్):** కేంద్రమాజీ మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లు శుక్రవారం కారేపల్లి మండలంలో పర్యటించున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, నాయకులు దారావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు తెలిపారు. వరదలో గల్లంతై మృతి చెందిన గంగారంతండాకు చెందిన వ్యవసాయ శాస్త్రవేత నూనావత్ అశ్విని, మోతిలాల్ కుటుంబాలను పరామర్శించనున్నట్లు వారు తెలిపారు. కారేపల్లిలో కార్యకర్తలను కలవనున్నట్లు తెలిపారు. రేణుకా పర్యటనను జయప్రదం చేయాలని వారు కోరారు.

## తోట రంగారావును పరామర్శించిన జిల్లా కృష్ణ మహేష్ సేన అధ్యక్షుడు దేవ బత్తిని



**ఖమ్మం, నవంబర్ 21( నినాదం న్యూస్):** సూపర్ స్టార్ కృష్ణ సేన గౌరవ అధ్యక్షుడు తోట రంగారావు ను జిల్లా అధ్యక్షుడు దేవ భక్తి కిషోర్‌బాబు గురువారం పరామ ర్శించారు. గుండె సంబంధిత బాధతో తీవ్ర అస్వస్థతకులోనై హైదరాబాద్ యశోద హాస్పిటల్స్‌లో గుండె శస్త్ర చికిత్స చేయించుకుని ఇప్పుడిప్పుడే కోలుకుం టున్న ఖమ్మం జిల్లా సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన గౌరవ అధ్యక్షుడు తోట రంగారావును కృష్ణ మహేష్ సేన జిల్లా అధ్యక్షుడు దేవబక్తిని కిషోర్ బాబు,కన్వీనర్ బాణాల లక్ష్మణ్‌లు కలిసి యోగక్షేమాలు అని తెలుసుకున్నారు. ఆ దేవుని దయ వల్ల త్వరగా కోలుకుని మీరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటూ ఇంకా చాలా మందికి మీ సేవలు అవసరమని ఆ భగవంతుడు మీకు మరింత శక్తి సామర్థ్యాలు అందచేయాలని కోరుకుంటున్నామని అన్నారు.

## రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

### ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన




**ఖమ్మం, నవంబర్21( నినాదం న్యూస్):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ గిరిజన సంఘం, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, కెవిపిఎస్ ,ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఖమ్మం లోని అంబేద్కర్ సెంటర్లో వికారాబాద్ జిల్లా లగచర్లలో ఫార్మా కంపెనీ కోసం రైతులపై నిర్బంధం ప్రయోగించి భూములను సేకరించటం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ బుధవారం నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్రా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో పై సంఘాల నాయకులు బొంతు రాంబాబు ,మాచర్ల భారతి, భూక్య వీరభద్రం, మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, గార్లు మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టం అమలు చేయకుండా బలవంతంగా లఘుచర్లలో ఫార్మాసిటీ కోసం భూసేకరణ చేయడం సరికాదని రాజ్యాంగ చట్టాలని ఉల్లంఘించి రేవంత్ రెడ్డి అఖిలపక్షం అభిప్రాయాలు తీసుకోకుండా గిరిజనుల ,పేదల భూములను లాక్కోవడం అన్యాయమని వారన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మాసిటీని వ్యతిరేకించిన సీఎం రేవంత్‌లి రెడ్డి లిఇప్పుడు లగచెర్లలో భూసేకరణ జరపడం అన్యాయంలి అన్నారు. గతంలో రంగారెడ్డి జిల్లాలో ఫార్మసిటీ కోసం 15 వేల ఎకరాల భూములు సేకరించిరన్నారు .దాని రద్దు చేయకుండా ఫోర్త్ సిటీ పేరుతో లాగచర్లలో రైతుల నుంచి బలవంతంగా భూమి తీసుకోవడం తగదని వారన్నారు విదేశీ కంపెనీల ద్వారా ఫార్మా కంపెనీ ఏర్పాటు చేస్తామని చెప్పడం అంటే విదేశీ కంపెనీలకు భూములు అప్పగించటమేనని వారన్నారు. ఫార్మా కంపెనీ ఏర్పాటుకు తమ భూములను తీసుకుంటే జీవనోపాధి కోల్పోతామన్న ఆవేదనతో ఉన్న రైతులను నిర్బంధాలు తో ఆయా గ్రామాల్ని జైలుగా మార్చి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నిర్బంధాలు విధించిన వాళ్లు రాజకీయంగా ఏమయ్యారో గుర్తు పెట్టుకోవాలని వారు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గ్రామ సభలు జరపాలని 2013 చట్టం ప్రకారమే 80 శాతం గ్రామ సభలో ఆమోదిస్తేనే భూములు సేకరించాలని లగచర్లలో రైతుల మీద పెట్టిన కేసులను తక్షణం రద్దు చేయాలని లఘుచర్లలో ప్రశాంత వాతావరణంలో కల్పించాలని వారు కోరారు ఈ లికార్యక్రమంలో పై సంఘాల నాయకులు మాది నేని రమేష్, ఎస్ నవీన్ రెడ్డి, ఎస్.కె హిమాం వరప్రసాద్ మెరుగు రమణ మెహ్రూని స బేగం అమరావతి అజిత బిబి సునీత పి రమ్య భూక్య శీను గన్య, కృష్ణ, పాపారావు, బస్కినాయక్, బాణాల శీను, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సాధన మజ్దూర్ యూనియన్ లక్ష్యం

### రైల్వే గుర్తింపు ఎన్నికల్లో మజ్దూర్ యూనియన్ గెలిపించుకుందాం..



**కారేపల్లి నవంబర్ 21 (నినాదం న్యూస్):** రైల్వే శాఖ లో కార్మికుల సమస్యల సాధనే లక్ష్యంగా మజ్దూర్ యూనియన్ పని చేస్తుందని రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజనల్ అధ్యక్షులు ఖాజాబాబా అన్నారు. గురువారం డోర్నకల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో కారేపల్లి సెక్షన్ కార్మికులతో ఆయన గేటుకారేపల్లిలో సమావేశమైనారు. ఈసందర్భంగా ఖాజాబాబా మాట్లాడుతూ నిరంతం కార్మికల సంక్షేమ కోసం మజ్దూర్ యూనియన్ పోరాడుతుందన్నారు. గుర్తింపు ఎన్నికలలో మజ్దూర్ యూనియన్‌కు మద్దతు తెలిపి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ డోర్నకల్ బ్రాంచ్ కార్యదర్శి అంజయ్య, చైర్మన్ చరణ్ నాయక్, అసిస్టెంట్ సెక్రటరీ బాలాజీ, అక్షయ్ కుమార్, స్వామి, శ్రీను, సునీల్, రమేష్, రవి, రాందాస్, అమర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులను కబ్జాల నుండి కాపాడాలి

### కారేపల్లి లో ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవం



**కారేపల్లి నవంబర్ 21 (నినాదం న్యూస్):** చెరువులు కబ్జాల బారిన పడి కుచించుక పోతున్నాయని, కబ్జాల నుండి చెరువులను కాపాడాలని ముది రాజ్ సంఘం, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు తురక రాంబాబు, తురక నారాయణలు డిమాండ్ చేశారు. గురువారం కారేపల్లి లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.కారేపల్లి పెద్ద చెరువు కట్ట, కారేపల్లి బస్టాండ్ సెంటర్లలో మత్స్య సహకార సంఘం, ముదిరాజ్ సంఘంల జెండాలను ఎగురవేశారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్ నుంచి సినిమా హాల్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, గణేష్ సెంటర్ల మీదుగా ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా చేపలు వేట జీవనాధారంగా జీవిస్తున్న ముదిరాజు కుటుం బాలకు ప్రభుత్వాలు రుణ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని కోరారు. గ్రామాల్లో చెరువు శిఖం భూములను కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని, అక్రమాలను అడ్డుకుంటున్న మత్స్యకారులపై దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు శిఖం భూము లను కాపాడాల్సిన అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ముదిరాజ్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు తురక సాంబయ్య, బోల్ల రామ స్వామి, గంగారబోయిన సత్యనారాయణ, పెద్దమ్మ సత్యం, తురక నారాయణ, తురక రాంబాబు, గంగరబోయిన యాదగిరి, గంగారబోయిన శ్రీను, పెద్దమ్మ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల ఘటనపై ప్రజాసంఘాల నిరసన

### పోలీసు నిర్భందాలు విడనాడాలి: సీపీఐ(ఎం)




**కారేపల్లి, నవంబర్ 21 (నినాదం న్యూస్):** లగచర్లలో ఫార్మాసిటీ కంపెనీ పేరుతో పేద రైతులను భయభ్రం తలు చేసి భూములను లాక్కొవటానికి చేసే ప్రయత్నా లను నిరసిస్తూ సీపీఐ(ఎం) ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం కారేపల్లిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కారేపల్లి అంబేద్కర్ సెంటర్ వద్ద వ్యవసా యకార్మిక సంఘం, ఆదివాసి గిరిజన సంఘం, తెలం గాణ గిరిజన సంఘం, సీఐటీయు, ఐద్వా ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఖరిపై నిరసన తెలిపారు. ఈసందర్బంగా వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ పేద రైతులను వేధించిన ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదన్నారు. ఫార్మసీటికి తమకు ఉన్న కొద్ది గొప్ప భూములను లాక్కొటానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను బాధితులు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారన్నారు. ప్రభుత్వం భేషాజాలకు పోకుండా బాధితులకు న్యాయం చేయాలని అక్రమ కేసులను ఎత్తివేయాలని, పోలీసు నిర్భాంధాలను తొలగించాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ముండ్ల ఏకాంబరం, తెలంగాణ అటవీ ప్రాంత గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, మైదాన ప్రాంత గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ నాయక్, ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమాపతి, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు ధారావత్ వినోద్, నాయకులు పద్మ, ఉమా,బాలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 21 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని రూపురెడ్డిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతుల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించి, కొన్ని కీలక ఆదేశాలు జారీ చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్నివిధమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే, వాటిని తక్షణమే పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రాల ఇంచార్జీలదేనని ఆయన స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు వస్తే సహించబోమని, ఏమైనా లోపాలు తలెత్తితే ఇంచార్జీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తేమ శాతం 17 వచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే, ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యాన్ని వెంటనే తరలించాల్సిందిగా ఆదేశించారు. మిల్లులో జాప్యం జరగకుండా పర్యవేక్షణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికార యంత్రాంగానికి సహకారాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. అంతకు ముందు రూపిరెడ్డిపల్లి రైతు సహకార సంఘం లో ఆరబోసిన ధాన్యం రాసులను పరిశీలించి, తేమ శాతాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, డిఎస్పీ సంపత్ రావు, రైతు సహకార సంగం చైర్మన్ బుచ్చిరెడ్డి, పిఏసీఎస్ సీఈఓ జగన్మోహన్, కొనుగోలు కేంద్రం ఇంచార్జి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలపై కళాబృందం విస్తృత ప్రచారం చేయండి

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 21 నినాదం న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.ఈ నెల 19వ తేదీ నుండి వచ్చే నెల 7వ తేదీ వరకు ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి మండలం గొల్ల బుద్ధారంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నిర్వహిస్తున్న ప్రజాపాలన కళాయాత్రలో శాసనసభ్యులు పాల్గొన్నారు. ఓనపాకల కుమార్ కళాబృందం, సభ్యులు నిర్వహిస్తున్న కళాయాత్ర ప్రజలలో ప్రభుత్వం చేపట్టిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించడానికి ప్రాముఖ్యతనిస్తోందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువ కావాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన. కళాయాత్ర కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చిట్ట చివరి పేదలకు అందించేందుకు ప్రజల ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మల ప్రవీణ్ కుమార్, చిలుముల మధుబాబు, పులి రాధిక, జాడి సుమలత, సేగ్గం శిరీష, కాస స్వాతి, గడ్డం నాగమణి, చీకట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి

**-మహాముత్తారం తహసీల్దార్ శ్రీనివాస్**



**మహాముత్తారం, నవంబర్ 21(నినాదం న్యూస్):** ప్రతి ఏటా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంచడం కోసం చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నారని మహాముత్తారం తహసీల్దార్? శ్రీనివాస్? అన్నారు. జయశంకర్? భూపాలపల్లి జిల్లా మహాముత్తారం జెడ్పీహెచ్?ఎస్? పాఠశాలలో గురువారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ సమావేశానికి ఆయన ఎంఈఓ సంజీవరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్?రావులతో కలిసి పాల్గొన్నారు. విద్యార్థులందరూ నిత్య జీవితంలో ప్రతి విషయాన్ని శాస్త్రీయ కోణంలో చూడాలని, ప్రశ్నించే స్వభావాన్ని అలవర్చుకోవాలని అన్నారు. లాజికల్ థింకింగ్ అలవర్చుకోవాలని మూఢ నమ్మకాలు రూపుమాపటానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజానికి చైతన్య మార్గం చూపించే అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు తెలంగాణ మోడల్ స్కూల్ దొబ్బలపాడు ( ప్రథమ స్థానం) కస్తూరిబా గాంధీ పాఠశాల మహాముత్తారం ( ద్వితీయ స్థానం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహాముత్తారం ( తృతీయ స్థానం)లో నిలిచిన విద్యార్థి బృందానికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ హట్కర్ దేవ్ సింగ్, హెచ్?ఎం లావుడియా ప్రకాష్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవి నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు జాటోత్ రాంసింగ్, జయ మధుకర్ రావు. రఘుపతి రెడ్డి, రజని, మంజుల, జ్యోతిలు పాల్గొన్నారు. మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం విభాగం నుండి జెడ్పీహెచ్ ఎస్ సూరారం విద్యార్థులు (ప్రథమ బహుమతి) ప్రభుత్వ తెలుగు మీడియం కాళేశ్వరం జెడ్పీహెచ్ ఎస్ నుండి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ప్రైవేట్ విభాగం నుండి గ్రీన్ ఉడ్ హైస్కూల్ మహాదేవపూర్ జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. విజేతలకు మహాదేవపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామచందర్ రావు, ఎంఈఓ ప్రకాష్ బాబు, జిల్లా కన్వీనర్ బోట్ల సాంబయ్య, హెచ్ఎంలు రాజిరెడ్డిలు విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు బహూకరించారు. చెకుముకి మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విస్తరించి ఉన్న మూఢ నమ్మకాల్ని రూపుమాపడమే ధ్యేయంగా ముందుకు పోవాలన్నారు. ఈ పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపికైన పాఠశాలలు భూపాలపల్లిలో జరగబోయే జిల్లా టాలెంట్ టెస్ట్ లో పాల్గొని మండల సత్తా చాటాలని పలువురు అభినందనలు తెలియజేశారు.

# పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లింది

- **ఎర్ర జెండా వైపు చూస్తున్న యువత**
- **సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు**



**వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్):** పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లిందని, కమ్యూనిజమే ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్నదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. హసన్ పర్తి మండల సిపిఐ సమితి సమావేశం గురువారం నేదునూరి రాజమౌళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రపంచంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయ సిద్ధాంతాన్ని కారల్ మార్క్స్ కనుగొన్నాడని ఆ సిద్ధాంతమే ప్రపంచంలో దోపిడీ నుండి మానవాళి విముక్తికి మార్గం చూపిందన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ రోజు రోజుకు సంక్షోభంలో కూరుకుపోతున్నదని, పెట్టుబడిదారీ వ్యవస్థ పతనంతో ప్రపంచ యువత ప్రత్యామ్నాయంగా ఎర్ర జెండా వైపు చూస్తున్న దని తెలిపారు. ఇప్పటికే క్యూబా, వియత్నం, చైనా తదితర దేశాలు కమ్యూనిస్టు దేశాలుగా ఉండి అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని, ఇటీవల అమెరికాలో జరిగిన అధ్యక్ష ఎన్నికలలో పార్టీ ఆఫ్ సోషలిజం అండ్ లిబరేషన్ పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థి క్లాడియ డీల క్రూజ్ కు ఒక లక్షా ఏడువేల ఓట్లు లభించాయని తెలిపారు. అలాగే మన పొరుగు దేశాలైన నేపాల్ లో, శ్రీలంకలో వామపక్ష ప్రభుత్వాలు ఏర్పడ్డాయని తెలిపారు. భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు డిసెంబర్ 26 కు పూర్తి చేసుకుంటున్నదని అని తెలిపారు. జాతీయ ప్రజాతంత్ర విప్లవం లక్ష్యంగా, సోషలిజం ధ్యేయంగా, సామాజిక న్యాయం లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో సిపిఐ అనేక త్యాగాలు చేసిందని, ఎంతో మంది అమరవీరులను అందించిన చరిత్ర సిపిఐదని అన్నారు. దున్ని వాడికి భూమి దక్కాలని, భూమిలేని నిరుపేదలకు భూమి పంచాలని పోరాడి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిందని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటాన్ని చేపట్టి వేలాది గ్రామాలను విముక్తి చేసిన ఘన చరిత్ర సిపిఐకి మాత్రమే ఉందన్నారు. దేశంలో వామపక్ష పార్టీల ఐక్యతా పోరాటాలను ఉధృతం చేస్తూ, లౌకిక ప్రజాస్వామిక శక్తుల్ని ఏకం చేస్తూ ఇండియా కూటమి ద్వారా ప్రజాస్వామ్య పోరాటాలను నిర్వహించడం జరుగుతున్నదన్నారు. తెలంగాణలో వీరోచిత తెలంగాణ పోరాటాలు నడిపిందని, హసన్ పర్తి ప్రాంతంలో ప్రజల కోసం ఎర్ర జెండా నీడన పోరాడిన పాడి మల్లారెడ్డి, తోకల కొమురా రెడ్డి, పాడి చంద్రారెడ్డి, గంగిళ్ల లింగారెడ్డి, రేణుకుంట్ల ఐలయ్య, నేదునూరి చెన్నయ్య లాంటి వీరులు అమరులై ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని అన్నారు. అలాంటి అమరవీరుల అందించిన స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రజా పోరాటాలను ముందుకు తీసుకు పోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎల్లాపూర్ సిపిఐ కార్యాలయానికి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు శంఖుస్థాపన చేశారు. అలాగే స్థానిక అంగడి స్థలాన్ని, కబ్జాకు గురవుతున్న చేపల హౌస్ ఏరియాను సిపిఐ నాయకులు సందర్శించారు.జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, గిరిజన రాష్ట్ర కార్యదర్శి మాలోత్ శంకర్, కాజీపేట మండల సిపిఐ కార్యదర్శి మునిగాల బిక్షపతి, బికేఎం యు జిల్లా కార్యదర్శి కర్రె లక్ష్మణ్, సిపిఐ హసన్ పర్తి మండల కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు దోమ రాకేష్, రేణిగుంట్ల రాజయ్య, రేణుకుంట్ల దుర్గా ప్రసాద్, ఎల్లాపూర్ శాఖ కార్యదర్శి పాల్గొన్నారు.

# 3, 24 తేదీల్లో ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరాలు

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 21 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాల్లో రెండు రోజులు బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని, వారికి నేరుగా ఓటు నమోదు కోరుతూ దరఖాస్తులు అందించవచ్చునని తెలిపారు. వవ voters.eci.gov.inద్వారా దరఖాస్తు చేయవచ్చునని సూచించారు. ఓటరు ప్రత్యేక సవరణ కార్య హెల్ప్ లైన్ మొబైల్ యాప్లోనూ దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ప్రత్యేక ఓటరు 2025లో భాగంగా ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల సంగం మరో అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28 వరకు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చునని, 1.1.2025 నాటికి 18 సంవత్సరాల వయసు నిండుతున్న వారు ఫాం-6లో ఓటు నమోదుకు ఆన్లైన్లో, ఆఫ్ లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలను తెలిపేందుకు ఫాం-7, సవరణలు, నివాస గృహం మార్పు, కొత్త ఫొటో గుర్తింపు కార్డు, దివ్యాంగులుగా గుర్తించేందుకు ఫాం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ నెల 28 వరకు అందిన దరఖాస్తులను డిసెంబరు 24 నాటికి పరిష్కరిస్తారని అన్నారు. జనవరి, 2025 జనవరి 6న ఓటరు తుది జాబితా ప్రకటించనున్నారని తెలిపారు. తుది జాబితాలో ఓటరుగా పేరు నమోదు కావాలంటే ఈనెల 28 దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

**డోర్నకల్ /మరిపెడ నవంబర్ 21(నినాదం న్యూస్ ):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఉమ్మడి వీరారం బాల్య తండ గ్రామపంచాయతీ కార్యాలయంలో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచందర్ నాయక్,మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి ఆదేశాలనుసారంగా ఉమ్మడి వీరారం బాల్య తండ గ్రామపంచాయతీ నందు సిఎంఆర్ఎఫ్ చెక్కుల లబ్దిదారులకు పంపిణీ చేయటం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ వైద్యం చేయించుకున్న నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులను అందజేసి ఆసరాగా నిలుస్తుందన్నారు.వైద్యం చేయించుకున్నవారు అర్హులు ఎవరైనా ఉంటే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో హాస్పిటల్ కాగితాలను అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వీరారం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు జరుపుల విజయ్ నాయక్,బుర్ర నవీన్,మహేష్ నాయక్,భావసింగ్ నాయక్,సోమ నాయక్,సురేష్ నాయక్,నరేష్,గోపి, శ్రీను,వారితో పాటు సీనియర్ నాయకులు బాణోతు హరిసింగ్,జిట్టి రామన్న,రామచంద్రు,కెలోత్ వేంకన్న, పీరయ్యా,సిరి నాయక్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరుగ్యారెంటీలపైన అసత్య ప్రచారాలు

- **నాయకుల మనుగడ కొరకే చేస్తున్నటువంటి ప్రయత్నాలు**
- **పార్లమెంట్ ఎలక్షన్లలో గుండు సున్నా వచ్చినా సిగ్గు రాలేదు**
- **గత పది సంవత్సరాలు ఏం చేయలేకపోయారు**



**పలిమెల నవంబర్ 21(నినాదం న్యూస్):** మాజీ ఎమ్మెల్యేకు ప్రజలు రెండు సార్లు బుద్ధి చెప్పిన అయినా మతిభ్రమించి మాట్లాడుతున్నారు. మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్న పలిమేల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండె బోయిన చిన్నన్న పలిమేల మండలానికి వచ్చినా మాజీ ఎమ్మెల్యే ఆరు గ్యారంటీల పైన మాట్లాడడం శోచనీయం అదే విధంగా మహాలక్ష్మి పేరిట ఐదు వందలకే గ్యాస్ సిలిండర్ ఉచితంగా బస్సు ప్రయాణం గృహ జ్యోతి ప్రతకం పైన 200 యూనిట్ లకు ఉచితంగా కరెంట్ సౌకర్యం కల్పిస్తున్న దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి రైతు రుణమాఫీ రెండు లక్షల చేశాం .అలాగే ఆరోగ్యం శ్రీ పథకం పైన పది లక్షలు పెంపు చేయడం జరిగింది . ప్రజలదరు సంతోషంగా ఉన్న సమయం లో రాజకీయ ప్రయోజనాల కొరకు కాంగ్రెస్ పార్టీ పథకాల పైన అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలి. ఈరోజు కాంగ్రెస్ పార్టీ తీసుకున్నటువంటి నిర్ణయాలలో సలహాలు సూచనలు ఇవ్వడం పోయి మా ప్రభుత్వం పైన అసత్య ప్రచారాలు చేస్తున్నారు.మా మండలం వచ్చి పది సంవత్సరాలు కావస్తున్న మీ ప్రభుత్వం ఉన్నపుడు అభివృద్ధి శూన్యం ఇందిరమ్మ రాజ్యం సంవత్సరం కాకముందే మా మండలానికి సంబంధించిన హాస్పటల్ రెవెన్యూ ఆఫీస్ సిసి రోడ్లు అనేక అభిరుద్ది కార్యక్రమాలు చేయబోతున్నాం. ఇక నుండి అయినా ప్రభుత్వం పైన బురదజల్లే ఆరోపణలు మానుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో పలిమేల.యూత్ మండల అధ్యక్షులు దందేర రాజేందర్ .జిల్లా కార్యదర్శి వేంకట స్వామి మాజీ సర్పంచ్ కుమ్మరి మల్లయ్య దాసరి రాజేష్, సంతోష్. పాల్గొన్నారు

## గుండెపుడి గ్రామంలో

# ఘనంగా మత్స్యకార దినోత్సవ వేడుకలు

- **ముదిరాజుల జనాభా ప్రతిపదికంగా నిధులను విడుదల చేయాలి**
- **నామినేటెడ్ పదవులలో మొదటి ప్రాధాన్యత కల్పించాలి**
- **కుల సొసైటీ అధ్యక్షులు సభ్యులు కుల పెద్దలు**



**డోర్నకల్ / మరిపెడ నవంబర్ 21(నినాదం న్యూస్ ):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో నేడు జాతీయ మత్స్యకార ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర నేతల ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేయడం జరిగింది.అందులో భాగంగా గుండెపుడి గ్రామంలో కూడా సొసైటీ సర్పంచ్ ఓర వీరన్న చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ముదిరాజ్ యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శి సురబోయిన ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఇలా మత్స్యకారుల ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులకి రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రత్యేక కార్పొరేషన్ ని ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.కానీ కార్పొరేషన్ లో విడుదల చేసిన నిధులు మా జనాభా ని దృష్టిలో పెట్టుకొని మరొక సారి పెద్ద మనసు చేసుకొని ఆలోచించి 100 కోట్లు కేటాయించాలి అని డిమాండ్ చేశారు.అలాగే బీసీడీ నుంచి బీసీఏలోకి మార్చాలన్నారు.జనాభా ప్రతిపాదికన కులగణలలో భాగంగా రాజకీయంలో వెనుకబడిపోయిన ముదిరాజులకి గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని రంగాల్లో సర్పంచ్ నుంచి ఎమ్మెల్సీ వరకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.అలాగే గత ప్రభుత్వం చేసినట్టుగా నాసిరకం చేప పిల్లల పంపిణీ కార్యక్రమం కాకుండా గ్రామాల్లో సొసైటీ అయిన చెరువులకు నేరుగా నిధులు విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సూరబోయిన ఉప్పలయ్య ఓర వీరన్న సూరబోయిన వెంకన్న ఓర ఉప్పలయ్య ఓరా బాబు ఓర నారాయణ సూరబోయిన పాపయ్య సురబోయిన సాలయ్య సురబోయిన వీరన్న యువకులు సాగాల ఇమ్మానియేల్ సాగాల యాకేష్ సురబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## మహిళలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-బీఎస్పి డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ గుగులోత్ పార్వతి రమేష్ నాయక్**



**డోర్నకల్ /మరిపెడ నవంబర్ 21(నినాదం న్యూస్ ):** వరంగల్ లో మహిళా ఆశీర్వాద సభకు మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం దంతాలపల్లి మండల కేంద్రం నుండి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో మహిళలు కాకుండా పురుషులు మాత్రమే పాల్గొన్నారని డోర్నకల్ నియోజకవర్గ బీఎస్పీ పార్టీ ఇంచార్జ్ గుగులోత్ పార్వతి రమేష్ నాయక్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు ప్రాధాన్యత కల్పించడం లేదని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు 2500 ఇస్తామని ఇచ్చిన హామీని అధికారంలో రావడం కోసం మాత్రమే ప్రకటించారన్నారు.ఎన్నికల సమయంలో మాటల గారడీలతో నెరవేరని అబద్ధపు 6 గ్యారెంటీ ల హామీలతో ప్రజలను మోసం చేశారన్నారు.ఎమ్మెల్యే అయిన తర్వాత తానంచర్ల నుండి గిరిజన తండాలైన కోటియా,వాల్య,అజ్మీర తండకు వెళ్లే బ్రిడ్జి పనులు ఎంత వారికి పూర్తి అయ్యాయని ప్రశ్నించారు?సంవత్సర కాలం గడుస్తున్న కూడా ఇంకా ఎస్టీ కమిషన్ ఏర్పాటుపై ఎందుకు మాట్లాడడం లేదని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడి పండుగలకు ప్రత్యేక స్థానం కల్పిస్తుందని గతంలో మీరు చెప్పిన విషయాన్ని గుర్తు చేసుకొని 2025 సంవత్సర క్యాలెండర్ లో సద్గురువు సేవాలాల్ మహారాజ్ జయంతి,తీజ్ పండుగ,సీతలా భవాని పండుగలను సెలవుల జాబితాలో చేర్పించాలని కోరారు.

## ప్రజాపాలన విజయోత్సవాలపై కళాకారుల ప్రదర్శన



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజల్లో చైతన్యం కల్పించడానికి ఈనెల 19 నుండి డిసెంబర్ 7 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ములుగు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారధి ఎండి రహీముద్దీన్ కళా బృందం గురువారం గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ , రాంనగర్ పసర గ్రామాలలో కళాజాత నిర్వహించారు. ప్రభుత్వం ప్రకటించిన ఒక్కొక్క పథకాన్ని వివరిస్తూ ఆటపాటలతో చైతన్యం కల్పించారు. ప్రజలు మూఢనమ్మకాలను నమ్మొద్దని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని పాటల ద్వారా వివరించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి సద్వినియోగపరుచుకోవాలని కళాజాత బృందం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రహీముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్ రేలా విజయ్, బోడ కిషన్, అమ్మ పాట తిరుపతి ,గోల్కొండ నరేష్, శ్రీలత, శోభ, పాల్గొన్నారు.

## సమగ్ర సర్వే డేటా ఎంట్రీ బాధ్యతగా చేపట్టాలి

- **జిల్లా వ్యాప్తంగా 100 శాతం సర్వే జరిగింది**
- **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా నమోదును ఎలాంటి తప్పులు లేకుండా బాధ్యతాయుతంగా పక్కాగా చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ తీరును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన జిల్లాకు ఎంట్రీ నమోదుకు లాగిన్ ఇవ్వడం జరిగిందని, డేటా ఎంట్రీ బాధ్యతాయుతంగా తప్పులు లేకుండా పక్కాగా చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు గా 100 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఎన్యూమనేటర్లకు ప్రజలు సహకరించారని సర్వే వేగవంతంగా పూర్తి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ. రహీం, ఈడిఎం దేవేందర్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ సర్వేనెంబర్ 58 నుండి 226 వరకు రిజిస్ట్రేషన్లు పునరుద్ధరణ

- కూన శ్రీశైలం గౌడ్‌కు కాలనీ వాసుల కృతజ్ఞతలు



**కుత్బుల్లాపూర్ నవంబర్ 21 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ టౌన్ పరిధిలో అక్కడక్కడ వక్ఫ్ బోర్డ్ స్థలాల నెపం చూపిస్తూ, సర్వేనెంబర్ 58 నుండి 226 వరకు గత కొద్ది కాలంగా రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో, దానిని పునరుద్ధరించాలని కోరుతూ పద్మనగర్ పేస్ - 2 కాలనికి చెందిన పలువురు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ ను కలిసి గతంలో వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యపై జిల్లా ఇన్చార్ మంత్రి శ్రీధర్ బాబు, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ల దృష్టికి కూన శ్రీశైలం గౌడ్ తీసుకెళ్లారు. సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడి పరిష్కారం చూపినందుకు శ్రీశైలం గౌడ్ కు కుత్బుల్లాపూర్ బిల్డర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా షాపూర్ నగర్ లోని శ్రీశైలం గౌడ్ గారి నివాసంలో ఆయనకు బిల్డర్లు, కాలనీ వాసులు పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, దుర్గారావు, ఓబుల్ రెడ్డి, హర్ష, సత్యనారాయణ, రంగారావు, రాజనాల శ్రీనివాస్ రెడ్డి, రాజేష్, వెంకన్న, వెంకటరత్నం, రాజీవ్, వెంకటేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఎమ్మెల్యే వివేకానంద ఆగ్రహం



**కుత్బుల్లాపూర్, నవంబర్ 21 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం సర్కిల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో అనుమతుల విషయంలో టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ తీవ్ర ఆగ్రహం, అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాజులరామారం డివిజన్ పరిధిలో ఇంటి నిర్మాణాల అనుమతుల విషయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు నియమ, నిబంధనలను పాటించకుండా వక్ఫ్, దేవాదాయ శాఖల పేరు చెప్పి అనుమతులు ఇవ్వకుండా దరఖాస్తుదారులను ఇబ్బందులకు గురి చేయడం సరైన పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కోర్టు ఉత్తర్వులను పాటించకుండా చేద్దాంలే, చూద్దాం లే అనే ధోరణి వహించకుండా దరఖాస్తుదారులను ఇబ్బందులకు గురి చేయకుండా వెంటనే అనుమతులను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, ఏసిపి రమేష్, టిపిఎస్ తుల్జా సింగ్, హెచ్ఐఎల్ కాలనీవాసులు అడ్వకేట్ కమలాకర్, చిన్న చౌదరి, అంజయ్య, వీరయ్య చౌదరి, తాహేద్, శ్రీనివాస్, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థినికి ఆర్థిక సహాయం చేసిన నిజాంపేట్ శ్రీనివాస్ నగర్

# అయ్యప్ప దేవాలయ కమిటీ సభ్యులు

**కుత్బుల్లాపూర్, నవంబర్ 21 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 191 ఎన్టీఆర్ నగర్ కు చెందిన పేద విద్యార్థిని వి.వైష్ణవి నిజాంపేట్ ప్రగతి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ లో చదవడానికి ఫీజు చెల్లించే ఆర్థిక స్థోమత లేకపోవడంతో విషయం తెలుసుకున్న నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు చదువుకు అయ్యే ఖర్చు రూ.50,000/- భరిస్తామని హామీ ఇచ్చారు.గురువారం నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ అయ్యప్ప దేవాలయ కమిటీ సభ్యులు, నల్లాది హరి చేతుల మీదుగా నిజాంపేట్ విద్యార్థిని వి. వైష్ణవి చదువు కోసం రూ. 25,000/-చెక్ ఫీజును ప్రగతి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషనల్ యాజమాన్యంకు అందజేశారు.




# ఘనంగా నికిత జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, నవంబర్ 21( నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలనీ కు చెందిన నికిత తన స్వగృహంలో జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం ప్రధాన కార్యదర్శి తారా కృష్ణ నాయక్, మనోజ్, అమ్మా, పాండు, ప్రసన్న కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు నాయకులతో కలిసి ఆమెకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమెతో కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పెద్దలు స్నేహితులు బంధువులు స్థానిక నాయకులు అభిమానులు నాయకులు చిన్నలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై త్వరలో రాష్ట్రవ్యాప్త ఆందోళన

- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య
- కూకట్‌పల్లి నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు



**కూకట్‌పల్లి, నవంబర్ 21 (నినాదం) :** జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, జర్నలిస్టుల పక్షాన నిలిచిన ఏకైక జర్నలిస్టుల సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అన్నారు. ట్రేడ్ యూనియన్ గా కార్మిక శాఖలో నమోదై ప్రభుత్వ గుర్తింపు పొందిన టీడబ్ల్యూజేఎఫ్ లో సభ్యులుగా చేరే జర్నలిస్టులకు సంఘం అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, యూనియన్ లో చిన్న, పెద్ద భేదం లేకుండా, ప్రతి జర్నలిస్టుకు సభ్యత్వం, సమానత్వం కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా హెల్త్ కార్డులు, అర్హులైన వారికి అక్రెడిటేషన్ కార్డులు ఇప్పించేందుకు ఫెడరేషన్ కృషి చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ పోరాటం చేస్తుందని, జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాలలో ఇళ్ల స్థలాల సాధనకు పోరాటం చేయడానికి ఫెడరేషన్ సిద్ధమవుతుందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో కూడా అలాగే జరిగితే పోరాటం చేయక తప్పదని అన్నారు. అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు త్వరలో పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున జరిపేందుకు సన్నద్ధమవ్వాలని, అదేవిధంగా రాష్ట్ర కేంద్రంతో పాటు జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాలలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఫెడరేషన్ లో సభ్యత్వం తీసుకుని తమ హక్కుల సాధన కోసం జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఫెడరేషన్ బలంగా ఉందని, త్వరలో అన్ని నియోజకవర్గాల్లో మహాసభలు పూర్తి చేసి జిల్లా మహాసభను విజయవంతంగా జరపాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు కట్టెల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు పద్మారెడ్డి, జిల్లా కోశాధికారి బెలిదె అశోక్, కుత్బుల్లాపూర్ అధ్యక్ష, కార్యదర్శులు గడ్డమీది అశోక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే వెన్నెముకైన రైతన్నపై రేవంత్ రెడ్డి దమనకాండ

- ప్రశ్నిస్తే వణుకెందుకు రేవంత్ రెడ్డి
- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**కుత్బుల్లాపూర్, నవంబర్ 21 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మానుకోట మహాధర్నా అనుమతులను నిరాకరిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికే వెన్నెముక అయిన రైతు భూములను ఫార్మాసిటీ పేరుతో అల్లుడి కోసం బలవంతంగా లాక్కుంటుంటే అడ్డుకున్న రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దమనకాండను సృష్టించాడని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక విధానాలను మా నాయకుడు కేటీఆర్ ప్రజల్లోకి తీసుకెళ్తుంటే రేవంత్ రెడ్డి వెన్నులో వణుకెందుకు



పడుతుందని ప్రశ్నించారు. తెలంగాణ సస్యశ్యామలం కావాలి, రైతు రాజులా బ్రతకాలి అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాగానే వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా, రైతు రుణమాఫీ, రైతుబంధు వంటి పథకాలతో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ వ్యవసాయాన్ని పండుగగా మారిస్తే, ప్రభుత్వ మారిన 11 నెలల్లోనే నీ అనాలోచిత నిర్ణయాలతో రైతాంగాన్ని, వ్యవసాయాన్ని దండుగగా మారుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఫార్మా సిటీకి ఎందుకు పనికిరాని బీడు తీసుకోవాలి కానీ కాంగ్రెస్ మాత్రం వ్యవసాయం వద్దు ఫార్మా సిటీయే ముద్దు అనేట్టుగా పచ్చటి పంట భూములను లాక్కుంటూ రైతుల నోటి కాడి బుక్కనుల్లాకుంటుందని పేర్కొన్నారు. వ్యవసాయంపై ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ మహాధర్నా చేపట్టేందుకు సిద్ధమవగా మహాధర్నాకు అనుమతులు లేవంటూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హేయమైన చర్యగా ఎమ్మెల్యే వివేకానంద తెలిపారు. పోలీస్ శాఖను మీకు ఇష్టం వచ్చినట్లుగా వినియోగించుకొని మహాధర్నా కార్యక్రమాన్ని ఆపవచ్చు కానీ ప్రజల్లో రోజురోజుకు మీ ప్రభుత్వంపై పెరుగుతున్న ప్రజా వ్యతిరేకత నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు . ప్రతిపక్ష పార్టీగా ప్రజల వాణిని ప్రభుత్వానికి వినిపించాల్సిన బాధ్యత మాపై ఉన్నది. ప్రజల సమస్యలపై నిత్యం పోరాడే మా నాయకులు కేటీఆర్ ప్రభుత్వ తాటకు చప్పులకు భయపడే రకం కాదు. మాది ఉద్యమ పార్టీ, పోరాటాలు, అరెస్టులు, జైల్లు మాకు కొత్తేమి కాదని ఎమ్మెల్యే వాపోయారు. ప్రజల పక్షాన నిలబడతాం, ప్రజల కోసం కొట్లాడుతాం, అలుపెరుగని పోరాటం చేస్తాం అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివరించారు.

# పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**కుత్బుల్లాపూర్, నవంబర్ 21 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ శాఖ అధికారుల తో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాజుల రామారం సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీలలో నిర్మాణ దశలో, పెండింగ్ లో ఉన్న పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గాజులరామారం సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్ల లో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, డిఈ శిరీష, ఏఈలు కళ్యాణ్, తిరుపతి ఇంజనీరింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, నవంబర్ 21 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ చౌరస్తాలో అంతర్జాతీయ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను అసెంబ్లీ సమావేశాలలో ముదిరాజులను బిసి-డి నుంచి బిసి-ఏ లోకి మార్చాలనే ముఖ్యమైన డిమాండ్ ను ఇప్పటికే ప్రస్తావించడం జరిగిందని, రాబోయే రోజుల్లో ముదిరాజ్ ల అభివృద్ధి, అభ్యున్నతి కోసం తాను శాయశక్తుల కృషిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అడ్వకేట్ కమలాకర్, ఆటో బలరాం, నదీమ్ రాయ్, విజయ్ హరీష్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గుమ్మల స్వామి, సభ్యులు కోలా రవీందర్ ముదిరాజ్, గుమ్మడి మధుసూదన్ రాజు, తోడేటి సత్యం ముదిరాజ్, ఆర్. రమేష్ ముదిరాజ్, నరసింహ ముదిరాజ్, ఉమారాణి ముదిరాజ్, కృష్ణవేణి ముదిరాజ్, గుమ్మల నరేందర్ ముదిరాజ్, శివకుమార్ ముదిరాజ్, కుంట వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యం



**మహేశ్వరం, నవంబర్ 21 ( నినాదం న్యూస్) :** మైసిగండి మైసమ్మ ఆలయం అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ మైసమ్మ ఆలయం జాతర అత్యంత వైభవంగా జరుగుతున్న మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై ఎంపీ అమ్మవారిని దర్శించుకున్నారు. స్థానికులు నాయకులు పెద్దలు అభిమానులు ప్రధానార్చకులు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను కలిసి అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భక్తుల సహాయం సహకారంతోనే దిన దిన అభివృద్ధి చెందాలని కొనియాడారు. భక్తులకు ఎలాంటి సమస్య తలెత్తకుండా చూడాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి, టి పి సి సి కార్యవర్గ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, పిసిసిపి ప్రధాన కార్యదర్శి నేనావాత్ బిక్యానాయక్, తహసిల్దార్ రామావత్ పంతు జ్యోతి, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ జవహర్ లాల్ నాయక్, భాస్కర్ నాయక్ శివకుమార్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బిచ్య నాయక్, భాస్కర్ రెడ్డి, రామకృష్ణ, పర్వతాలు, సత్యం, జటావత్ అమర్ సింగ్ నాయక్, తులసి రామ్ నాయక్, యాదయ్య, కిషన్ నాయక్, సుబ్బు, శ్రీకాంత్, ప్రవీణ్, భారత్ పత్తి రమేష్ నాయక్ అభిమానులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్

**మహేశ్వరం, నవంబర్ 21 (నినాదం న్యూస్) :** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం రాంనుంతల గ్రామపంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారి డి ఎం కే ఫంక్షన్ హల్ లో రాంనుంతల చెందిన నేనావత్ జాంబ్లి గోపి సింగ్ కుమార్తె స్నేహ తులసి రామ్ నాయక్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, రంగారెడ్డి జిల్లా జనసేన సీనియర్ నాయకుడు లావుడ్యి గోపాల్ నాయక్, బిజెపి సీనియర్ నాయకులు జటావత్ కిషన్ నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం ఆర్గనైజేషన్ సెక్రెటరీ జటావత్ జవహర్ లాల్ నాయక్, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ కేతావత్ శ్రీనివాస్ నాయక్, కేతావత్ శ్రీను నాయక్, జటావత్ శ్రీను నాయక్ జటావత్ రమేష్ నాయక్, పి శ్రీనివాస్ జటావత్ గోపాల్ కేతావత్ రవి, కేతావత్ శ్రీకాంత్, కేతావత్ చాత్రు, కోర్ర చందు, కేతావత్ భాష, కేతావత్ రెడ్డి, పి లాలు బి నారాయణ ఇస్లావత్ సికిందర్, జటావత్ సజ్యా, జటావత్ పాండు నాయక్, నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుటుంబ



సభ్యులు అభిమానులు బంధువులు మిత్రులు స్నేహితులు పెద్దలు తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సింగ్, నాయకులు, తదితరులు పాల్గొని వధూవరులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు స్నేహితులు బంధువులు మిత్రులు అధికారులు అభిమానులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# 500 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడండి

- ఆర్డీవోకు ఫిర్యాదు

**కుత్బుల్లాపూర్, నవంబర్ 21 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ మండలం పెట్ బషీరాబాద్ సర్వే నెంబర్ 25(1%%2) నందు 248 ఎకరాల 500 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని మేడ్చల్ మల్కాజిగిరి ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను వివిధ వ్యక్తులు, నిర్మాణ సంస్థలు కబ్జా చేసుకుని, ప్లాట్లు వేసి ప్రజలకు అమ్ముకోవడం, ప్రభుత్వం మారిన కూడా ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని, పూర్తిస్థాయిలో సర్వే చేసి, ప్రభుత్వ భూమిని కాపాడి, ప్రజా అవసరాలకు వినియోగించాలని మల్కాజిగిరి ఆర్డిఓ కు అందించిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండలం పెట్ బషీరాబాద్ సర్వేనెంబర్ 25(1%డ%2) లో 428 ఎకరాల స్థలం కలదు, దాని నందు ప్రభుత్వ భూమిగా ప్రస్తుతం నిషేధిత జాబితాలో254 ఎకరాల స్థలము కలదు. ఈ స్థలం నందు 25/2 పోలీస్ స్టేషన్, స్కూల్, జర్నలిస్ట్ సంఘాలకు ప్రభుత్వ భూమి కేటాయింపులు చేయడం జరిగింది. మిగిలిన ప్రభుత్వ స్థలం నేషనల్ హైవే ఆనుకుని ఉండటం వల్ల కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారుల సహకారంతో గత పది సంవత్సరాల్లో దాదాపు 80 శాతం భూమిని కబ్జా చేసుకోవడమే కాకుండా ప్రభుత్వ భూమిలో చిన్న చిన్న నిర్మాణాలు, ఇంటి నెంబర్లు, జీవో 58%డ%59 అక్రమంగా రిజిస్ట్రేషన్లు జరిగినట్టు సమాచారం. అంతేకాకుండా మరీ విచిత్రమైన నేషనల్ హైవే ఆనుకొని దాదాపు 4 ఎకరాల స్థలంలో(25/1) నర్సరీ, ఫామ్హౌస్ నిర్మాణాలు జరగడమే కాకుండా కనీసం అధికారులు చర్యలు తీసుకోవడానికి కూడా భయపడుతున్నారు. గతంలో రంగారెడ్డి బండ కాలనీ నందు ప్రజలకి ప్రభుత్వ భూములు పట్టాలి ఇవ్వడం జరిగింది. మిగతా ప్రదేశాల నందు ఎలాంటి అనుమతులు, పట్టాల పంపిణీ జరగకుండా గత తొమ్మిది సంవత్సరాల





టిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో స్థానిక ఎమ్మెల్యే వివేకానంద సహకారంతో దాదాపు 50 ఎకరాల పైచిలుకు ప్రభుత్వ భూమి ఆక్రమణ కాకుండా అక్రమ నిర్మాణాలు సైతం జరిగాయన్నారు. చివరికి ప్రభుత్వ భూమిని తమ భూమిగా చెప్పుతూ ట్రాఫిక్ పోలీస్ నిర్మించిన పోలీస్ స్టేషన్ ను కూడా కూల్చివేయడం జరిగింది. అంతేకాకుండా ప్రభుత్వ భూములు దాదాపు 2 ఎకరాల ఆక్రమించుకొని అపర్ణ కన్స్ట్రక్షన్ వారు నిర్మాణం చేస్తున్నారా అనేది ప్రాథమిక సమాచారం. అంతేకాకుండా యాదిరెడ్డి బండ నందు (25/1) దాదాపు 5ఎకరాల ప్రభుత్వ స్థలం నందు గతంలో ప్రభుత్వం క్వారీ లీజ్ ఇవ్వడమే జరిగింది. అక్వారిని మొత్తం టిఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్యే అండదండలతో మొత్తం పూడ్చివేసి కబ్జా చేసి చిన్న చిన్న ఫ్లాట్లుగా చేసి పేద ప్రజలకు అమ్మకం చేయడమే కాకుండా, గత టిఆర్ఎస్ ప్రభుత్వం జీ ఓ నెంబర్ 58%డ%59 ద్వారా వందలాది ప్లాట్లు రిజిస్ట్రేషన్లు జరిగినట్టు సమాచారం. అప్పటి డిప్యూటీ కలెక్టర్ సర్వే నెంబర్ 25/1 పేట్ బషీరాబాద్ నందు జీవో నెంబర్ 58 59 పథకం ద్వారా ఎలాంటి రెగ్యులరైజేషన్ చేయకూడదని ఉత్తర్వులు( ఎల్ ఆర్ నెంబర్. ఎల్ పి /1010/2021-14 , తేదీ 30-3-2022) ఇచ్చిన ఈ సర్వే నెంబర్లు ఏ విధంగా రెగ్యులరైజేషన్ చేసి ప్రభుత్వ పట్టాలి ఇచ్చారని కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులను ప్రశ్నిస్తున్నా%శీ%? నిజమైన లబ్ధిదారులకు ఈ జీవో ద్వారా రెగ్యులరైజ్ చేయడానికి మేము సమర్థిస్తున్న దాన్ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వ భూమిని కబ్జా చేయడాని వ్యతిరేకిస్తున్నాం. సర్వేనెంబర్ 25/1 నందు నర్సరీ రెండు ఎకరాలు, గెస్ట్ హౌస్ మరో రెండు ఎకరాలు, ఇతర నిర్మాణాలు 10 ఎకరాలు, ప్రభుత్వ భూమి కొల్లగొట్టి నిర్మాణాలు జరిగాయని ఫిర్యాదుల పేర్కొన్నారు. యాదిరెడ్డి బండ నందు 5 ఎకరాలు, అపర్ణ కన్స్ట్రక్షన్ రెండెకరాలు ఆక్రమించుకొని ఆక్రమణ నిర్మాణాలు చేయడమే కాకుండా, మరికొన్ని స్థలాలు ఆక్రమించుకొని కాంపౌండ్ వాల్ చిన్న చిన్న నిర్మాణాలు చేసుకొని, ప్రభుత్వ భూమిని తమ గుప్పెట్లో పెట్టుకొని అధికారులను మేనేజ్ చేసుకుని కోర్టు కేసు వేస్తూ వాటికి సరైన కౌంటర్ రెవెన్యూ అధికారులు వేయకుండా మేనేజ్ చేస్తూ దాదాపు 500 కోట్ల విలువైన 50 ఎకరాల ప్రభుత్వము కబ్జాల గురైందంటే రెవెన్యూ అధికారుల ప్రత్యక్ష పరీక్ష సహకారం కారణంగా తెలిపారు. స్థానికంగా గత పది సంవత్సరాలు బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే వివేకానంద, వారి అనుచరులు అందరు కలిసి ప్రజాస్తిని కొల్లగొట్టారని తెలిపారు.

జర్నలిస్టులకు 25/2 ప్రభుత్వ భూమి కేటాయించింది కానీ ఇప్పటివరకు వారికి అధికారికంగా అప్పజెప్పకపోవడంతో జర్నలిస్టుల స్థలం కూడా కబ్జాకు అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించడం సిగ్గుచేటు. తక్షణమే సర్వేనెంబర్ 25/1,2 ప్రభుత్వ స్థలం 248 ఎకరాలు పూర్తిస్థాయిలో ఎడి సర్వే చేయించి సరైన అనుమతులు లేని, అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, కబ్జాదారులపై కేసు నమోదు చేసి, కోర్టు కేసు నందు సరైన కౌంటర్ నమోదు చేసి ప్రజా ఆస్తులను రక్షించి, ప్రజా అవసరాలకు వినియోగించాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, అరుణ్ రావు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ దీక్షతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది

- 29న కరీంనగర్‌లో నిర్వహించే దీక్షాదివాస్ సభకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్ రావు
- నగరంలోని సుభాష్ నగర్, అలుగునూరు ప్రాంతాల్లో పర్యటించి స్థల పరిశీలన
- కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్



**కరీంనగర్, నవంబర్ 21(నినాదం న్యూస్) :** కవులు, కళాకారులు, ఉద్యమంలో పోరాటం చేసిన ఉద్యమకారులు, నాయకులతో కరీంనగర్ నగరంలో నవంబర్ 29 న ఘనంగా దీక్షాదివాస్ కార్యక్రమం చేస్తామని కరీంనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. ఇందులో భాగంగా గురువారం రోజు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి. వి రామకృష్ణ రావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లలతో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సుభాష్ నగర్, అలుగునూరు ప్రాంతాల్లో పర్యటించారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు కరీంనగర్ లోనే దీక్షాదివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించ బోయే ఏర్పట్లలో భాగంగా రెండు చోట్లా దీక్షాదివాస్ సభ కోసం స్థల పరిశీలన చేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కేసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న నినాదంతో కరీంనగర్ నుండి నవంబర్ 29 న ఆమరణ నిరహార దీక్ష చేపట్టిన నేపథ్యంలో ఆ రోజున దీక్షాదివాస్ ను కరీంనగర్ లోనే చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీస్కుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం గత 60 సంవత్సరాలుగా పోరాటం చేసినా ఆనాటి రాజకీయ నాయకులు వారి స్వలాభం కోసం ఉద్యమాన్ని వాడుకున్న పరిస్థితులు కల్లారా చూశామని గుర్తు చేశారు. కానీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కావాలని కేసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే గొప్ప నినాదం తో ఆనాడు కరీంనగర్ జిల్లా నుండే నవంబర్ 29 న ఆమరణ నిరహార దీక్ష కోసం సిద్దిపేట బయలు దేరారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంసాల శ్రీనివాస్, నక్క పద్మ కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు కర్ర సూరి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐడీ కార్డ్స్, టై బెల్ట్ అందజేత



**జమ్మికుంట, నవంబర్ 21 (నినాదం న్యూస్) :** వీణవంక మండలంలోని గంగారం గ్రామ వాస్తవ్యులు అంకటి సురేందర్ రెడ్డి( లాయర్) జడ్.పి.హెచ్.ఎస్ గంగారం పాఠశాల విద్యార్థులకు గుర్తింపుకార్డులు, టై, బెల్ట్ లను పంపిణీ చేసి,వారి సౌజన్యతను చాటుకున్నారు.అనంతరం విద్యార్థులతో వారి అమూల్యమైన అనుభవాలను పంచుకొన్నారు. విద్యార్థులు బాగా చదువుకోనీ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.స్వగ్రామంలో ప్రభుత్వ పాఠశాలలోచదివే విద్యార్థులకు ఏదో ఒక సాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చందకళ, ఏ ఏ పీ సి చైర్మేన్ రాణి, ఎస్టియు జిల్లా బాధ్యులు శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న టీం కమిటీల నియామకం



**జమ్మికుంట, నవంబర్21 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గం తీన్మార్ మల్లన్న టీం తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు మదాం రజిని కుమార్ ఉపాధ్యక్షులు భావన ఆదేశాలనుసారం హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ కొంగంటి రాజ్ కుమార్.ఉపాధ్యక్షులు దాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులను నియమించినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. మల్లన్న టీంలో ఎన్నో సంవత్సరాల నుంచి చేస్తున్నటువంటి టీం సభ్యులను మండల అధ్యక్షులు గా ఎన్నుకోవడం జరిగిందని అందులో జమ్మికుంట మండల అధ్యక్షుడిగా నేదురు కుమార్ స్వామి,వీణవంక వినయ్ చందర్,కమలాపూర్ కోవరాజ్ సాగర్,ఇల్లందకుంట దేవరాజ్ లను నియమించడం జరిగిందని తెలిపారు... హుజురాబాద్ మండలానికి అధ్యక్షులుగా స్టేట్ టీం లో మెంబర్ చేసినటువంటి బండ రమేష్ మృతి పట్ల వారికి తీన్మార్ మల్లన్న టీం తరఫున సంతాపం తెలియజేశారు...రానున్న రోజుల్లో ప్రతి మండల గ్రామంలో కమిటీలు వేయడం జరుగుతుంది. ఇకపోతే పేదలకు అందుబాటులో ఉండేలాగా రానున్న రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గం లో క్యూ న్యూస్ కార్యాలయాన్ని కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని,తీన్మార్ మల్లన్న టీం అంటే పార్టీలకు అతీతంగా ఏప్పుడు పేద ప్రజలకు అండగాను ఎక్కడైనా కూడా అన్యాయం జరిగినా అవినీతి జరిగిన మాట్లాడుతూ అక్రమాలను అన్యాయాలను వెలికితీస్తూ తీన్మార్ మల్లన్న టీం పేదల పక్షాన ఎప్పుడు ముందు ఉంటుందని అన్నారు... ఇప్పుడు ఉన్నటువంటి మండల అధ్యక్షుడు,కొత్తగా టీంలో చేరుతున్నటువంటి సభ్యులు కూడా పేద ప్రజల తరపున నిలబడి పేద ప్రజలు తరపున కొట్లాడుతూ తీన్మార్ మల్లన్న టీం యొక్క ఆదేశాలను పాటిస్తూ పనిచేయాలని హుజురాబాద్ నియోజకవర్గం తరఫున తెలియజేస్తూ ఏదైతే రానున్న రోజుల్లో ప్రతి గ్రామంలో ప్రతి గడపలో తీన్మార్ టీం సభ్యుడు ఉండేలాగా కార్యాచరణ తీసుకోబడుతుందని తెలిపారు.

## అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు బంద్ చెయ్ ట్విట్టర్ టిల్లు

- అధికారులపై దాడి అత్యంత దుర్మార్గం
- రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పొద్దా
- నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించొద్దా
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, నవంబర్ 21(నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడు లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి పనులు చేపడుతుంటే ట్విట్టర్ టిల్లు అమాయక ప్రజలను రెచ్చగొడుతూ కుట్ర పన్నుతూ వాటిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మండిపడ్డారు. రైతుల అభిప్రాయం తెలుసుకునేందుకు లాగచర్లకు వెళ్లిన కలెక్టర్, ప్రభుత్వ అధికారులపై కిరాయి, మూకలు రౌడీలు దాడి చేయడం అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు. రైతుల అభిప్రాయం తెలుసుకునేందుకే వెళితే అత్యంత దుర్మార్గంగా దాడి చేయడం సరైంది కాదన్నారు. ఇలాంటి ఘటనలు ఆఫ్రికాలోని బనానా రిపబ్లిక్ లాలో కూడా చోటు చేసుకోవని తెలిపారు. గురువారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో పెద్ద ఎత్తున పరిశ్రమలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నదని పేర్కొన్నారు. ఇక్కడి యువతకు ఉద్యోగ కల్పన చేయవద్దా. పరిశ్రమలు నెలకొల్ప వద్దా అభివృద్ధి పనులు చేయకూడదా అని కేటీఆర్ ను ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులపై అత్యంత దుర్మార్గంగా దాడి చేయడం సరైనది కాదని, ఇలాంటి విష సంస్కృతిని బీఆర్ఎస్ నేత కేటీఆర్ ప్రోత్సహించవద్దని హితవు పలికారు. ఇది మంచి పద్ధతి కాదని, ఇలాగే చేస్తూ ఉంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.
1200 ఎకరాల్లో పరిశ్రమ ఏర్పాటుచేసి అక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తుంటే, రాష్ట్రంలో అభివృద్ధి పనులను అడ్డుకుంటూ అభివృద్ధి కంటకులుగా బీఆర్ఎస్ నేతలు మారవద్దని, ప్రజలే మీకు గట్టి గుణపాఠం చెప్తారని వెలిచాల రాజేందర్ రావు హెచ్చరించారు.

## అంగన్‌వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్




**జగిత్యాల, నవంబర్ 21(నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలం మహితపూర్ అంగన్ వాడి సెంటర్ ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు సంబంధించిన రిజిస్టర్ నమోదు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. 3-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలు ఎంతమంది ఉన్నారు, వారు రోజు వస్తున్నారా అని వారి అటెండెన్స్ వివరాలను కలెక్టర్ అడగడం జరిగింది.. రోజు వారికి ఇచ్చే ఆహార మెనూను, వయస్సుకు తగ్గట్టుగా పొడవు, బరువు ఉన్నారా అని తెలుసుకున్నారు.పిల్లలకు పౌష్టిక ఆహారం మరియు బాలామృతం ఇస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అంగన్ వాడి సెంటర్లో గర్భిణీలు, బాలింతలు ఎంతమంది ఉన్నారు, వారికి సంబంధించిన వివరాలను, వారికి పంపిణీ చేసే పౌష్టికహారం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహితపూర్ గ్రామంలో నర్సరీ ని సందర్శించారు.ప్రజలకు ఉపయోగపడే పండ్ల మొక్కలు, పూల మొక్కలు పెంచాలని సూచించడం జరిగింది. కలెక్టర్ వెంట, ఆర్డీవో మధుసుధన్ ,ఈ ఈ ప్రేమ అబ్దుల్ రహమాన్, ఎమ్మార్వో, ఎంపీడీవో, పీఓ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోషక ఆహారంపై విద్యార్థులకు అవగాహన



**జమ్మికుంట, నవంబర్21(నినాదం న్యూస్) :** వీణవంక మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో మాలన్యూట్రియన్ గురించి అవగాహన పెంచడం పిల్లల ఆరోగ్యం అభివృద్ధికి అత్యంత ముఖ్యమైనదని మల్లారెడ్డి విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ విద్యార్థులు అన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లో మాలన్యూట్రిషన్ శరీరంలో పోషకాల కొరత, అది వారి శారీరిక, మానసిక మేధోబుద్ధి అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు..పోషకాల కొరత పిల్లలు తగిన ఆహారం తినకపోతే వారికి కొవ్వు, ప్రోటీన్, విటమిన్లు ఖనిజాలు అవసరం కాదని ఇది దెబ్బతినడానికి, ఎదగకపోవడానికి, చురుకైన అభివృద్ధికి అడ్డంకిగా మారుతుందని తెలిపారు..అందుబాటులో ఉన్న ఆహారం తక్కువగా ఉండటం లేదా పేదరికం కారణంగా ఆహారం లేకపోవడం పిల్లల మాలన్యూట్రియన్ కు కారణాలు అవుతాయి... పిల్లల్లో శారీరిక అభివృద్ధి, మేధోబుద్ధి, రోగ నిరోధక శక్తి తగ్గడం, చావు కూడా దారితీస్తుందని,సరైన ఆహారాన్ని అందించడం,తల్లిపాలు పెంచడం, పోషకాలు అవసరమైనప్పుడల్లా ఇవ్వడం, పిల్లలకు పర్యావరణ ఆరోగ్య సేవలను అందించడం పిల్లలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు ఇవ్వాలంటే మాలన్యూట్రిషన్ గురించి తల్లిదండ్రులకు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అన్నపూర్ణ,యూనివర్సిటీ విద్యార్థులు రుచిత, మ్యారి, షారోన్, పద్మాజా రెడ్డి, మానస, నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాస రచన పోటీలలో పారమిత విధ్యార్థుల జయకేతనం



**కరీంనగర్, నవంబర్ 21(నినాదం న్యూస్) :** ఇటీవల గ్రంధాలయ వారోత్సవాల సంధర్భంగా కరీంనగర్ జిల్లా గ్రంధాలయంలో నిర్వహించిన పోటీలలో స్థానిక పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.సాన్విత వ్యాస రచన పోటీలో ప్రథమ బహుమతి, ఎమ్. సాయి అన్ష చిత్రలేఖనం పోటీలో తృతీయ బహుమతి కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సంధర్భంగా ఈ నెల 14 నుడి 20 వరకు కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంధాలయం వారి అధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీలో 9వ తరగతి చదువుతున్న బి.సాన్విత ప్రథమ, చిత్రలేఖనం పోటీలో 7 వ తరతి చదువుతున్న ఎమ్. సాయి అన్ష తృతీయ స్థానాలను సాధించినందుకు పారమిత పాఠశాల చైర్మన్ డా: ఇ. ప్రసాద్ రావ్ అభినందించారు. ఈ సంధర్భంగా వ్యాసరచన పోటీలో గెలుపొందిన విధ్యార్థులను పారమిత పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్, హనుమంతరావు, టి. యస్వి.రమణ, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్ సమన్వయకర్తలు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఓటర్ నమోదు సవరణలకు ప్రత్యేక క్యాంపు



**జమ్మికుంట, నవంబర్21 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలంలోని 18 సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటర్ గా నమోదు చేసుకొనుటకు, ఓటర్ జాబితాలో చేర్పులు మార్పులు తొలగింపులు సవరణకై భారత ఎన్నికల సంఘం వారి ఆదేశానుసారం ప్రత్యేక క్యాంపును రెండు రోజులు ఏర్పాటు చేసినట్లు జమ్మికుంట తహశీల్దార్ రమేష్ బాబు తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1జనవరి2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు క్రొత్త ఓటర్లుగా నమోదు చేయుటకు,ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులు, సవరణలకై ఎన్నికల సంఘం వారి ఫారం 6, 7, 8, క్లెయిమ్ లు దరఖాస్తు చేయుటకు 23,24నవంబర్2024 రెండు రోజులు పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపైన్ డేస్ నిర్వహిస్తున్నామని తెలిపారు.. సంబంధిత బి ఎల్ ఓ పోలింగ్ కేంద్రాలలో ఉదయం10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు...

## పట్టభద్రుల ప్రతినిధిగా మండలిలో సమస్యలు పరిష్కరిస్తా

- నిరుద్యోగ నిర్మూలనకు మొదటి ప్రాధాన్యత
- ఆర్మూరు పట్టణంలో ఎమ్మెల్సీ అభ్యర్థి విస్తృత ప్రచారం



**కరీంనగర్, నవంబర్ 20(నినాదం న్యూస్) :** రానున్న పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే నిరుద్యోగ నిర్మూలనకు మొదటి ప్రధాన్యతను ఇస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేసారు.గురువారం ఆర్మూర్ పట్టణంలో పలువురు పట్టభద్రులను, న్యాయవాదులను కలసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు పలుకలాని కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చాలాచోట్ల కోర్టులకు పక్క భవనాలు లేక, అద్దె భవనాల్లో కొనసాగు తున్నాయని.. తాను ఎమ్మెల్సీగా గెలిచిన తరువాత అన్ని కోర్టులకు పక్క భవనాలను నియమిస్తామని అన్నారు.న్యాయవాద వృత్తి లోకి కొత్తగా వస్తున్న యువ న్యాయవాదులకు 5వేల గౌరవ వేతనం తో పాటు న్యాయవాదుల ప్రధాన డిమాండ్ అయిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుతో పాటు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇప్పించెందుకు కృషి చేస్తానని అన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా 317 జీవో ద్వారా ఎంతోమంది ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇతర ప్రాంతాల్లో ఉద్యోగం చేస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. వారి స్థానికతను దృష్టిలో ఉంచుకొని సొంత జిల్లాలకు బదిలీ అయ్యేవిధంగా కృషిచేసి వారికి బాసటగా నిలుస్తానని వెల్లడించారు..రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ బేసిక్, అవుట్ సోర్సింగ్, గెస్ట్ లెక్షరర్లకు ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 010 పద్దు ద్వారా వేతనాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన జాబు క్యాలెండర్ అమలు అయ్యేవిధంగా కృషి చేస్తానని ప్రభుత్వంలోని వివిధ రంగాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులతో పాటు, మినిమమ్ బేసిక్ శాలరీ అందించేందుకు కృషిచేస్తానని అన్నారు. ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యానికి గత కొన్ని నెలలుగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదలకు సహకరిస్తానని అన్నారు ఓటు నమోదు చేసుకొని పట్టభద్రులకు కోసం నవంబర్ 23 నుండి డిసెంబర్ 09 వరకు ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించిందని ప్రతి పట్టభద్రుడు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే పట్టభద్రుల ప్రతినిధిగా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

## హోదా ఉన్నా లేకపోయినా నిరుపేదల హక్కుల పరిరక్షణనా బాధ్యత - జీవన్ రెడ్డి


- రాజకీయ పార్టీలకు కాంగ్రెస్ తల్లి లాంటిది
- ఇందిరా భవన్‌లో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం
- మత్స్యకారులతో కలిసి కేక్ కట్ చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి
- జీవన్ రెడ్డికి చేపలు అందజేసిన చేసిన మత్స్య కారులు



**జగిత్యాల, నవంబర్ 21(నినాదం న్యూస్):** హోదా ఉన్నా లేకపోయినా నిరుపేదల హక్కుల పరిరక్షించడం నా బాధ్యత అని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి తెలిపారు. ప్రపంచ మత్స్య కారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల మత్స్యకారులు గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు.మత్స్యకారుల వల, చేపలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని నిర్వహించారు.కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ చేప పౌష్టిక ఆహారంగా ఆరోగ్యం చేకూర్చుతుందని పేర్కొన్నారు. చేప నాకు ఇష్టమైన ఆహారం అని, చేపల వృత్తిని ప్రోత్సహించేలా చెరువులు, కుంటల పై చేపలు పట్టే అధికారం ఆ గ్రామ మత్స్యకారుల అధికారం కల్పించినట్లు వెల్లడించారు.చెరువులో నీరు ఉన్నంత కాలం మత్స్యకారుల సహకార సంఘానికి మాత్రమే అధికారం ఉంటుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి చెరువులు, కుంటలు పునరుద్ధరించాలని ఆలోచన తో హైడ్ర తెరపైకి తీసుకువచ్చారన్నారు.అక్రమ నిర్మాణాలు తొలగించడంతోపాటు చెరువులు పునరుద్ధరించడం, చెరువులను రెవెన్యూ అధికారులు సంరక్షించాలని సూచించారు. బఫర్ జోన్లో నిర్మించిన అక్రమ నిర్మాణమే అవుతుందన్నారు.చెరువులు మురికి నీరు నిల్వ చేసేందుకు కాదు.రైతులకు సాగు నీరు అందించేందుకు, మత్స్య కారులకు చేపల వృత్తి ప్రోత్సహించేందుకు అని అన్నారు.మూసి నది పరీవాహక నివాసితులకు పునరావాసం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు.మూసి నది పునరుజ్జీవం చేయడంలో చెక్ డ్యాం నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. కుల వృత్తులకు ప్రోత్సాహం అందించాలని అన్నారు.కుల వృత్తులకు పరిరక్షించుకుంటూ, విద్యా అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్సీ తెలిపారు.కుల గణనలో జనాభాకు అనుగుణంగా సంక్షేమ పథకాలు అందించవచ్చన్నారు. ప్రాజెక్టులను జవహర్ లాల్ నెహ్రూ ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించారని గుర్తు చేశారు.ఇందిరా గాంధీ భారతదేశ సమగ్రత కోసం ప్రాణాలు త్యాగం చేశారని అన్నారు.చివరి రక్తం బొట్టు వరకు దేశ సమగ్రత కోసం పాటుపడ్డారని అన్నారు.చెరువులు, కుంటలు పై మత్స్యకారులకు ఇందిరా గాంధీ హక్కులు కల్పించిందన్నారు. నాలుగు దశాబ్దాలుగా మత్స్యకారులతో అనుబంధం ఉందన్నారు.ధర్మ సముద్రం లో చేపలు పెంచేందుకు మత్స్య కారులకు హక్కులు కల్పించినట్లు జీవన్ రెడ్డి గుర్తు చేశారు.దేశంలో ఎక్కడా లేనప్పుడు జగిత్యాలలో చేపల మార్కెట్ ఏర్పాటు చేసినట్లు వివరించారు.చింతకుంట చెరువులో ఎకరం పన్నెండు గుంటల భూమి ఇచ్చిన అండగా నిలిచినట్లు చేప్పుకున్నారు.దళితులు ఉన్నచోట ప్రభుత్వ భూములు ఉన్న చోట హక్కులు కల్పించినట్లు తెలిపారు.చెరువులో గుర్రపు డెక్క తొలగించేందుకు నిధులు కేటాయిస్తామని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.చెరువులు కుంటలు శుద్ధి చేసే విధంగా సీఎం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక గంగపుత్ర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గురుకులాలకు పెంచిన మెనూ అమలు చేయడం హర్షణీయం

- సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు ధన్యవాదాలు
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవ రత్న అవార్డు గ్రహీత మొగురం.రమేష్




**కరీంనగర్, నవంబర్ 21(నినాదం న్యూస్) :** ఎస్సీ గురుకులాలు,బి సి, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మెనూ అమలవుతు న్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవ రత్న పురస్కార్ అవార్డు గ్రహీత , ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మొగురం రమేష్ ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత 16 ఏండ్లు గా ప్రభుత్వాలు గురుకుల హాస్టల్స్, సంక్షేమ హాస్టళ్లకు సంబంధించిన మెనూ పెంచలేదన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెంచడం చాలా హర్షనీయమన్నారు. పెంచిన మెనూ ను అమలు చేయిస్తున్న ముఖ్యమంత్రి కి , డిప్యూటీ సీఎం కు తల్లిదండ్రులము రుణపడి ఉంటామన్నారు.

## ఏఎంసీ చైర్మన్ దంపతులకు ఘన సన్మానం



**జమ్మికుంట, నవంబర్ 21 (నినాదం న్యూస్) :** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన పుల్లూరి స్వప్న సదానందం ను సన్మానించిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి రాచపల్లి సాగర్ మాట్లాడుతూ, మొట్టమొదటిసారి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దళిత మహిళకు దక్కడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. పుల్లూరి స్వప్న సదానందం నియాభాకానికి సహకరించిన నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌లకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో వ్యాపారులకు రైతులకు వారధిల పనిచేసి వారికి అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పి నరేష్ జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యమూ ప్రధానమే!



మానసిక ఆరోగ్యానికి మన జీవితంలో నాణ్యతకు సంబంధం ఉంటుంది. ఇది సవాళ్లను, ఒత్తిళ్లను తట్టుకునేలా మనల్ని సన్నద్ధం చేస్తుంది. మనసు సానుకూలంగా ఉంటే మనం సంతోషంగా ఉంటాం. పనిలో ఉత్పాదకత పెరుగుతుంది. భావోద్వేగాలు కూడా అదుపులో ఉంటాయి. మెరుగైన మానసిక ఆరోగ్యం కోసం అనుసరించాల్సిన పది మార్గాల గురించి తెలుసుకుందాం.

**పెంపుడు జంతువుల పాత్ర**

మానసిక ఆరోగ్యంలో పెంపుడు జంతువులు కూడా తమవంతు పాత్ర పోషిస్తాయి. పెంపుడు జంతువుల వల్ల సురక్షితంగా ఉన్నామన్న భావన కలుగుతుంది. ఒంటరిగా ఉన్నామనే భావన తగ్గిపోతుంది. వాటి చేష్టల కారణంగా సంతోషం కలుగుతుంది.పిల్లలు పెద్దలతో రోజూ కాసేపు పెద్దలతో మాట్లాడటం, పిల్లల్ని చదివించడం, ఆడించడం వల్ల కూడా మానసిక ఆరోగ్యంపై ప్రభావం సానుకూలంగా ఉంటుంది.

**నిద్రతో హాయి...**

రాత్రిళ్లు నాణ్యమైన నిద్ర కూడా మానసిక ఆరోగ్య సంక్షేమానికి కీలకంగా నిలుస్తుంది. ఎనిమిది గంటల నిద్రతో శరీరంలో ఒత్తిడి స్థాయిలు తగ్గిపోతాయి. తగినంత నిద్ర లేకపోతే మాత్రం ఒత్తిడిని నియంత్రించుకోవడం కష్టమైపోతుంది. వర్తమానాన్ని అర్థం చేసుకుని ఎరుకతో ఉండటం వల్ల ఒత్తిళ్ల నుంచి త్వరగా కోలుకుంటాం. మైండ్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ ప్రక్రియలను అనుసరించడం ద్వారా మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు. మీతో మీరు ఉరుకులు పరుగుల జీవితంలో ఒక్కోసారి ఊపిరి తీసుకోవడమూ మర్చిపోతాం. కాసేపు కూడా సంతోషంగా గడపలేని పరిస్థితి ఉంటుంది. దీంతో ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి, రోజులో కాసేపు మీకంటూ కొంత సమయం కేటాయించుకోవాలి.

రాతతో సాంత్వన

ఒత్తిడిగా అనిపించినప్పుడు.. ఏకాంతంగా కూర్చుని మీ ఆలోచనలను ఓ నోట్‌ప్యాడ్‌లో రాసుకోవాలి. ఇలా చేస్తే మనసులో గందరగోళం చెదిరిపోతుంది. ఆలోచనలు దారిలోకి వస్తాయి. అంతేకాదు.. జర్నల్ రాయడం వల్ల ఒంటరితనం భావన దూరమైపోతుంది.

పుస్తక పఠనం

ఒత్తిడి నుంచి బయటపడటానికి మంచి మార్గం పుస్తక పఠనం. వార్తాపత్రికలు, క్లాసిక్స్, కామిక్స్, స్ఫూర్తిదాయకమైన పుస్తకాలు చదవడం మంచిది.

పది నిమిషాల నడక ఒత్తిడి మీపై ఆధిపత్యం చలాయిస్తున్నప్పుడు ఓ పది నిమిషాల నడకతో దాన్నుంచి బయటపడొచ్చు. నడక మన శరీరంలో ఫీల్ గుడ్ హార్మోన్లు విడుదల కావడానికి దోహదపడుతుంది. కుంగుబాటు, ఆందోళనను దూరం చేస్తుంది.మీకంటూ ప్రత్యేకమైన సృజనాత్మక కార్యక్రమంలో మునిగిపోవాలి. దీంతో మీ మూడ్, సంతోషం మీద సానుకూల ప్రభావం పడుతుంది.

# కళ్ల కింద ఏర్పడే డార్క్ సర్కిల్స్‌ను తగ్గాలంటే...



కళ్ల కింద ఏర్పడే డార్క్ సర్కిల్స్‌ను తగ్గించే అద్భుతమైన ఆయుర్వేద చిట్కా..! ప్రస్తుత తరుణంలో చాలా మందికి డార్క్ సర్కిల్స్ అనేవి ఏర్పడుతున్నాయి. స్త్రీలే కాదు పురుషులు కూడా ఈ సమస్య బారిన పడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అయితే ఆఫీసుల్లో పని ఒత్తిడి అధికంగా ఉండడంతోపాటు రాత్రి సరిగ్గా నిద్రలేకపోవడం.. ఈ రెండింటినీ డార్క్ సర్కిల్స్ వచ్చేందుకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. ప్రస్తుత తరుణంలో చాలా మందికి డార్క్ సర్కిల్స్ అనేవి ఏర్పడుతున్నాయి. స్త్రీలే కాదు పురుషులు కూడా ఈ సమస్య బారిన పడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అయితే ఆఫీసుల్లో పని ఒత్తిడి అధికంగా ఉండడంతోపాటు రాత్రి సరిగ్గా నిద్రలేకపోవడం.. ఈ రెండింటినీ డార్క్ సర్కిల్స్ వచ్చేందుకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. అయితే కళ్ల కింద నల్లని వలయాలు వస్తే చాలా మంది అనేక రకాల మార్గాలను ఇప్పటికే అనుసరించి ఉంటారు. ఖరీదైన చికిత్సలను కూడా ప్రయోగించి ఉంటారు. కానీ ఏవి వాడినా ఉపయోగం లేనట్టయితే ఇప్పుడు మేం చెప్పబోయే ఓ చిట్కాను పాటించండి. దీంతో కళ్ల కింద ఏర్పడే నల్లని వలయాలను తగ్గించుకోవచ్చు.

రెండే రెండు పదార్థాలు చాలు..

కేవలం రెండే రెండు పదార్థాలను ఉపయోగించి మీరు ఒక పేస్ట్‌ను తయారు చేయాల్సి ఉంటుంది. దీన్ని కళ్ల కింద అప్లై చేస్తే చాలు వారం రోజుల్లోనే కచ్చితంగా మీకు తేడా కనిపిస్తుంది. ఇక ఈ చిట్కాలో వాడే పదార్థాలు రెండు కూడా సహజసిద్ధమైనవే. అందువల్ల మీకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ భయం కూడా లేదు. ఇక ఈ చిట్కాకు ఏమేం పదార్థాలు కావాలో, దీన్ని ఎలా ఉపయోగించాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**జాజికాయ..**

కళ్ల కింద నల్లని వలయాలను తగ్గించుకోవడం కోసం మీకు కేవలం రెండే రెండు పదార్థాలు అవసరం అవుతాయి. ఒకటి జాజికాయ, రెండు ఆముదం. ఎన్నో వేల ఏళ్ల నుంచే జాజికాయను ఆయుర్వేదంలో ఎంతో ముఖ్యంగా ఉపయోగిస్తున్నారు. జాజికాయలను ఆరోగ్యం కోసమే కాకుండా అందం కోసం కూడా ఆయుర్వేదంలో ఉపయోగిస్తున్నారు. జాజికాయల్లో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మానికి ఎంతో మేలు చేస్తాయి. జాజికాయల్లో టానిన్స్ ఉంటాయి. ఇవి చర్మాన్ని టైట్‌గా మారుస్తాయి. దీంతోపాటు డార్క్ సర్కిల్స్‌ను తగ్గిస్తాయి. అలాగే ముఖంపై ఉండే నల్లని మచ్చలను కూడా తొలగిస్తాయి.

**ఆముదం..**

ఇక ఆముదంలో రిసినోలిక్ యాసిడ్ ఉంటుంది. ఇది చర్మానికి కాంతిని ఇస్తుంది. చర్మం కింద రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. అలాగే కళ్ల కింద ఏర్పడే వాపులను తగ్గించడంతోపాటు డార్క్ సర్కిల్స్‌ను నయం చేస్తుంది. ఇక ఈ రెండు పదార్థాలను ఎలా వాడాలో ఇప్పుడు తెలుసుకుందాం. ముందుగా ఒక రాయి తీసుకుని దాని మీద కొద్దిగా ఆముదం వేయాలి. అనంతరం అందులో జాజికాయను ఉంచి గంధం అరగదీసినట్లు తీయాలి. తరువాత ఏర్పడే మిశ్రమాన్ని సేకరించి కళ్ల కింద నల్లని వలయాలపై రాయాలి. 15 నిమిషాలు ఆగాక గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. అయితే మంచి ఫలితాలు రావాలంటో ఈ చిట్కాను వారంలో కనీసం 3 సార్లు అయినా ఉపయోగించాలి. అలాగే రాత్రి పూట ఈ మిశ్రమాన్ని డార్క్ సర్కిల్స్‌పై అప్లై చేసి ఉదయం కడిగేస్తే ఇంకా మంచి ఫలితం వస్తుంది.

**ఈ సూచనలు తప్పనిసరి..**

ఈ విధంగా ఈ చిట్కాను పాటించడం వల్ల కళ్ల కింద ఏర్పడే నల్లని వలయాలను తగ్గించుకోవచ్చు. ఈ మిశ్రమం ముఖంపై ఏర్పడే నల్లని మచ్చలకు కూడా పనిచేస్తుంది. దీన్ని రాస్తుంటే నల్లని మచ్చలు కూడా తగ్గుతాయి. అయితే ఈ చిట్కాను పాటించడంతోపాటు రోజుకు కనీసం 7 నుంచి 8 గంటల పాటు నిద్రించడం, ఫోన్ లేదా కంప్యూటర్, టీవీ వంటి వాటిని తక్కువగా ఉపయోగించడం, ఒత్తిడిని తగ్గించుకోవడం వంటి సూచనలు పాటిస్తే ఇంకా త్వరగా డార్క్ సర్కిల్స్ మాయమవుతాయి. ముఖం కాంతివంతంగా మారుతుంది.

# చలికాలంలో రోజూ గుప్పెడు పల్లీలను తినడం మరిచిపోకండి..!



చలికాలంలో సహజంగానే అందరూ శరీరాన్ని వెచ్చగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. అందులో భాగంగానే శరీరంలో వేడిని పుట్టించే ఆహారాలను తీసుకుంటుంటారు. దీంతోపాటు ఉన్ని దుస్తులను కూడా ధరిస్తుంటారు. అయితే కొన్ని రకాల ఆహారాలను మాత్రం చలికాలంలో తప్పనిసరిగా తీసుకోవాల్సిందే. ఇవి శరీరాన్ని వెచ్చగా ఉంచడమే కాదు, మనకు ఈ సీజన్‌లో అవసరం అయిన పోషణను అందిస్తాయి. ఇమ్యూనిటీని పెంచుతాయి. ఇక చలికాలంలో తినాల్సిన అతి ముఖ్యమైన ఆహారాల్లో పల్లీలు కూడా ఒకటి. పల్లీలు అంటే చాలా మంది ఇష్టంగానే తింటుంటారు. కానీ వీటిని ఈ సీజన్‌లో తినడం వల్ల మనం ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. పల్లీలను చలికాలంలో తింటే మనకు ఎంతో మేలు జరుగుతుంది.

బద్దకం..

చాలా మంది చలికాలంలో బద్దకంగా ఉంటారు. పనిచేయాలంటే ఉత్సాహం ఉండదు. అలాంటప్పుడు కాసిన్ని పల్లీలను తినాలి. దీంతో శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా మారుతారు. చురుగ్గా పనిచేస్తారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో పల్లీలను ఉడకబెట్టి తింటే రోజంతటికీ కావల్సిన శక్తి, పోషకాలు లభిస్తాయి. దీంతో రోజంతా ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట అనేవి ఉండవు. కనుక పల్లీలను చలికాలం తింటే బద్దకాన్ని పోగొట్టుకోవచ్చు.

పల్లీలను తినడం వల్ల మనకు విటమిన్ ఇ లభిస్తుంది. ఇది మన శరీరంలో ఇమ్యూనిటీని పెంచుతుంది. చలికాలంలో మనకు సహజంగానే దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు, ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. కానీ పల్లీలను రోజూ గుప్పెడు తింటే ఈ సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆస్తమా ఉన్నవారికి సైతం పల్లీలు ఎంతో మేలు చేస్తాయి.

చర్మ సంరక్షణకు..

చలికాలంలో మన చర్మం పగులుతుంది. కానీ పల్లీలను తింటుంటే చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. చర్మం పగలకుండా నిరోధించవచ్చు. పల్లీలలో ఉండే విటమిన్ ఇ చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది చలికాలంలో చర్మాన్ని తేమగా ఉంచుతుంది. దీంతో చర్మం మృదువుగా మారి పగలకుండా ఉంటుంది. చర్మానికి రక్షణ లభిస్తుంది. చర్మంలో సహజసిద్ధమైన కాంతి పెరుగుతుంది. పల్లీలలో మన శరీరానికి ఎంతో అవసరం అయిన మెగ్నిషియం, ఫాస్ఫరస్, జింక్ ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు పల్లీలను తింటుంటే త్వరగా కోలుకోవచ్చు.

## మీరు రోజూ తాగే టీలో వీటిని కలిపి తాగండి.. ఎంతో మేలు చేస్తాయి..!



రోజూ ఉదయాన్నే చాలా మందికి టీ తాగడం అలవాటు ఉంటుంది. ఉదయాన్నే చల్లని వాతావరణంలో వేడిగా గొంతులోకి టీ వెళ్తుంటే వచ్చే మజాయే వేరు. చాలా మంది ఉదయం బెడ్ టీతోనే తమ రోజును ప్రారంభిస్తుంటారు. చాయ్ లవర్స్ చాలా మందే ఉంటారు. వీరు రోజుకు ఐదారు కప్పులను అలవోకగా తాగుతుంటారు. అయితే టీని తయారు చేసేటప్పుడు అందులో ఈ పదార్థాలను కలిపి అనంతరం తయారయ్యే టీని తాగితే ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు. టీ తయారీలో ఈ ఆహారాలను ఉపయోగించడం వల్ల టీని తాగితే ఇంకా ఎక్కువ లాభం ఉంటుంది. ఇక ఆ పదార్థాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**అల్లం..**

మీరు తయారు చేసే టీలో అల్లం కలిపి వాడండి. అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. అలాగే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు కూడా అల్లంలో ఉంటాయి. ఈ క్రమంలోనే అల్లం కలిపిన చాయ్‌ని తాగితే జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. గొంతు సమస్యలు తగ్గుతాయి. గొంతులో నొప్పి, మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో ఈ సీజన్‌లో వచ్చే దగ్గు, జలుబు, ఆస్తమా వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**యాలకులు..**

టీ తయారు చేసేటప్పుడు అందులో కొన్ని యాలకులను కలిపి టీ తయారు చేయండి. ఈ టీలో ఎన్నో ఎసెన్షియల్స్ ఉంటాయి. యాలకుల్లో ఎన్నో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా యాలకుల్లో ఉండే రైబోఫ్లేవిన్, నియాసిన్‌లతో నోటి సమస్యలు తగ్గుతాయి. నోట్లో పుండ్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ టీ చక్కని వాసనను కలిగి ఉండడమే కాదు జీర్ణశక్తిని సైతం పెంచుతుంది. అలాగే అసిడిటీని కూడా తగ్గిస్తుంది.

**దాల్చిన చెక్క..**

టీ తయారు చేసే సమయంలో అందులో దాల్చిన చెక్కను వేసి కూడా టీ పెట్టుకోవచ్చు. దాల్చిన చెక్కలో సినమాల్డిహైడ్, యాంటీ ఆక్సిడెంట్లు, పాలిఫినాల్స్ ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. డయాబెటిస్‌ను అదుపులో ఉంచుతాయి. అలాగే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పనితీరు మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. మీరు తయారు చేసే టీ లో తులసి ఆకులను వేసి కూడా టీ పెట్టుకోవచ్చు. తులసి ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. అలాగే ఈ ఆకుల్లో విటమిన్ సి కూడా ఎక్కువగానే ఉంటుంది. తులసి ఆకులు వేసి తయారు చేసిన టీని తాగితే ఇమ్యూనిటీ పెరుగుతుంది. శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది

టీలో పసుపు వేసి టీ తయారు చేసి కూడా తాగవచ్చు. పసుపులో కర్‌క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది.

## మార్కెట్

## యూఎస్ కోర్టులో అభియోగాలు నిరాధారం..

**-కొట్టిపారేసిన అదానీ గ్రూప్..!**




అమెరికా కోర్టులో తమపై దాఖలైన అభియోగాలను గౌతం అదానీ సారథ్యంలోని అదానీ గ్రూప్ తోసిపుచ్చింది. సౌర విద్యుత్ దక్కించుకోవడానికి అదానీ గ్రూప్ ఎగ్జిక్యూటివ్‌లు ముడుపులు ఇవ్వడానికి ప్రయత్నించారని అదానీ గ్రూపుపై అమెరికాలోని న్యూయార్క్ కోర్టులో అభియోగాలు నమోదయ్యాయి. అయితే, తమ గ్రూపుపై అమెరికా ప్రాసిక్యూటర్ల ఆరోపణలు నిరాధారం అని అదానీ గ్రూపు పేర్కొంది. భారత చట్టాలకు లోబడి తమ గ్రూప్ నడుచుకుంటున్నదని వెల్లడించింది. యూఎస్ ప్రాసిక్యూటర్ల అభియోగాలపై న్యాయపరంగా ముందుకు వెళ్లడానికి గల అవకాశాలను పరిశీలిస్తున్నట్లు వివరించింది. సౌర విద్యుత్ ప్రాజెక్టులను దక్కించుకోవడం కోసం భారత్ అధికారులకు సుమారురూ.2,200 కోట్ల ముడుపులు ఇవ్వజూపిందన్న ఆరోపణలు వచ్చాయి. సౌర విద్యుత్ ప్రాజెక్టుల విషయమై ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చారని అమెరికాలోని న్యూయార్క్ కోర్టులో అభియోగాలు రికార్డయ్యాయి. గౌతం అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీతోపాటు ఏడుగురిపై కేసులు నమోదు చేసినట్లు అమెరికా అధికారులు తెలిపారు. దీంతో దేశీయ స్టాక్ మార్కెట్లలో అదానీ గ్రూప్ స్టాక్స్ భారీగా పతనం అయ్యాయి. దీనిపై రాజకీయంగా కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. తమ గ్రూపుపై అవి కేవలం నేరారోపణలు మాత్రమేనని అదానీ గ్రూప్ ప్రతినిధి తెలిపారు. దోషులుగా రుజువయ్యే వరకూ నిందితులను నిర్దోషులుగా భావించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. పాలనా వ్యవహారాలతోపాటు, పారదర్శకత విషయంలోనూ అదానీ గ్రూప్ అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్నదన్నారు. తాము కార్యకలాపాలు నిర్వహించే ప్రతి చోటా వీటిని పాటిస్తున్నామన్నారు. చట్టాలను గౌరవిస్తున్నందున యూఎస్ కోర్టులో వచ్చిన నేరారోపణల విషయమై వాటాదారులు, భాగస్వాములు, ఉద్యోగులు ఆందోళన చెందనవసరం లేదని అదానీ గ్రూప్ తెలిపింది.

# అదానీపై యూఎస్ కేసు ఎఫెక్ట్..


**-రూ.5.27 లక్షల కోట్లు మదుపర్ల సంపద ఆవిరి..!**




అదానీ గ్రూప్ స్టాక్స్ పతనం ప్రభావంతో గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లలో మదుపర్లు రూ.5.27 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయారు. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 422.59 పాయింట్లు (0.54 శాతం) కోల్పోయి 77,155.79 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో బీఎస్ఈ సెన్సెక్స్ 775.65 పాయింట్లు నష్టపోయి 76,802.73 పాయింట్ల కనిష్టానికి చేరుకున్నది. ఫలితంగా బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.5,27,767.57 కోట్లు నష్టపోయి రూ.4,25,38,908.01 (5.04 లక్షల కోట్ల డాలర్లు) కోట్లకు పడిపోయింది. సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఆమోదించేందుకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అధికారులకు సుమారు రూ.2200 కోట్ల ముడుపులు ఇచ్చారని యూఎస్ న్యూయార్క్ కోర్టులో గౌతం అదానీపై కేసు నమోదు కావడంతో అదానీ పోర్ట్స్ షేర్ 13.53 శాతం నష్టపోయింది. అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ పోర్ట్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ భారీగా పతనం అయ్యాయి. వీటితోపాటు ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), ఐటీసీ, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్ సర్వ్ భారీగా నష్టపోయాయి. మరోవైపు పవర్ గ్రిడ్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, కోటక్ మహీంద్రా బ్యాంకు లాభ పడ్డాయి. ఇదిలా ఉంటే విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు మంగళవారం రూ.3,411.73 కోట్ల విలువైన షేర్లు విక్రయించడం కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలహీన పరిచింది.బీఎస్ఈ స్మాల్ క్యాప్ -100 0.67 శాతం, బీఎస్ఈ మిడ్ క్యాప్-100 0.37 శాతం నష్టపోయాయి. ఇక బీఎస్ఈ సర్వీసెస్ 4.14 శాతం, యుటిలిటీస్ 3.16 శాతం, కమొడిటీస్ 1.55 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ 1.45 శాతం, విద్యుత్ 1.34 శాతం, ఆటో 0.91 శాతం నష్టపోయాయి. మరోవైపు ఐటీ, రియాల్టీ, టెక్ ఇండెక్సులు లాభ పడ్డాయి. బీఎస్ఈలో 2,736 స్టాక్స్ నష్టపోగా, 1237 స్టాక్స్ లాభాలతో ముగిశాయి. మరో 92 స్టాక్స్ యధాతథంగా కొనసాగాయి.

# స్టాక్ మార్కెట్లలో కొనసాగుతున్న నష్టాలు

**భారీగా పతనమైన అదానీ గ్రూప్ షేర్లు..!**



దేశీయ స్టాక్ మార్కెట్లలో నష్టాలు కొనసాగుతున్నాయి. అదానీ గ్రూప్ షేర్ల పతనం, విదేశీ నిధుల ఉపసంహరణ నేపథ్యంలో గురువారం బెంచ్‌మార్క్ సూచీలు మరోసారి పతనమవుతున్నాయి. వరుస ఏడు సెషన్లలో నష్టాల అనంతరం మంగళవారం లాభాలను నమోదు చేశాయి. ఆసియా మార్కెట్లలో ప్రతికూల పవనాల నేపథ్యంలో మార్కెట్లు పడిపోతున్నాయి. ఈ క్రమంలో గురువారం ప్రారంభంలోనే బీఎస్ఈ సెన్సెక్స్ 468.17 పాయింట్లు పతనమై.. 77,110.21 వద్ద మొదలైంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 179.75 పాయింట్లు పతనమై.. 23,338.75 పాయింట్ల వద్ద షురూ అయ్యింది. సోలార్ విద్యుత్ కాంట్రాక్ట్ విషయంలో అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీపై అమెరికాలో వారెంట్ జారీ అయ్యింది.అదానీతో పాటు ఏడుగురు యూఎస్‌లో బిలియన్ డాలర్ల విలువైన లంచం ఇవ్వడంతో పాటు మోసానికి పాల్పడ్డట్లుగా ఆరోపణలున్నాయి. ఈ విషయంలో అమెరికా కోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలో అదానీ, ఆయన మేనల్లుడిపై వారెంట్లు జారీ అయ్యాయి. అమెరికా, విదేశీ ఇన్వెస్టర్ల నుంచి రూ.వేలకోట్ల సంపదను ఆకర్షించినట్లు గౌతమ్ అదానీపై అభియోగాలను నమోదు చేశారు. ఈ క్రమంలో సెన్సెక్స్ స్టాక్స్‌లో అదానీ పోర్ట్స్ 10 శాతం పడిపోయింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్‌తో సహా ఇతర అదానీ గ్రూప్ స్టాక్స్ సైతం ప్రారంభ ప్రారంభంలోనే భారీగా పతనమయ్యాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎన్‌టీపీసీ, టాటా మోటార్స్ సైతం నష్టాల్లో ఉన్నాయి.ఇన్ఫోసిస్, హెచ్‌సీఎస్ టెక్నాలజీస్, టాటా కన్సల్టెన్సీ, టెక్ మహీంద్రా లాభాల్లో ఉన్నాయి. మంగళవారం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు రూ.3,411.73 కోట్ల విలువైన పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. ఆసియా మార్కెట్లలో టోక్యో, షాంఘై, హాంకాంగ్ పతనమైంది. అమెరికా మార్కెట్లు ఎక్కువగా పాజిటివ్ జోన్‌లో ముగిశాయి. గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 0.25 శాతం పెరిగి 72.99 డాలర్లకు చేరుకుంది. ప్రస్తుతం సెన్సెక్స్ 556.15 పాయింట్లు పతనమై.. 77,022 పాయింట్ల వద్ద ట్రేడవుతున్నది. నిఫ్టీ 191.15 పాయింట్లు పతనమై.. 23,327.17 పాయింట్ల వద్ద కొనసాగుతున్నది.

**అదానీ గ్రూపుపై అమెరికాలో కేసు.. నష్టాలతో ముగిసిన ఈక్విటీలు..!**

గౌతం అదానీతోపాటు అదానీ గ్రూప్ సంస్థలపై అమెరికాలో కేసు నమోదు కావడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 421.80 పాయింట్లు (0.54 శాతం) నష్టపోయి 77,156.80 పాయింట్ల వద్ద స్థిర పడింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 76,802.73 %-% 77,711.11 పాయింట్ల మధ్య తచ్చాడింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 168.80 పాయింట్లు (0.72 శాతం) పతనమై 23,349.90 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్ 23,263.15 పాయింట్ల నుంచి 25,507.30 పాయింట్ల మధ్య సాగింది.ఇక అదానీ గ్రూప్ స్టాక్స్ భారీగా పతనం అయ్యాయి. అదానీ గ్రూప్ చైర్మన్ గౌతం అదానీ, గ్రూప్ ఇతర ఎగ్జిక్యూటివ్‌లు భారతీయ అధికారులకు 250 మిలియన్ డాలర్ల ముడుపులు ఇచ్చారని ఆరోపిస్తూ అమెరికా కోర్టులో కేసు నమోదైంది. దీంతో నిఫ్టీ-50లో 37 స్టాక్స్ నష్టాలతో ముగిశాయి. అ

## మళ్లీ బంగారం ధగధగలు.. ఒక్కరోజే రూ.1400 వృద్ధి..!



దేశ రాజధాని ఢిల్లీలో గురువారం ఒక్కరోజే తులం బంగారం (24 క్యారట్లు) ధర రూ.1400 పెరిగి రూ.79,300లకు చేరుకున్నది. మరోవైపు కిలో వెండి ధర ఫ్లాట్‌గా రూ.93 వేల వద్ద కొనసాగింది. బుధవారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర 77,900 వద్ద ముగిసింది. గురువారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.1400 వృద్ధితో రూ.78,900 వద్ద కొనసాగితే, బుధవారం రూ.77,500 వద్ద ముగిసింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ గోల్డ్ కాంట్రాక్ట్స్ ధర రూ.568 పెరిగి రూ.76,602లకు చేరుకున్నది. రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు మళ్లీ పెరగడంతో ఇన్వెస్టర్లకు బంగారం స్వర్గధామంగా మారిందని ఎల్కేపీ సెక్యూరిటీస్ కమొడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ అనలిస్ట్, వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది తెలిపారు. అంతర్జాతీయంగా గోల్డ్ ఫ్యూచర్స్ ఔన్స్ ధర 19.80 డాలర్లు పుంజుకుని 2695.40 డాలర్లకు చేరుకున్నది. అలాగే ఔన్స్ వెండి ధర సైతం 31.53 డాలర్లు పలికింది.

**కొనుగోలుదారులకు శుభవార్త..**

## మారుతి కార్లపై భారీ రాయితీ

**న్యూఢిల్లీ :** దేశీయ కార్ల దిగ్గజం మారుతి సుజుకీ.. కొనుగోలుదారులకు శుభవార్తను అందించింది. పండుగ సీజన్‌లో అమ్మకాలు అంతంత మాత్రంగానే ఉండేటంతో సంస్థ కీలక నిర్ణయం తీసుకున్నది. పలు మాడళ్లను తగ్గింపు ధరకు విక్రయించడంతోపాటు అదనంగా రాయితీలు, ఇతర ప్రయోజనాలు కల్పిస్తున్నది. ఎంపిక చేసిన మాడళ్లపై ఈ నెల చివరి వరకు ఈ రాయితీలు అందుబాటులో ఉండనున్నాయని పేర్కొంది. వీటి వివరాలు..మారుతి నుంచి చౌకైన కారైన ఆల్టో కే10తోపాటు ఎస్-ప్రెస్సో, సెలేరియో మాడళ్లపై రూ.50 వేల వరకు తగ్గింపు ధరకు విక్రయిస్తున్నది. దీంట్లో మాన్యువల్ రకంపై రూ.30 వేలు, ఏఎంటీ మాడల్‌పై రూ.35 వేలు నగదు డిస్కౌంట్ ఇస్తున్న సంస్థ..అదనంగా రూ.15 వేలు ఎక్స్ఛేంజ్ బోనస్ కూడా కల్పిస్తున్నది. అలాగే కార్పొరేట్ డిస్కౌంట్ కింద మరో రూ.2 వేలు ఇస్తున్నది.

**వ్యాగన్‌ఆర్, నూతన స్విఫ్ట్**

వ్యాగన్‌ఆర్, ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన స్విఫ్ట్ పై కూడా మారుతి రాయితీ కల్పిస్తున్నది. వ్యాగన్ ఆర్‌పై రూ.25 వేల వరకు నగదు రాయితీ లేదా రూ.30 వేల విలువైన విడిభాగాల కిట్ ప్యాకేజి ఏదైన ఎంచుకోవచ్చును. దీంతోపాటు ఎక్స్ఛేంజ్ బోనస్ కింద మరో రూ.15 వేలు, కార్పొరేట్ డిస్కౌంట్ కింద మరో రూ.2 వేలు లభించనున్నాయి. నూతన స్విఫ్ట్‌పై రూ.50 వేల వరకు రాయితీతోపాటు అదనంగా ఎక్స్ఛేంజ్ బోనస్ కింద మరో రూ.15 వేలు పొందవచ్చును. అలాగే డిజైర్(పాతది), బ్రెజ్జాలపై రూ.15 వేల నగదు డిస్కౌంట్, ఎక్స్ఛేంజ్ బోనస్ కింద రూ.15 వేల వరకు ఇస్తున్నది.

**బాలెనో, ఇతర మాడళ్లపై**

ఇగ్నిస్, బాలెనోతోపాటు ఇతర మాడళ్లను కొనుగోలు చేసేవారికి లక్ష రూపాయల వరకు రాయితీ కల్పిస్తున్నది మారుతి సుజుకీ. వీటిలో ఇగ్నిస్, బాలెనోపై రూ.45 వేల వరకు నగదు రాయితీ, ఎక్స్ఛేంజ్ బోనస్ కింద రూ.15 వేలు, కార్పొరేట్ డిస్కౌంట్ కింద రూ.2,100 ఇస్తున్నది. ఫ్రాంక్స్, సియాజ్‌లపై రూ.50 వేల వరకు డిస్కౌంట్‌కు విక్రయిస్తున్నది.

# నిజాయితీ, అంకిత భావంతో ప్రజలకు సేవలందిస్తాం

- రాచకొండ కమీషనరేట్‌కి చెందిన 248 మంది ఏఆర్ కానిస్టేబుల్స్ 09 నెలల శిక్షణ పూర్తి
- పాసింగ్ ఔట్ పరేడ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వి. బి. కమలాసన్ రెడ్డి
- కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్




**కరీంనగర్, నవంబర్ 21(నినాదం న్యూస్):** కరీంనగర్‌లోని సిటీ ట్రైనింగ్ సెంటర్‌లో రాచ కొండ కమీషనరేట్‌కి చెందిన 248 మంది ఏ ఆర్ కానిస్టేబుల్స్ 09 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వి.బి. కమలాసన్ రెడ్డి ఐ.పి. ఎస్. డైరెక్టర్ జనరల్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రే షన్, తెలంగాణ హాజరయ్యారు. వారితో పాటు ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ కూడా హాజర య్యారు. ఈ కార్యక్రమినికి విచ్చేసిన ముఖ్య అతిథికి కరీంనగర్ సీపీ అభిషేక్ మొహంతి, సీటీసీ ప్రిన్సిపాల్ అడిషనల్ డీసీపీఏ లక్ష్మీనారా యణ, వైస్ ప్రిన్సిపాల్ ఏసీపీ వేణుగోపాల్ పూల మొక్కలతో స్వాగతం పలికారు. ముఖ్య అతిథికి పరేడ్ కమాండర్ గౌరవ వందనం అందజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపిం చారు. పరేడ్ లో పాల్గొన్న ట్రైనీ కాన్స్టేబుళ్లను ముఖ్యఅతిధి పర్యవేక్షించారు. సీటీసీ ప్రినిసిపాల్ శిక్షణ పూర్తి చేసిన ట్రైనీ కానిస్టేబుళ్ళచే పోలీస్ శాఖలో ఎంతో నిజాయితీ తో, అంకిత భావంతో ప్రజలకు సేవలందిస్తామని ప్రమాణం చేయిం చారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అద్భుతమైన దీక్షంత్ పరేడ్ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి విబి కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ, శిలలుగా ట్రైనింగ్ లో చేరిన 248 మంది ట్రైనీ కానిస్టేబల్స్‌ని శిల్పాలుగా తీర్చిదిద్దిన సీటీసీ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. నిత్యం నైపుణ్యాన్ని పెంపొం దించుకోవాలన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించడం గొప్ప అవకాశంగా భావించాలన్నారు. నిష్పక్షపాతంగా నిజాయితితో పనిచేసి పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచాలన్నారు. ఫిసికల్ ఫిట్ నెస్‌ని కాపాడుకో వాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సీటీసీలో 2019 - 2020లో మియావాకి పద్దతిలో ఏర్పాటు చేసిన చిట్టడవిని సంరక్షిస్తు న్నందుకు కరీంనగర్ పోలీస్ కమీష నర్ అభిషేక్ మొహం తిని ప్రత్యేకంగా అభినం దించారు. ఈ కార్యక్ర మంలో సీటీసీ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఏసీపీ వేణుగో పాల్‌తో పాటు కమీషనరేట్ చెందిన అధికారులు సీటీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# సక్రమంగా ధాన్యం దిగుమతి చేసుకోవాలి

- కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓపిఎంఎస్ వెబ్ సైట్‌లో త్వరగా అప్ లోడ్ చేయాలి
- వసుంధర రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



**సుల్తానాబాద్, నవంబర్ 21 (నినాదం న్యూస్):** రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతి చేసే ప్రక్రియ స క్రమంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు.గు రువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానా బాద్ మండలం పూసాల గ్రామంలో ఉన్న వసుంధర రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రైస్ మిల్లుకు అలా ట్ ధాన్యం కోనుగోలు కేంద్రాలు, ఇప్పటి వరకు ఎంత ధాన్యం వచ్చింది, వాటి వివరాలను ,రిజిస్టర్ ల ను కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యం సంబంధించి రైస్ మిల్లుల వద్ద త్వరగా దిగు మతి చేసుకునేలా చూడాలని, రైస్ మిల్లులు వద్ద ఎక్కువ సమయం ధాన్యం వాహనాలు వెయిట్ చేయకుండా చూడాలని, అవసరమైన మేర హమాలీలు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను త్వరితగతిన ఓపిఎంఎస్ వెబ్ సైట్‌లో నమోదు చేయాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాం త్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మొండి బకాయిలు ఒక్కొక్కటిగా వసూలు అవుతున్నాయి



**గోదావరిఖని నవంబర్ 21 (నినాదం న్యూస్):** రామగుండం నగర పాలక సంస్థ ఆస్తి పన్ను మొండి బకాయలు వసూలు చేయడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో, రామగుండం మండల తహశీల్దార్ అధికారులు రెవెన్యూ రికవరీ చట్టం ప్రయోగించడానికి చర్యలు తీసుకోవడంతో ఒక్కటొక్కటిగా వసూలవుతున్నాయి. ఇంటి నెం బర్ 22-8-115కు సంబందించి రామ గుండం నగర పాలక సంస్థకు బకాయపడిన ఆస్తి పన్ను రూ 24,81, 668/-లు గురు వారం వసూలయింది. మాతంగి కాలనీ లోని సదరు ఆస్తికి సంబందించిన పన్ను బకాయలను యాజమానుల తరపున హర్ష, వెంకటేశం, నూరుల్ హుస్సేన్‌లు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు), కమిషనర్ (ఎఫ్ఎసి) అరుణ శ్రీకి స్వయంగా చెక్కు రూపంలో అందించారు. రామగుండం నగర పాలక సంస్థ సూపరిం టెండెంట్ (రెవెన్యూ)ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లు శంకర్ రావు, కరుణాకర్ తదిత రులు పాల్గొన్నారు.

# చేపల మార్కెటింగ్‌పై మత్స్యకారులు దృష్టి సారించాలి

## ఖమ్మం ఎంబీ గార్డెన్స్‌లో ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం, నవంబర్ 21 (నినాదం న్యూస్):** చేపల మార్కెటింగ్‌పై మత్స్యకారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురు వారం కలెక్టర్, ఖమ్మం ఎంబీ గార్డెన్స్ లో నిర్వ హించిన ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, నేడు ప్రపంచ మత్స్యకార దినోత్సవం జరు పుకుంటున్నామని, వ్యవసాయ ఉత్పత్తుల కంటే ఎక్కువగా మత్స్యకారులు అందించే చేపలు ఆరో గ్యానికి చాలా మంచివని అన్నారు. దేశం ఎదిగే కొద్దీ ప్రజల అవసరాలు కూడా పెరుగుతు న్నాయని, పౌష్టిక ఆహారంలో అతి కీలకమైనవి చేపలని, ఇది సైన్స్ నిర్ధారించిందని కలెక్టర్ తెలి పారు. ఆర్థికంగా కూడా చిన్న ప్రాంతంలో మంచి అభివృద్ధి మత్స్యకార రంగంలో లభిస్తుం దని అన్నారు. రైతులు తమ దగ్గర ఉన్న పొలా లలో ఫిష్ పాండ్ పెట్టుకోవాలని కలెక్టర్ సూచిం చారు. అడవులు తగ్గడం, వ్యవసాయంలో అధికంగా రసాయనాలు, ఎరువులు వాడకం వల్ల పర్యా వరణంలో మార్పులు వస్తున్నాయని శాస్త్రవేత్తల అధ్యయనం చెబుతుందని, మత్స్యకా రుల వల్ల ఇటువంటి ప్రమాదం ఉండదని అన్నారు. వైరా రిజర్వాయర్ పర్యటన సందర్భం గా మత్స్య కారు లతో గడిపినప్పుడు వారిలో సంకల్పం, ధైర్యం కనిపించిందని, ఇది చాలా శ్రమతో కూడుకున్న పని అని, దీని వల్ల సమా జంలో అనేక మందికి ఆరోగ్యం, పౌష్టికాహారం లభిస్తుందని అన్నారు. చేపల ఉత్పత్తిని పెంచేం దుకు ప్రభుత్వం ఉచి తంగా చేప పిల్లల పంపిణీ వంటి కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. మన చేపలకు మార్కెటింగ్ చేసుకోవడంపై దృష్టి సారించాలని, చేపలకు ఎక్కడ డిమాండ్ ఉంటుంది, ఎక్కడ విక్ర యిస్తే అధిక లాభాలు ఉంటాయనే వాటిని పరిశీలించా లని అన్నారు. మత్స్యకార సంఘాలలో సభ్యత్వ నమోదు, కుంటలు, చెరువులలో వాటాలపై ఎంత దృష్టి సారిస్తామో, లాభం పొందడంపై అంతే దృష్టి సారించాలని అన్నారు. మత్స్యకార సంఘాలు డిమాండ్ ఉన్న చోట్ల చేపల విక్రయా నికి చర్యలు చేపడితే ప్రస్తుతం వచ్చే లాభం కంటే అధికంగా వచ్చే అవకాశాలు ఉందని అన్నారు. రాబోయే సంవత్సర కాలంలో మత్స్య కార సంఘం అధ్యక్షులు, జిల్లా అధికారి, మన మంతా సమన్వయంతో పని చేస్తూ మార్కెటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, మత్స్యకార సంఘం ప్రతిని ధులు, మత్స్యకారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# తెరపైకి ఆదర్శ రైతుల వ్యవస్థ

## ఆదర్శ రైతులను నియమించండి : మంత్రి తుమ్మలకు కోదండ రెడ్డి వినతి



**ఖమ్మం, నవంబర్ 21(నినాదం న్యూస్):** మళ్ళీ తెరపైకి ఆదర్శ రైతుల వ్యవస్థ తెరపైకి వచ్చింది. వ్యవసాయరం గాన్ని బలోపేతం చేసే దిశగా ఆదర్శరైతుల నియమాకాన్ని పరిశీలించాల్సిందిగా రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును కలిసి విజప్తి చేశారు.దివంగత సీఎం వైఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో 2007లో ఆదర్శ రైతుల వ్యవస్థను ప్రవేశపెట్టారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన, సాగులో అనుభవజ్ఞులైన రైతులను ఆదర్శ రైతులుగా నియమించారు. ప్రతి 250మంది రైతులకు ఒక ఆదర్శ రైతును నియమించారు. వారికి రూ.1000గౌరవ వేతనం ఇచ్చేవారు. అదికూడా వారికి కొన్ని నెలలకొకసారి విడుదలయ్యేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ప్రభుత్వం ఆదర్శ రైతు వ్యవస్థను రద్దు చేసింది. ఒకేసారి 16,841మంది ఆదర్శ రైతులను 2014సెప్టెంబర్‌లో కేసీఆర్ ప్రభుత్వం తొలగించింది. వారి స్థానం లో వ్యవసాయ విస్తరణ అధికారులతో రైతులకు అవసరమైన సేవలందించాలని నిర్ణయించింది. రాష్ట్రంలో మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మరోసారి ఆదర్శ రైతుల నియామక డిమాండ్ ఊపందుకుంటుంది.

## రామ్ సరసన మిస్టర్ బచ్చన్ హీరోయిన్




నటుడు రామ్ పోతినేని హీరోగా కొత్త సినిమా పట్టాలెక్కింది. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' విజయాన్ని అందుకున్న మహేశ్ ఈ చిత్రానికి దర్శ కత్వం చేయనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఇది నిర్మితం కానుంది. తాజాగా ఈ సినిమా పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో వేడు కగా జరిగింది. ఇందులో చిత్రబృందం పాల్గొన్నారు. దర్శకులు హను రాఘవపూడి, గోపీచంద్ మలినేని, శివ నిర్వాణతోపాటు సినీ ప్రము ఖులు ఈ వేడుకలో పాల్గొని టీమ్‌కు అభినందనలు తెలిపారు. ముహూ ర్తపు షాట్‌కు హను రాఘవపూడి క్లాప్ కొట్టారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'డబుల్ ఇస్మార్ట్' తర్వాత రామ్ నటిస్తోన్న చిత్రమిదే. రామ్ 22వ సినిమాగా ఇది సిద్ధమవుతోంది. ఖీజూనీ 22గా ప్రచారంలో ఉంది. హై ఎనర్జీతో న్యూ ఏజ్ స్టోరీగా దీనిని తీర్చిదిద్దనున్నట్లు సమాచారం. రామ్ విభిన్నమైన లుక్‌లో కనిపిస్తారని వార్తలు వస్తున్నాయి. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా కనిపించనున్నారు. నవీన్ యెర్నేని, రవిశంకర్‌లు దీన్ని నిర్మిస్తున్నారు. 'మిస్టర్ బచ్చన్'తో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే.

## సంతోషంగా ఉన్న ఒక్క ఫ్యామిలీనే చూశా..



తెలుగు, తమిళ ప్రేక్షకు లకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని నటి ఐశ్వర్య లక్ష్మి పొన్నియన్ సెల్వన్‌లో సముద్రకు మారిగా కనిపించి తెలుగులో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. మట్టి కుస్తీతో కూడా ఎంటర్‌టైన్ చేసింది. ప్రొఫెషనల్‌గా బిజీగా ఉన్న ఈ భామ వ్యక్తిగత జీవితంలో పెళ్లికి సంబం ధించిన ఆసక్తికర విషయాన్ని అందరితో షేర్ చేసుకుంది. ఐశ్వర్య లక్ష్మి నటుడు అర్జున్ దాస్‌తో కలిసి ఉన్న ఫొటోలు నెట్టింట హల్ చల్ చేస్తుండగా.. ఈ ఇద్దరు రిలేషన్‌షిప్ ఉన్నారంటూ వార్తలు ఊపందుకున్నాయి. అయితే ఈ భామ రిలేషన్‌షిప్‌పై స్పష్టత ఇస్తూ.. తాము కేవలం స్నేహితులమేనని చెప్పింది. అంతేకాదు పెళ్లి పట్ల వ్యక్తిగత అభిప్రాయాన్ని ఓపెన్‌గా చెప్పేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ విషయమై ఐశ్వర్యలక్ష్మి మాట్లాడుతూ.. నేను పెళ్లి చేసుకోవాలను కోవడం లేదని చెప్పింది. నేను ఈ విషయాన్ని ఎక్కడైనా ఓపెన్‌గానే చెప్పాను. వివాహ వ్యవస్థపై నాకంత నమ్మకం లేదు. ఇది బాగా ఆలోచించి తీసుకున్న నిర్ణయం. నా చిన్నతనంలో తాళి, తులసి మాలలతో పెళ్లి చేసుకోవాలనుకు న్నానంది. నా 34 ఏండ్ల వయస్సులో ఇప్పటికీ సంతోషంగా ఉన్న ఒక కుటుంబాన్ని మాత్రమే చూశాను. వాళ్లది మలయాళీ కుటుంబం కాదు. పెళ్లైన వారిలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఎదుగుదల లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు కనిపిస్తోంది.




## అమరన్ అసురన్ మూవీలో సెల్ నంబర్

### నిర్మతకు విద్యార్థి లీగల్ నోటీసులు



అపరిచితుల నుండి ఫోన్‌కాల్స్ వస్తుండ టంతో చెన్నైకి చెందిన వి.వి వాగీశన్ అనే ఇంజినీరింగ్ విద్యార్థి అమరన్ నిర్మాతలకు లీగల్ నోటీ సులు పంపాడు. దీనికా రణం సినిమాలోని ఓ సీన్ కావడం గమనార్హం. ఇంతకీ విషయమేంటంటే అమరన్‌లో కొన్ని సెకన్ల పాటు సాగే సన్నివేశంలో సాయి పల్లవి తన ఫోన్ నంబర్ వ్రాసి న నలిగిన కాగితాన్ని విసురుతుంది. అయితే ఈ సీన్‌తోనే విద్యార్థికి కష్టాలు మొదలయ్యాయి. ఆ ఫోన్ నంబర్‌లో ఒక అంకె స్పష్టంగా కనిపించకపోయినప్పటికీ.. ఆ నంబర్ మాత్రం సదరు విద్యార్థి ఫోన్ నంబర్‌గా సిల్వర్ స్క్రీన్‌పై కనిపి స్తుంది. దీంతో చాలా మంది సాయి పల్లవితో మాట్లాడొచ్చనే ప్రయత్నంలో ఆ నంబర్‌కు ఫోన్ చేశారు. అయితే రిపీటెడ్‌గా కాల్స్ వస్తుం డటంతో వాగీశన్ తన ఫోన్‌ను మ్యూట్ చేశాడు. ఆ తర్వాత కొన్ని వాయిస్ మెసేజ్‌లు విన్న తర్వాత తన మొబైల్ నంబర్ అమరన్ స్క్రీన్‌పై చూపించినట్టు నిర్ధారణకు వచ్చాడు.ఫోన్ కాల్స్ తనకు తీరని కష్టాలు తెచ్చిపెట్టడమే కాకుండా మానసిక వేదనకు గురి చేస్తుండటంతో.. దీనికి పరిష్కారం చూపించా లని కోరుతూ వాగీశన్ డైరెక్టర్ రాజ్ కుమార్ పెరియస్వామి, హీరో శివకార్తికేయన్ సోషల్ మీడియాలో ట్యాగ్ చేశాడు. అయితే దీనిపై ఎలాంటి స్పందన లేకపోవడంతో తనకు రూ. 1 కోటి నష్టపరిహా రంగా ఇవ్వాలని పరువు నష్టం దావా వేశాడు.

## అందాల శృతి మళ్లీ బ్లాక్‌లో మెరిసింది



కమల్ హాసన్ నట వారసు రాలు శృతి హాసన్ హీరో యిన్‌గా వరుస సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. ఆ భాష ఈ భాష అనే బేధం లేకుండా, అక్కడ ఇక్కడ అనే భావన లేకుండా ఎక్కవ ఆఫర్లు వస్తే అక్కడ సినిమాలు చేసేం దుకు శృతి హాసన్ రెడీగా ఉంటారు. నటిగా తనను తాను సంతృప్తి పరచుకునేందుకు చాలా కష్టపడే శృతి హాసన్ సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా షేర్ చేసే అందాల ఆరబోత ఫోటోలు ఆమె ఫాలోవర్స్‌కి కన్నుల విందుగా నిలుస్తూ ఉంటాయి. తన ఫోటోలతో నెట్టింట ఎప్పుడూ అందరినీ పలక రిస్తూ ఉండే శృతి హాసన్ ఈసారి బ్లాక్ చీర కట్టుతో ఆకట్టుకుంది.- గేమ్ చేంజర్.. దీనమ్మ దిమ్మ తిరిగి బొమ్మ కనపడింది! శృతి హాసన్ ఎక్కువగా బ్లాక్ డ్రెస్‌లో కనిపిం చింది. ఆమె ప్రతిసారి తన బ్లాక్ డ్రెస్ ఫోటోలను షేర్ చేసినప్పుడూ వైరల్ కావడం మనం చూస్తూ ఉంటాం. తన ఫేవరేట్ కలర్స్‌లో ఒకటి అయిన బ్లాక్‌లో శృతి హాసన్ కనిపించిన ప్రతిసారి ఆమె ఫ్యాన్స్ సైతం కళ్లు పెద్దవి చేసుకుని చూస్తూ ఉంటారు. నెట్టింట మరోసారి అందాల శృతి హాసన్ బ్లాక్ చీర కట్టుతో మెప్పించింది. బ్లాక్‌తో తన అందం మరింత పెరుగు తుంది అనేట్లుగా ఈ ఫోటోలు ఉన్నాయి అనడంలో సందేహం లేదు. భలే అందం, భలే ఫిజిక్ అంటూ శృతి హాసన్‌పై నెటిజన్స్ ప్రశంసల వర్షం కురిపిస్తు న్నారు. తనకు అవార్డ్‌ను ఇచ్చిన సంస్థకు ధన్యవాదాలు తెలుపుతూ ఈ ఫోటోలు షేర్ చేయడం జరిగింది. శృతి హాసన్ చీర కట్టు ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

సినిమా నినాదం

## కొదమసింహంలో లేనిది... మగధీరలో చూపించా

### భావోద్వేగ సన్నివేశాలపై రాజమౌళి



భావోద్వేగ సన్నివేశాలు మలిచి ప్రేక్షకుడి మదిలో చెరగని ముద్ర వేయడంలో దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి సిద్ధహస్తుడు. అందుకే ఆయన తీసే సినిమాలు ప్రేక్షకులను అలరిస్తున్నా యి. ఇక ఎమోషనల్ సన్నివేశాలు, హీరో ఎలివేషన్ సీన్స్ తీయడంలో ఆయనది ప్రత్యేకమైన శైలి. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'మగధీర' రామ్‌చరణ్ కెరీర్‌లో భారీ విజయాన్ని అందు కుంది. అందులోని ఓ సన్నివేశం భావోద్వేగ భరితంగా రావడానికి చిరంజీవి నటించిన 'కొదమ సింహం' చిత్రమే కారణమని రాజమౌళి ఓ సందర్భంలో పంచుకున్నారు. చిరంజీవి 'కొదమసింహం' మూవీలో రౌడీలు చిరును పీకల్లోతు ఇసుకలో పాతిపెట్టి వెళ్లిపోగా...అక్కడే ఉన్న ఆయన గుర్రం ఆయన నోటికి తాడు అందించి కాపాడుతుంది. అయితే, ఆ కష్టంలో నుంచి బయటకు వచ్చిన ఆయనకు, గుర్రానికీ అనుబంధం లేదని రాజమౌళి భావించారు. అందుకే 'మగధీర' లో ఇసుక ఊబిలో కూరు పోయిన చరణ్ బయటకు వచ్చిన తర్వాత తన గుర్రాన్ని కౌగలించుకుం టాడు. ఒక స్నేహితుడిలా చూస్తూ దానితో కృతజ్ఞత భావంతో మాట్లాడ తాడు. అలా నా సినిమాల్లో బలమైన సన్నివేశాలు ప్రేక్షకుల ఆలోచనల నుంచి స్ఫూర్తి పొంది రాసినవే ఉంటాయి' అని రాజ మౌళి చెప్పుకొచ్చారు. మహేశ్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న చిత్రమిది. యాక్షన్ అడ్వెంచర్ జానర్‌లో రూపొందుతున్న ఈ మూవీని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇప్పటివరకూ మహేశ్‌బాబు కనిపించని సరికొత్త అవతారంపై దర్శనమివ్వనున్నారు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741